ప్రజా కలం Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
PRGI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక



ప్రజా కలం PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526



మంగళవారం | 24-03- 2026 సంపుటి: 16, సంచిక: 349 పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆




- సరఫరాలో అంతరాయం లేదని హామీ
- పశ్చిమ ఆసియా ఉద్రిక్తతలపై అప్రమత్తం
- వ్యూహాత్మక నిల్వలు సిద్ధంగా ఉన్నాయ్
- ఒకే దేశంపై ఆధారపడటం తగ్గింపు
- పెట్రోల్, డీజిల్ సరఫరా సాఫీగా కొనసాగింపు
- ప్రజలు ఆందోళన చెందవద్దని మోదీ సూచన

# ఇంధన భయం లేదు

## 41 దేశాల నుంచి ఇంధన దిగుమతులు

న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధం వేల దేశ ప్రధాని నరేంద్ర మోదీ లోక్ సభలో ప్రసగించారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులను గమనిస్తున్నామని తెలిపారు. ఆర్థిక అంశాలపై అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని ప్రధాని మోదీ వెల్లడించారు. మనకు ఎక్కువగా గల్ఫ్ నుంచి ముడిచమురు, గ్యాస్ వస్తోందని ప్రధాని వివరించారు. యుద్ధం వల్ల ఇతర దేశాలతో జరిగే వాణిజ్యం దెబ్బతింటోందని ఆయన వెల్లడించారు. ముడిచమురు సముద్ర మార్గం ద్వారానే మనం తెచ్చుకుంటున్నామని తెలిపారు.

తరువాయి 2వ పేజీలో...

## మెట్రో రెండో దశకు

# రూ.24 వేల కోట్లు

- 76 కి.మీ మేర మెట్రో విస్తరణ ప్రణాళిక
- 29 ప్రాంతాల్లో అండర్ పాస్, ఎలివేటెడ్ కారిడార్లు
- ఎయిర్‌పోర్ట్‌కు మెట్రో కనెక్టివిటీపై దృష్టి
- మూసీ వెంట 43 కి.మీ ఎలివేటెడ్ కారిడార్ ప్రతిపాదన
- ఫుట్‌పాత్ ఆక్రమణలపై 'ఆపరేషన్ రోప్'

హైదరాబాద్, మార్చి 23 (ప్రజాకలం) : తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కాలుష్యకారక పరిశ్రమలను ORR బయటకు తరలిస్తామని తెలిపారు. సోమవారం శాసనమండలిలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. నగరంలో ఉన్న పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తే.. ఆ భూములను మల్టీజోన్స్‌గా వినియోగించుకోవచ్చని వివరించారు. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ఎందుకు సహకరించలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం చేసుకున్నామని అన్నారు.

తరువాయి 2వ పేజీలో...



## ముత్యంపేట 'చక్కెర'

# కల నెరవేరేనా..?



## అటు కార్మికుల ఆకలి.. ఇటు రైతుల కన్నీరు!


మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మార్చి 23 (ప్రజా కలం):కోరుట్ల, ముత్యంపేట: ఒకప్పుడు వేల కుటుంబాలకు జీవనాధారమై, తెల్ల బంగారంలా విరాజిల్లిన ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీ నేడు నిశ్శబ్దానికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. తుప్పు పట్టిన యంత్రాలు, పిచ్చిమొక్కలతో నిండిన ప్రాంగణం కేవలం ఒక మూతపడ్డ పరిశ్రమ కాదు.. అది వేలమంది కార్మికుల చితికిన బతుకులకు, లక్షలాది మంది రైతుల కన్నీటి గాథలకు నిదర్శనం.

**చేనులో కన్నీరు.. రోడ్డుపై రవాణా భారం..**

చెరకు పండించే రైతులకు ఈ ఫ్యాక్టరీ ఒక దేవాలయం లాంటిది. కానీ అది మూతపడటంతో అన్నదాతల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. స్థానిక ఫ్యాక్టరీ లేకపోవడంతో, రైతులు తమ పంటను పొరుగు జిల్లాల్లోని ప్రైవేట్ ఫ్యాక్టరీలకు తరలించాల్సి వస్తోంది. టన్నుకు వందల రూపాయల రవాణా ఖర్చు, లోడింగ్ ఛార్జీలు భరించలేక రైతులు బాధపడుతున్నారు.

తరువాయి 2వ పేజీలో...

## కలం కౌంటర్






2లో


## దళిత భూమిపై ఇటుక మాఫియా రాజ్యం

- అధికారుల మౌనం ఎందుకు?
- మైనర్లతో కూలీ పనులు పట్టించుకోని బాల కార్మిక అధికారులు.
- అక్రమ ట్రాన్స్ఫార్మర్ వినియోగం
- బెదిరింపులతో భయాందోళనలో ప్రజలు

## బియ్యం ఎగుమతుల్లో

# స్కామ్ లేదు

- తెలంగాణ బియ్యానికి డిమాండ్ ఎక్కువ
- మాది రైతు పక్షపాత ప్రభుత్వం : మంత్రి ఉత్తమ్



హైదరాబాద్, మార్చి 23 (ప్రజాకలం) : ఫిలిప్పీన్స్, తెలంగాణ ప్రభుత్వానికి మాత్రమే ఒప్పందం ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో తెలిపారు. ఫిలిప్పీన్స్ లో జరిగిన అంతర్గత వివాదాల వల్ల కాకినాడలో బియ్యం ఆగాయని వివరించారు. తెలంగాణ బియ్యానికి మాత్రం ఫిలిప్పీన్స్ అనుమతి ఇచ్చిందన్నారు. కాకినాడ పోర్టు వద్ద ఆదిత్య బిర్లా గ్లోబల్ ట్రేడింగ్ కంపెనీ హ్యాండ్లింగ్ చేస్తోందని తెలిపారు. గిడ్డంగి, షిప్పింగ్, బీమా అన్నీ ఫిలిప్పీన్స్ చూసుకుంటోందన్నారు. ఫిలిప్పీన్స్ బియ్యానికి, ప్రేమ్ చంద్ గార్గ్ కు ఏమీ సంబంధం లేదని సూచించారు.

తరువాయి 2వ పేజీలో...

## ప్రభుత్వ ఉద్యోగులకు

# గుడ్‌న్యూస్

- త్వరలో డీఏ బకాయిలు
- ప్రతి సమస్యనూ మానవీయ కోణంలో చూస్తాం: భట్టి
- ఉద్యోగుల బకాయిలు చెల్లిస్తాం



హైదరాబాద్, మార్చి 23 (ప్రజాకలం): కాంగ్రెస్ ప్రభుత్వ చేతల్లో మానవీయ కోణం కనిపించడం లేదని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. పీఆర్ సీ, డీఏల బకాయిల గురించి స్పష్టం చెప్పాలని కోరారు. విశ్రాంత ఉద్యోగులకు బకాయిలు ఎప్పుడు ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు.

తరువాయి 2వ పేజీలో...

# గ్రామాల్లో బెల్ట్ దందా బీభత్సం



2లో

- తిరుగుబాటు అనివార్యం అంటున్న మహిళలు?
- బెల్ట్ దందాకు బ్రేక్ ఎప్పుడు..?
- అధికారులకు సవాల్ విసురుతున్న బెల్ట్ పెత్తందారులు

## భట్టి మాటలకు

# అర్థాలే వేరులే



- ఎకరాకు రూ. 15 వేలు రైతుభరోసా ఇవ్వాలి
- ఎన్నికలప్పుడు మాత్రమే.. రైతు భరోసా, పంటల బోనస్

హైదరాబాద్, మార్చి 23 (ప్రజాకలం) : తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్ పై చర్చ జరుగుతోంది. ఎకరానికి రూ. 15 వేలు ఇస్తామని ఈ ప్రభుత్వం ఎన్నికల అజెండాలో, తొలి బడ్జెట్ లో పెట్టిందని మాజీ మంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ... రూ. 15 వేలు ఇస్తామని చెప్పి.. రూ. 12 వేలకు తగ్గించారని ఆరోపించారు. మూడో పంటకు రైతుబంధు ఇవ్వాలని అడిగిన రేవంత్ రెడ్డి ఒక సీజన్ కే ఇస్తున్నారని హరీశ్ రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఒక సీజన్ రైతుబంధు ఎగ్గొట్టి రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకున్నారని హరీశ్ రావు విమర్శించారు. మొదటి బడ్జెట్ లో పెట్టినట్లే ఎకరాకు రూ. 15వేలు చొప్పున రైతుభరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గు చేటని ధ్వజమెత్తారు.

తరువాయి 2వ పేజీలో...

# ఇంధన భయం లేదు

మొదటి పేజీ తరువాయి...పశ్చిమాసియాలోని పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న వారిని సురక్షితంగా తీసుకొచ్చామని వివరించారు. గల్ఫ్ దేశాల్లోని భారతీయుల భద్రతపై నిరంతరం చర్చలు జరిపామని మోదీ వెల్లడించారు. గల్ఫ్ దేశాల్లో చదివే మన దేశ పిల్లల భద్రతకు ఇబ్బంది లేకుండా చూశామని పేర్కొన్నారు. భారత్ కు వచ్చే నౌకలన్నీ హర్మూజ్ జలసంధి నుంచి వస్తాయని చెప్పారు. సంక్షోభ సమయంలో దేశ ప్రజలపై భారం పడకుండా చర్యలు తీసుకున్నామని సూచించారు. ముడిచమురు, ఎల్ పీజీని గతంలో 27 దేశాల నుంచి దిగుమతి చేసుకున్నామని తెలిపిన ప్రధాని మోదీ ఇప్పుడు 41 దేశాల నుంచి దిగుమతులు చేసుకుంటున్నామని వివరించారు. ప్రస్తుతం మనకు సరిపడా నిల్వలు ఉన్నాయని దేశ ప్రజలకు తెలిపారు. ముడిచమురు, గ్యాస్, ఎరువుల రవాణకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఇతర దేశాలతో నిరంతరం చర్చలు జరిపామన్నారు. మన నౌకలు సురక్షితంగా భారత్ కు చేరేలా జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. ప్రస్తుతం పెట్రోల్ లో 20 శాతం ఇథనాల్ కలుపుతున్నామని వెల్లడించారు. రైల్వేలో విద్యుదీకరణ వల్ల డీజిల్ వినియోగం బాగా తగ్గిందని సూచించారు. దేశవ్యాప్తంగా ఈవీ బస్సులు, ఇతర వాహనాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈవీ వాహనాలు భవిష్యత్తులో మరింత పెరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రపంచంలో ఎక్కడ సమస్యలు వచ్చినా భారత్ పై ప్రభావం పడుతోందని తెలిపారు. భారత్ పై ప్రభావం పడకుండా మనం స్వయంసమృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. ఎగుమతులు, దిగుమతులపై నిరంతరం సమీక్ష జరుపుతున్నామన్నారు. ఈ యుద్ధాల ప్రభావం రైతులపై పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు. విత్తనాలు, ఎరువులు, పురుగుల మందుల పంపిణీకి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామన్నారు. యూరియా ధర పెరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. దేశంలో 6 యూరియా ప్లాంట్లు ఏర్పాటు చేసుకున్నామని సూచించారు. ప్రకృతి సేద్యం దిశగా రైతులను ప్రోత్సహిస్తున్నామని మోదీ వెల్లడించారు. పొలాల్లో డీజిల్ ఇంజిన్ల వినియోగం తగ్గించే కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. వరసగా రెండో ఏడాది కూడా వంద టన్నుల బొగ్గు వెలికితీశామని చెప్పారు. పునరుత్పాదక ఇంధన వనరులపై ఎక్కువ దృష్టి పెట్టామని చెప్పారు. సూర్యఘర్ యోజనతో అనేకమందికి లబ్ధి కలుగుతోందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# బియ్యం ఎగుమతుల్లో స్కామ్ లేదు

మొదటి పేజీ తరువాయి...

తమకు రైతుపక్షపాత ప్రభుత్వమని చెప్పిన మంత్రి ఉత్తమ్ రైతుల నుంచి రికార్డు స్థాయిలో బియ్యం సేకరించామని వివరించారు. ఇంకా మిగిలిన బియ్యాం కూడా కొంటామని హామీ ఇచ్చారు. ఫిలిప్పీన్స్ కు బియ్యం ఎగుమతి చేసిన తొలి రాష్ట్రం మనదే నని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. 86 లక్షల టన్నుల బియ్యం నిల్వ ఉంది.. పంపించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. తాము మాత్రం బియ్యాన్ని మంచి ధరకే విక్రయించామని వెల్లడించారు. ఇటీవల 72 లక్షల టన్నుల బియ్యం కొనుగోలు చేశామన్నారు. ఛత్తీస్ గఢ్, ఏపీ బియ్యం కంటే తెలంగాణ బియ్యానికే డిమాండ్ ఎక్కువగా ఉందని స్పష్టం చేశారు. ఫిలిప్పీన్స్ కు బియ్య ఎగుమతుల ఒప్పందంలో అవకతవకలు జరిగాయని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. ప్రేమ్ చంద్ గార్గ్ ను ప్రభుత్వ అడ్వైజర్ గా పెట్టుందన్నారు. ప్రేమ్ చంద్ గార్గ్ సీబీఐ, ఈడీ కేసుల్లో జైలుకు వెళ్లొచ్చారని ఆరోపిపంచారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి ఉత్తమ్ హరీశ్ రావు ఆరోపణలు పూర్తి అవాస్తవం అన్నారు. హరీశ్ రికమండేషన్ ను ప్రభుత్వం ఆమోదించలేదని సభలో పూర్తిగా అవాస్తవాలు మాట్లాడరని ఉత్తమ్ మండిపడ్డారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్

మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వ వివరణ పట్ల నిరసన తెలుపుతూ సభ నుంచి వాకౌట్ చేస్తున్నామని హరీశ్ రావు పేర్కొన్నారు. హరీశ్ రావు వ్యాఖ్యలపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమాధానం చెప్పారు. ప్రతి సమస్యనూ తాము మానవీయ కోణంలోనే చూస్తామని తెలిపారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన మూడు డీఏ బకాయిలు గత బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్ పెట్టిందని, మిగతా డీఏ బకాయిలు కూడా త్వరలోనే ఇస్తామని హామీ ఇచ్చారు. పదవీ విరమణ ప్రయోజనాలు గత ప్రభుత్వం చెల్లించలేదని భట్టి ఆరోపించారు. రిటైర్ మెంట్ ప్రయోజనాలు చెల్లించలేకే పదవీ విరమణ వయసు పెంచారని తెలిపారు. దానివల్ల తమ ప్రభుత్వంపై అదనపు భారం పడిందని వివరించారు.గత ప్రభుత్వం రూ. 40,154 కోట్ల బిల్లులు పెండింగ్ లో పెట్టిందని లెక్కచెప్పారు. ఉద్యోగులకు కూడా రూ. 4,571 కోట్ల బకాయిలు పెట్టారని, సాధ్యమైనంత త్వరగా ఉద్యోగుల బకాయిలు చెల్లిస్తామన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని వెల్లడించారు. పెండింగ్ బకాయిల కింద ప్రతి నెల రూ. 700 కోట్లు ఇస్తున్నామని చెప్పారు. మానవీయ కోణం ఉంది కనుకే ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తున్నామన్నారు. ఉద్యోగులకు నగదు రహిత ఆరోగ్య కార్డు ఇస్తున్నామని పేర్కొన్నారు.

## మెట్రో రెండో దశకు

# రూ.24 వేల కోట్లు

మొదటి పేజీ తరువాయి...

రూ.15 వేల కోట్లతో మెట్రోను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఏ రాష్ట్రంలోనైనా ఎయిర్‌పోర్టులకు మెట్రో కనెక్టివిటీ ఉంటుందని.. కానీ తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని తెలిపారు. జూన్, జులైలోపు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

**అసత్య ప్రచారాలు చేయొద్దు..**

పంజాగుట్ట, హైటెక్‌సిటీ, జూబ్లీహిల్స్‌లో ఎలివేటెడ్ కారిడార్లు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరిస్తామని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా బేగంపేట ఎయిర్‌పోర్టు మధ్య నుంచి అండర్‌పాస్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. సిగ్నల్స్ దగ్గర వాహనాలు ఆగకుండా వెళ్లాలనేదే తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలే కొన్ని ప్రమాదాలకు కారణమని అన్నారు. చిరు వ్యాపారులకు ఇబ్బంది ఉన్నా ఆక్రమణలు తొలగిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీ మాదిరిగా కాలుష్య నగరం కాకూడదనే హిల్ట్ పాలసీ తీసుకువచ్చామని వివరించారు. ప్రతిపక్షాల నేతలు హిల్ట్‌పాలసీపై ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దని కోరారు. నగరం నుంచి బయటకు వెళ్లేందుకే ఎలివేటెడ్ కారిడార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

**ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం..**

మూసీ ప్రాజెక్టుతోపాటు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎలివేటెడ్ కారిడార్లకు ఎక్కువ భూమి కూడా అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. గతంలో మాదిరిగా నచ్చితే నజరానా.. లేకపోతే జరిమానా విధించే విధానం ఉండదని చెప్పుకొచ్చారు. గుడ్ గవర్నెన్స్ కాదని.. మాది స్మార్ట్ గవర్నెన్స్ అని వ్యాఖ్యానించారు. అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని.. ప్రతిపక్షాలు, ప్రజలు సహకరించాలని సూచించారు. ప్రతిపక్షాల నేతలు అభివృద్ధిని అడ్డుకోవాలని చూడొద్దని.. ఏవైనా సూచనలు ఉంటే ఇవ్వండి.. స్వీకరిస్తామని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన అత్యంత అవసరమని తెలిపారు. మూసీ కాలుష్యంతో నల్గొండ జిల్లా ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటలు కూడా తినే పరిస్థితి లేదని అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను తమ ప్రభుత్వం తీసుకురాలేదని..కేసీఆర్ హయాంలో తీసుకొచ్చిన విధానాన్నే తాము కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గుజరాత్‌లో సబర్మతి ప్రక్షాళనకు కాంగ్రెస్ సహకరించిందని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకు? అని ప్రశ్నించారు. ఎవరినీ నిరాశ్రయులను చేయం.. పునరావాసం కల్పిస్తామని భరోసా కల్పించారు. ప్రతిపక్షాల నేతలు అడ్డుకోవడం తప్పించి.. ఏ సలహా ఇచ్చినా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరికీ నష్టం కలిగించం.. బాధితులందరినీ ఆదుకుంటామని మాటిచ్చారు. మూసీ పరివాహకంలో ఉన్న అందరికీ మెరుగైన వసతులు కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

**వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి..**

హైదరాబాద్‌లో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులకు ఇబ్బందులు తప్పట్లేదని తెలిపారు. హైదరాబాద్‌ను విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశంలో ఐదు మెట్రో నగరాలైన హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు అత్యంత కీలకమైనవని చెప్పుకొచ్చారు. పెట్టుబడులను నగరాల నిర్మాణం, నిర్వహణ నిర్దేశిస్తాయని అన్నారు. నగరాలపైనే రాష్ట్రాల ప్రగతి ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఢిల్లీలో కాలుష్యం వల్లే స్కూల్స్, ఆఫీసులకు సెలవులు ఇస్తున్నారని ప్రస్తావించారు. ముంబైలో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని చెప్పుకొచ్చారు. చెన్నై, బెంగళూరులోనూ ట్రాఫిక్ కష్టాలు తప్పట్లేదని అన్నారు. మానవ తప్పిదాల వల్లే అనేక కష్టాలు వస్తున్నాయని ప్రస్తావించారు. హైదరాబాద్ అంటే లేక్స్ అండ్ రాక్స్ సిటీ అని చెప్పుకొచ్చారు. ఓల్డ్ సిటీగా పిలుస్తున్న ప్రాంతం ఒకప్పుడు ఒరిజినల్ సిటీ అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

**విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటాం**

విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటామని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మృతిచెందిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను అభినందించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని పేర్కొన్నారు. సీపెక్ సర్వే ప్రకారం రూ. 5 లక్షల బీమా ఆయా కుటుంబాలకు వర్తిస్తుందని స్పష్టం చేశారు. కుటుంబ పెద్ద మరణించినప్పుడు ఆ కుటుంబం వీధిన పడొద్దనే భావనతో కుటుంబ బీమా తీసుకొచ్చామని అన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల్లో మనోధైర్యం నింపేందుకే అసెంబ్లీ సమావేశాల సమయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. విద్యుత్, సింగరేణి కార్మికులకు రూ. కోటి పైన ప్రమాద బీమా సౌకర్యం కల్పించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**భారీ ఆర్థికసాయం..**

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలకు భారీ ఆర్థిక సాయాన్ని తెలంగాణ అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అందజేశారు. ఉద్యోగుల భద్రతకు, వారి కుటుంబాల భరోసాకు ప్రభుత్వం కట్టుబడి ఉందనే సంకేతాన్ని ఈ కార్యక్రమం ద్వారా చాటి చెప్పామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యుత్, సింగరేణి కార్మికుల కోసం ప్రవేశపెట్టిన ప్రత్యేక ప్రమాద బీమా పథకం కింద భారీ మొత్తాన్ని అందజేశారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తూ మరణించిన ఇద్దరు విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలకు చెక్కులు అందజేశారు. ఓర్సు సురేశ్ యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ఉద్యోగి. ముక్తార్ బేగ్ మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఉద్యోగి. వీరి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ. కోటి చొప్పున బీమా చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందజేశారు.

# గ్రామాల్లో బెల్ట్ దందా బీభత్సం

**- తిరుగుబాటు అనివార్యం అంటున్న మహిళలు?**
**-బెల్ట్ దందాకు బ్రేక్ ఎప్పుడు..?**
**-అధికారులకు సవాల్ విసురుతున్న (బెల్ట్) పెత్తందారులు**
**-చర్యలు లేక చెలరేగుతున్న అక్రమ మద్యం రవాణా**
**-వైన్ షాప్ ని ఆనుకొని తినుబండారాల దుకాణం**
**-గ్రామాల్లో యువత భవిష్యత్తుపై మబ్బులు**
**-ఉవ్వెత్తున లేస్తున్న మహిళల ఆగ్రహం**




మార్చి 23 ప్రజాకలం ప్రతినిధి:
(వరంగల్ /రాయపర్తి)

వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో అక్రమ మద్యం (బెల్ట్)దందా రోజురోజుకీ విస్తరిస్తూ, వైన్ షాపు ఆనుకొని తినుబండారాలా దుకాణాన్ని నడుపుతూ,అధికారులకు సవాల్ విసురుతున్న పరిస్థితి నెలకొంది. వైన్ షాపు ప్రక్కన తినుబండారాల షాపు నిర్వహించవచ్చునా? అబ్కార్ శాఖ నిబంధనలకు విరుద్ధమా? మరి ఈ షాపులకి సెట్టింగ్ పర్మిషన్ ఉందా లేదా?అని చర్చించుకుంటున్న ప్రజలు. వైన్ షాపుల నిర్వాహకులు సిండికేట్‌గా మారి గ్రామాల వరకు మద్యం సరఫరా చేస్తూ యువతను మద్యానికి బానిసలుగా మార్చుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత కొన్ని రోజులుగా ఈ వ్యవహారం పత్రికల్లో వెలుగులోకి వచ్చినప్పటికీ సంబంధిత అబ్కార్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. చర్యలు లేకపోవడంతో బెల్ట్ దందా పెత్తందారులు మరింత రెచ్చిపోతూ గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నారు.గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుండటంతో యువత దారి తప్పుతున్నారని, వారి భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతోందని ఆందోళన వ్యక్తమవుతోంది. కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటుండగా, సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని గ్రామ పెద్దలు పేర్కొంటున్నారు.ఇక మహిళల ఆగ్రహం ఉవ్వెత్తున ఎగసిపడుతోంది. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై తక్షణ చర్యలు తీసుకోకపోతే మహిళా సంఘాలు ఏకమై ఉద్యమానికి దిగేందుకు సిద్ధమవుతున్నాయి. "మద్యం అమ్మితే పథకాలు రద్దు" అనే నినాదంతో గ్రామస్థాయిలో కఠిన నిబంధనలు అమలు చేయాలని మహిళలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో మహిళలు స్వయంగా ముందుకు వచ్చి బెల్ట్ దందాను అడ్డుకున్న ఉదాహరణలు కనిపిస్తున్నాయి. ఇదే దారిలో తమ గ్రామాల్లో కూడా నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు.ఈ నేపథ్యంలో అయినా అబ్కార్ శాఖ అధికారులు మేల్కొని యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అక్రమ మద్యం రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటారా? లేక మహిళల ఉద్యమం మరింత ఉద్ధృతం అవుతుందా? అన్నది వేచి చూడాల్సిన అంశంగా మారింది.

# భట్టి మాటలకు అర్థాలే వేరులే

మొదటి పేజీ తరువాయి...

ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే .. రైతు భరోసా, పంటల బోనస్ ఇస్తున్నారని ఆరోపించారు. రెండు బడ్జెట్ లలో పెట్టిన పంటల బీమా ఈ బడ్జెట్ లో మాయమైందన్నారు. రైతు కూలీలకు ఏడాదికి రూ, 12 వేలు ఇస్తామని రెండు బడ్జెట్ లలో పెట్టారు.. ఒక్కసారి కూడా ఇవ్వలేదన్నారు. జాబ్ క్యాలెండర్ త్వరలోనే ప్రారంభిస్తామని గత బడ్జెట్ లో చెప్పారు, జాబ్ క్యాలెండర్ గురించి ఈసారి ప్రస్తావనే లేదన్నారు. అశోక్ నగర్ లో ఉద్యోగాలు అడిగిన నిరుద్యోగులపై లాఠీ ఛార్జి చేశారని గుర్తుచేశారు. ప్రభుత్వం రుణమాఫీపై అనేక లెక్కలు చెప్పిందన్న హరీశ్ రావు తెలంగాణలో వేలాది మంది రైతులకు రుణమాఫీ జరగలేదని పేర్కొన్నారు. ప్రభుత్వం గత బడ్జెట్ లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. దీనిపై ప్రభుత్వం ఆత్మవిమర్శ చేసుకున్నట్లు కనిపించడం లేదన్నారు. గతంలో బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు అనేక హామీలిచ్చారు. ప్రభుత్వ వచ్చి రెండున్నరేళ్లు గడిచినా గ్యారెంటీ హామీలు ఎందుకు అమలు కావడం లేదన్నారు. ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మాటలకు అర్థాలే వేరులే అన్నట్లుగా పరిస్థితి ఉందని ఆరోపించారు. మార్పు మార్పు అంటూ కాంగ్రెస్ ప్రజలను మభ్యపెట్టిందని ఆయన మండిపడ్డారు. కరోనా సమయంలోనూ బీఆర్ఎస్ రైతుబంధు ఇచ్చిందని పునరుద్ఘాటించారు. కేసీఆర్ ఉన్నప్పుడు నాట్ల సమయంలో రైతుబంధు వచ్చేది, ఇప్పుడు ధాన్యం ఇంటికి వచ్చినా రైతు భరోసా రావడం లేదని విమర్శించారు.

# ముత్యంపేట 'చక్కెర' కల నెరవేరేనా..?

మొదటి పేజీ తరువాయి...

**తరుగు పేరుతో దోపిడీ..**

ప్రైవేట్ ఫ్యాక్టరీల వద్ద రోజుల తరబడి నిరీక్షణ, తరుగు పేరుతో జరిగే కోత రైతుల నడ్డి విరుస్తోంది. పండించిన పంటను అమ్ముకోవడానికి పరాయి ప్రాంతాలకు వెళ్లడం మా దౌర్భాగ్యం అని రైతులు కన్నీరు మునిగిపోతున్నారు.

**చెదిరిన కార్మికుల బతుకు చిత్రం**

ఫ్యాక్టరీపై ఆధారపడి బతికిన వందలాది మంది కార్మికుల జీవితాలు చీకటిమయమయ్యాయి. ఫ్యాక్టరీ మూతపడటంతో కార్మికులు రోడ్డున పడ్డారు. జీతాలు లేక, ప్రత్యామ్నాయ ఉపాధి దొరకక చాలా కుటుంబాలు పూట గడవని స్థితిలో ఉన్నాయి. నాడు వైభవంగా పనిచేసిన కార్మికులు నేడు దినసరి కూలీలుగా, వాచ్‌మెన్లుగా మారి బతుకు బండిని ఈడుస్తున్నారు. కొందరు కార్మికులు తమ పిల్లల చదువులు ఆపేయగా, మరికొందరు వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నారు.

**రాజకీయ హామీలకే పరిమితమా..?**

ఎన్నికల సమయంలో ప్రతి రాజకీయ పార్టీ ముత్యంపేట ఫ్యాక్టరీని తెరిపిస్తామని హామీ ఇవ్వడం, గెలిచిన తర్వాత దానిని విస్మరించడం పరిపాటిగా మారిందని ఇటు కార్మికులు, అటు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫ్యాక్టరీ నడుస్తున్నప్పుడు మా ఇంట్లో వెలుగులు ఉండేవి. ఇప్పుడు చీకటి మాత్రమే మిగిలింది. మా పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఈ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలి. ఒక కార్మికుని దీనాలాపం...

**ప్రభుత్వం ఏం చేయాలి..?**

ప్రస్తుత ప్రభుత్వం నియమించిన కమిటీల నివేదికలు త్వరగా రావాలని, తక్షణమే నిధులు కేటాయించి యంత్రాలకు మరమ్మతులు చేపట్టాలని సర్వత్రా డిమాండ్ వినిపిస్తోంది. ముత్యంపేట ఫ్యాక్టరీ పునఃప్రారంభం అనేది కేవలం ఒక ఆర్థిక అంశం కాదు, అది ఈ ప్రాంత జౌన్నత్యానికి మరియు వేల కుటుంబాల ప్రాణవాయువుకు సంబంధించిన సమస్య.

# దళిత భూమిపై ఇటుక మాఫియా రాజ్యం

**- అధికారుల మౌనం ఎందుకు? - మైనర్లతో కూలీ పనులు పట్టించుకొని బాల కార్మిక అధికారులు**
**- అక్రమ ట్రాన్స్ఫార్మర్ వినియోగం - బెదిరింపులతో భయాందోళనలో ప్రజలు**

మార్చి 24 ప్రజాకలం ప్రతినిధి:
(వరంగల్ /వర్ధన్నపేట)

వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ శివారులో దళితుల భూమిపై కొనసాగుతున్న ఇటుక బట్టీ దందా స్థానికంగా ఆందోళనకు గురి చేస్తోంది. ఆంధ్ర ప్రాంతానికి చెందిన వలస వ్యాపారవేత్త వెంకటేశ్వరుడు ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ ఇటుక మాఫియా కార్యకలాపాలు రోజురోజుకు విస్తరిస్తుండగా, సంబంధిత శాఖల అధికారులు మాత్రం మౌనం వహించడం అనుమానాలకు తావిస్తోంది.ఇప్పటికే పలుమార్లు పత్రికల్లో కథనాలు వెలువడినా, అధికారుల నుంచి చర్యలు లేకపోవడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది. "దళితుల భూమిని కౌలు పేరుతో తీసుకుని, క్రమంగా స్వాధీనం చేసుకుంటున్నాడు" అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భూమి యజమానులు న్యాయం కోసం ఎదురు చూస్తుండగా, అధికారుల నిర్లక్ష్యం వారికి మరింత ఆవేదన కలిగిస్తోంది.

**మైనర్లతో కూలీ పనులు...**
**చట్టాల ఉల్లంఘన?**

ఇటుక బట్టీల వద్ద మైనర్ పిల్లలతో పనులు చేయిస్తున్న దృశ్యాలు వెలుగుచూసినా, చైల్డ్ కేర్ శాఖ స్పందించకపోవడం ప్రశ్నార్థకంగా మారింది. బాల కార్మిక వ్యవస్థను నిరోధించాల్సిన అధికారులు ఎక్కడున్నారు? అనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి.

**అక్రమ కరెంటు వినియోగం పై అనుమానాలు**

ఇటుక బట్టీ ప్రాంతంలో నిర్మించిన గృహాలు, బోరువెల్లులకు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యుత్ వినియోగం జరుగుతోంది. అయితేట్రాన్స్ఫార్మర్ కోసం డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి ) చెల్లించింది ఎవరు?ఉపయోగం పొందుతున్నది ఎవరు? అనే అంశాలు గందరగోళంగా మారాయి. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు దీనిపై విచారణ జరిపి స్పష్టత ఇవ్వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**బెదిరింపులతో**
**భూమి యజమానుల భయభ్రాంతి**

వెంకటేశ్వరుడిని ప్రశ్నించిన వారికి బెదిరింపులు ఎదురవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.దీంతోబాధితులున్యాయం కోసం ముందుకు రావడానికే భయపడుతున్నారు.

అధికారుల నిర్లక్ష్యం పై ప్రజల ఆగ్రహం
రెవెన్యూ, మైనింగ్, చైల్డ్ కేర్, విద్యుత్ శాఖల మధ్య సమన్వయం లేకపోవడం వల్లే ఈ అక్రమాలు కొనసాగుతున్నాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. "చోద్యం చూస్తున్న అధికారులే ఈ దందాకు బలమవుతున్నారు" అని ప్రజలు మండిపడుతున్నారు.




**తక్షణ చర్యలకై డిమాండ్**

దళితుల భూమిని రక్షించి, అక్రమ ఇటుక బట్టీలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే బాల కార్మిక వ్యవస్థపై కేసులు నమోదు చేయాలిఅక్రమ విద్యుత్ వినియోగాన్ని నిలిపివేయాలిబాధిత దళితులకు న్యాయం చేయాలిఅని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్


- బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం



జగిత్యాల్ ప్రతినిధి మార్చి 23(ప్రజా కలం)

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

## మూడోసారి ఏకగ్రీవం



మెట్ పల్లి:(కోరుట్ల)ప్రతినిధి మార్చి 23 (ప్రజాకలం)

మెట్ పల్లి రూరల్ ఆర్ఎంపి, పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం. నూతన అధ్యక్షునిగా బండి శంకర్ మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా సామర్ల గంగాధర్,కోశాధికారిగా కోల్ రాజా గౌడ్, ఏకగ్రీవంగాఎన్నికయ్యారు. ఈ ఎన్నికలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగాయి. నూతనంగా ఎన్నికైన వారిని రూలర్ ఆర్ఎంపి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానం చేసి అభినందించారు. తమను ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కుసుమ శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కంది చంద్రశేఖర్ రావు, జిల్లా గౌరవ అధ్యక్షులు గాజంగి రాజమల్లయ్య,జిల్లా అధికార ప్రతినిధి బత్తుల అశోక్ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ సంద శ్రీపతి, జోనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బ్యాగరీ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.హ

## అమ్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రైస్ బ్యాగ్ ఛాలెంజ్ పోస్టర్ ఆవిష్కరణ



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మార్చ్ 23 (ప్రజా కలం)

దేశం కోసం, దేశా స్వాతంత్రం కోసం బలిదానం చేసిన భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు ప్రాణత్యాగానికి గుర్తుగా వారిని స్మరిస్తూ సోమవారం బలిదాన్ దివాస్ సందర్భంగా మన ప్రాంతంలోని ఎవరు ఆకలితో బాధపడకుండా ప్రతి ఒక్కరికి ప్రతి రోజు ఆహారాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన ఈ కార్యకమ పోస్టర్ ను మెట్ పల్లి ఆర్డీవో నరసింహ రావు ఆవిష్కరించారు. నిరు పేదలకు, రోజు కూలీలకు, హాస్పిటల్ కు వచ్చే పేషెంట్ లకు ప్రతి ఒక్కరికి ప్రతి రోజు అన్నదానాన్ని ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి కడుపునిండా భోజనం పెట్టాలనే ఉద్దేశ్యంతో రైస్ బ్యాగ్ ఛాలెంజ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు అమ్మా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పుల్ల జగన్, బండారి శివ, పొన్నం శ్రీనివాస్, పారిపెల్లి హరీశ్, వేముల శివ, ఉదయ్ కుమార్, తోట అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను సక్సెస్ చేయాలి

- మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మార్చి23 (ప్రజాకలం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మినీ స్టేడియం, ఏడో వార్డులో పారిశుద్ధ్య పనులను మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పర్యవేక్షించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో స్వచ్ఛంద సంస్థలు ప్రజలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అంబేద్కర్ మినీ స్టేడియంలో పిచ్చి మొక్కలు, గడ్డి పెరిగిపోవటం వలన పారిశుద్ధ్య పనులు చేపట్టి క్లీనింగ్ చేయించి ట్రాక్టర్ల ద్వారా తొలగించారు. 7వ వార్డులో మురికి నీరు వెళ్లక కచ్చ డ్రైవ్ తీయించి మురికి నీళ్లు వెళ్లే విధంగా ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, కౌన్సిలర్లు అర్పే వనజ, బత్తుల నరేశ్, గుడికందుల అజయ్, మాసుల ప్రవీణ్, ఖాజా అజీమ్, నాయకులు ముఖిమ్, వేణుగోపాల్, మురళి, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులు

# సత్వరమే పరిష్కరించాలి

- పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



జగిత్యాల ప్రతినిధి మార్చి 23( ప్రజా కలం)

ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ. పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 46 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు బి. ఎస్. లత, బి. రాజ గౌడ్, ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా పదవ తరగతి పరీక్షల నిర్వహణ

- జగిత్యాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్ ) పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



జగిత్యాల్ ప్రతినిధి మార్చి 23 (ప్రజా కలం)

పదవ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా సోమవారం జగిత్యాల పట్టణ కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్ ) పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. పరీక్షా గదుల్లో వెలుతురు, తాగునీరు, శౌచాలయాల నిర్వహణ సక్రమంగా ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షల సమయంలో పారదర్శకత, క్రమశిక్షణ పాటించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. పరీక్షలు నిబద్ధతతో, భాద్యతగా నిర్వహించాలని సూచించారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరీక్షలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ పరిశీలనలో డిఇఓకె. రాము, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల పడకల్ లో ప్రీ ప్రైమరీ తరగతి గది ప్రారంభం

- ప్రారంభించిన గ్రామ సర్పంచ్ బెడ్డల ప్రవీణ్, ఎంఈఓ సముద్రాల హరికృష్ణ

ఎండపల్లి, మార్చి 23 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం పడకల్ గ్రామం లో ప్రాథమిక పాఠశాల లో ప్రీ ప్రైమరీ తరగతి గదిని గ్రామ సర్పంచ్ బెడ్డల ప్రవీణ్, ఎండపల్లి మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బెడ్డల.ప్రవీణ్ మాట్లాడుతూ విద్యాశాఖ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రీ ప్రైమరీ విద్యను గ్రామ ప్రజలంతా సద్వినియోగం చేసుకొని మన ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులను చేర్పించాలని కోరారు. మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ మాట్లా డుతూ విద్యార్థులకు తరగతి గది ఆకర్షణీయంగా, చూసి నేర్చుకునే విధంగా ఆహ్లాదకరంగా ఉందని అదేవిధంగా విద్యార్థులకు కావ లసిన ఆట సామాగ్రి మొదలైనవి ప్రభుత్వం పంపిణీ చేసి పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తున్న తరుణం లో గ్రామస్తు లంతా మన ప్రభుత్వ పాఠశాల లో ఉన్న వసతులను ఉపయో గించుకోవాలని నిష్ణాతులైన ఉపాధ్యాయుల దగ్గర విద్యాభ్యాసం కొనసాగించాలని ఈ సందర్భంగా గ్రామస్తులందరూ గ్రామంలోని పాఠశాల వయస్సు పిల్లలందరినీ మన ప్రభుత్వ పాఠశాల లో చేర్పించాలనీ గ్రామస్తులను కోరటం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయు లు సామంతుల రవికుమార్, ఉపాధ్యాయులు మామిడి



సంతోష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ జయ, ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ తిరుమల, విద్యార్థుల తల్లిదండ్రులు, యువజన నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సామంతుల రవికుమార్ తెలిపారు.

### కొండాపూర్ గ్రామంలో పశువులకు

## ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు




ఎండపల్లి, మార్చి 23 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామం లో పశువులకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగింది పశువులు 58 (ఆవులు. ఎడ్లు), 47 గేదెలకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలను పశువులకు వేయడం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, కొండాపూర్ ఉప సర్పంచ్ తనుగుల విజయ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ రాజిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ సింగతి శ్రీనివాస్,
వార్డు సభ్యులు, పోరెడ్డి రామ్ రెడ్డి, దేవి సునీల్, రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మండల పశు వైద్యాధికారిణి డాక్టర్ పి శ్రీ ప్రియ, ఎస్ రాజేందర్, జి నవీన్, కే కుమార్, పాల్గొన్నట్లు మండలం పశు వైద్యాధికారిని డాక్టర్ పి శ్రీ ప్రియ తెలిపారు.

## బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి పెద్దపీట

- హర్షం వ్యక్తం చేస్తు ధన్యనాదాలు తెలిపిన ఏఎంసీ చెర్మెన్



రుద్రంగి, మార్చి 23, (ప్రజాకలం ప్రతినిధి)

డిప్యూటి సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో రైతులకు పెద్ద పీట వేయడం హర్షనీయమని రాజన్న సిరిసిల్ల చందూర్తి ఉమ్మడి మండల వ్యవసాయ మార్కెట్ కమిటి చెర్మెన్ చెలుకల తిరుపతి అన్నారు. ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 2026-27 తెలంగాణ బడ్జెట్లో వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రూ. 23,179 కోట్లు కేటాయించిందని, 'రైతే రాజు' అనే నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. బడ్జెట్ లో వ్యవసాస రంగానికి అధిక నిధులు మంజూరు చేసిన ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు రైతుల పక్షాన ఆయన ధన్యవాదాలు తెలిపారు.

### మొకట్ రావుపేట బీఆర్ఎస్ గ్రామ శాఖ

## అధ్యక్షులుగా ఏకగ్రీవ ఎన్నిక

- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు



ఎండపల్లి, మార్చి 23 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం మొక్కట్ రావు పేట గ్రామం లో సోమవారం రోజున మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు నూతనంగా మొక్కట్రావ్ పేట బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షునలు గా యాగండ్ల మల్లేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ వెల్గటూర్ మండల నాయకులు, చల్లూరి రామచందర్ గౌడ్, జూపాక కుమార్, పత్తిపాక వెంకటేష్, మూగల సత్యం, కొప్పుల సురేష్, బాలసాని సత్యం, పర్ష కోటయ్య, రంగు తిరుపతి గౌడ్, మొక్కట్రావ్ పేట గ్రామ నాయకులు జగడం కోటి, యాగండ్ల తిరుపతి, బుద్ధె మల్లేష్, కొప్పుల రత్నం, కొప్పుల బాపు, మల్యాల అంజి, బండారి బొందయ్య, కొప్పుల ఏలియా, కొప్పుల విజయ్, మల్యాల భీమయ్య, బోరే భీమయ్య, రాజనాల సురేష్, మేకల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు,సిబ్బంది సమయపాలన పాటించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి,మార్చి 23:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే ప్రతి ఒక్క అధికారి,ప్రభుత్వ సిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కార్యాలయాల్లో పనిచేసే అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కార్యాలయాల్లో ప్రతి ఫైల్ పకడ్బందీగా రికార్డు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. కార్యాలయంలో నిరుపయోగంగా ఉన్న పాత స్కానర్,ప్రింటర్ మొదలైన సామాగ్రి తొలగించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలను ఎక్కువ సమయం ఎదురు చూసేలా చూడవద్దని,వారి దరఖాస్తులను మానవతా దృక్పథంతో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్,జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## గడువులోగా నరేగా అభివృద్ధి పనులు పూర్తి కావాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,మార్చి23:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) నరేగా ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు మార్చి 28 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నరేగా ద్వారా చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణం,ఇతర అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నరేగా క్రింద 25.77 కోట్ల రూపాయలతో చేపట్టిన 398 సీసీ రోడ్డు,ఇతర అభివృద్ధి పనులను మార్చి 28 నాటికి పూర్తి చేసి నెలాఖరు లోపు 14 కోట్ల బిల్లుల చెల్లింపు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని,ఈఈ పంచాయతీ రాజ్ శంకరయ్య,డీఈ,ఏఈ లు సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



ప్రజా కలం
మంగళవారం, మార్చి 24, 2026

## తెలుగు రాష్ట్రాల మధ్య ఫిలిం అవార్డ్స్

ఉగాది నాడు... తెలంగాణ చిత్ర పరిశ్రమ అవార్డుల వేడుక 'గద్దర్ అవార్డ్స్' కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. సీఎం, డిప్యూటీ సీఎం సమక్షంలో జరిగిన ఈ వేడుకకు చిత్ర పరిశ్రమకు చెందిన అతిరధులంతా వచ్చారు. 2025 సంవత్సరం ఉత్తమ చిత్రాలు, నటుల అవార్డులతో పాటు మెగాస్టార్ చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ అవార్డ్ ప్రదానం చేశారు. ఈ అవార్డుల ప్రదానోత్సంలో చిరంజీవి చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. సందర్భమో.. అసందర్భమో తెలీదంటూనే ఆయన చేసిన వ్యాఖ్యలు కాస్త కాక రేపాయి. " తెలంగాణలో చిత్ర పరిశ్రమను బాగా గుర్తిస్తున్నారు.. పక్క రాష్ట్రమైనటువంటి మరో తెలుగురాష్ట్రం కళాకారుల పట్ల, సినిమాల పట్ల వారిని ఉత్సాహ పరిచే విధానంలో కొంచం వెనుకంజలో ఉందని భావిస్తున్నాను. సినిమా వాళ్లకి దగ్గరగా ఉండే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు గారు దీనిని ఇన్స్పిరేషన్ గా తీసుకుని మరింత ప్రోత్సహిస్తే కనుక బాగుంటుంది." అంటున్నారు. దీనిపై వెంటనే రియాక్షన్ వచ్చింది. చిరంజీవి స్థాయి వ్యక్తి.. పక్క రాష్ట్రంలో అవార్డుల ఇస్తున్న వేదికపై మాట్లాడటంతో అంతా దీని గురించి మాట్లాడటం మొదలుపెట్టారు. చిరంజీవి వ్యాఖ్యలే ఏపీకి కొంచం ఇబ్బందికరంగా మారితే.. మరో నటుడు ఆర్.నారాయణమూర్తి "చంద్రబాబు గారూ..తెలుగు చలన చిత్ర పరిశ్రమ ఉనికిని గుర్తించండి.. మీరు కూడా నంది అవార్డులు ఇవ్వండి" అంటూ ఆవేశంగా మాట్లాడారు. ఇద్దరు ముఖ్యమైన నేతలు ఓ రాష్ట్రంలోని అవార్డుల వేదికపై నుంచి మరో రాష్ట్రం గురించి మాట్లాడటం ఆంధ్రప్రదేశ్‌ను ఇరుకున పెట్టినట్లైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు కొంచం ప్రో యాక్టివ్‌గానే ఉండే వ్యక్తి. ఆయనకు సినిమా వాళ్లతో ఉన్న సన్నిహిత సంబంధాలు కూడా అందరికీ తెలిసిందే. ఇప్పుడు చిరంజీవి బహిరంగంగా ఇలాంటి కామెంట్ చేయడంతో ఏపీ సినిమాటోగ్రఫీ మంత్రిత్వశాఖ స్పందిస్తుందా లేదా అన్నది చూడాలి. చంద్రబాబు నేరుగా రియాక్ట్ కాకపోయినా ఆ శాఖ నుంచి స్పందన వస్తుందేమో అని సినిమా ఇండస్ట్రీ చూస్తోంది. తెలుగు సినిమా రంగంలో స్టార్ హీరోగా ఉన్న పవన్ కల్యాణ్ ఏపీలో ఉపముఖ్యమంత్రిగా ఉన్నారు. ఇప్పుడు వ్యాఖ్యలు చేసిన మెగాస్టార్‌కు ఆయన సోదరుడే. అప్పట్లో ఇండస్ట్రీ విషయంలో ఉన్న గ్యాప్‌ను సరిచేయడానికి పవన్ కల్యాణ్ కూడా ప్రయత్నాలు చేశారు. చిరంజీవి వ్యాఖ్యలపై ఎవరూ అధికారికంగా రెస్పాండ్ అవ్వకపోయినా .. తెలుగుదేశంకు అనుకూలంగా ఉండే సోషల్ మీడియా అకౌంట్లలో చిరంజీవి వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం అవుతోంది. వాళ్లు లేవనెత్తుతున్న పాయింట్లు ఏంటంటే.. ఆంధ్రప్రదేశ్‌కు చెందినటువంటి చిరంజీవి పక్క రాష్ట్రం అంటూ కామెంట్లు చేయడం ఏంటి.. ఆయన ఆంధ్రా వ్యక్తి కాదా అన్న ప్రశ్న వస్తోంది. ఒక రాష్ట్రానికి చెందిన అవార్డుల కార్యక్రమంలో వేరే రాష్ట్రాన్ని బహిరంగంగా అదే వేదికపై పాయింట్ అవుట్ చేయడం సభా మర్యాదేనా..? చిరంజీవి కేవలం నటుడే కాదు. ఆయనకు ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు కూడా ఉన్నాయి. ఏపీ ఇండస్ట్రీ అభివృద్ధికి చిరంజీవి ఏమైనా కృషి చేశారా.. లేదా తన ఫౌండేషన్ ద్వారా ఏమైనా కార్యక్రమాలు చేశారా అని ప్రశ్నిస్తున్నారు. వైజాగ్‌లో స్టూడియో ఏర్పాటు చేయడం తన డ్రీమ్ అని చిరంజీవి ప్రకటించారు. మరి దానికోసం ఏమైనా ప్రయత్నాలు చేస్తున్నారా..? ఆయనకు ఏపీ ప్రభుత్వం ఏమైనా సహకరించడం లేదా..?తెలుగు సినిమా ఇండస్ట్రీ అంటే అది హైదరాబాద్ కే సంబంధించినదిగా ఇండస్ట్రీ పెద్దలు వ్యవహరిస్తున్నారు. వాళ్లు ఆంధ్రాలో కనీసం సినిమా కార్యక్రమమైనా చేస్తున్నారా అని నిలదీశారు. కిందటి ప్రభుత్వం లాగా ఏపీలో సినిమా టికెట్ల రేట్లు పెంపు విషయంలో ఎలాంటి అభ్యంతరాలు పెట్టలేదు. ఇండస్ట్రీ నుంచి అడిగిన వెంటనే అన్ని సినిమాలకు రేట్లు పెంచతూ జీవోలు వచ్చాయి. తెలంగాణలో కొన్ని సినిమాలకు టికెట్లు రేట్లు పెంచకుండా ఇబ్బందులు ఎదురయ్యాయి. అయినా సరే తెలంగాణతో సమానంగా ఇండస్ట్రీకి మేలు చేయడంలో ఏపీ వెనుకబడిందని చిరంజీవి వ్యాఖ్యానించడాన్ని వాళ్లు తప్పు పడుతున్నారు. సినిమా ఇండస్ట్రీ వాళ్లపై ఆగ్రహానికి మరో కారణం.. ఏపీలో టీడీపీ అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు కావొస్తున్నా ఇండస్ట్రీ నుంచి అధికారికంగా ఎవరూ ఇంతవరకూ సీఎం ను కలవలేదు. సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఓసారి మీటింగ్‌కు ప్రయత్నించారు. అప్పట్లో కొంతమంది పవన్‌కల్యాణ్‌ను కలిశారు. ఆ తర్వాత సీఎంతో మీటింగ్‌కు కిందటేడాది జూన్‌లో ప్రయత్నాలు జరిగాయి. అయితే హైదరాబాద్‌లో వీరిని కలిసేవిధంగా ఓ ఆదివారం చంద్రబాబు టైమ్ ఇచ్చారు. కానీ కొంతమంది షూటింగ్‌లు ఉన్నాయని రాలేకపోవడంతో ఆ మీటింగ్ జరగలేదు. ఈ విషయాన్ని తెలంగాణ ఈఆఅ చైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు స్వయంగా చెప్పారు. ఇప్పుడు టీడీపీ అనుకూల సోషల్ మీడియా ఆ వీడియోలను వైరల్ చేస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2016 లో మూడేళ్లకు నంది అవార్డులు ప్రకటించారు. అయితే ఈ అవార్డుల ఎంపికపై విమర్శలు చెలరేగాయి. అవార్డుల ఎంపిక సక్రమంగా లేదంటూ అప్పటి వైఎస్సార్సీపీ నేత, నటుడు పోసాని కృష్ణమురళి వంటి వారు బహిరంగంగా వ్యాఖ్యలు చేశారు. అవార్డుల ప్రకటన అయితే జరిగింది కానీ.. వాటిని నేరుగా నటులకు అందజేయలేదు. ఉమ్మడి రాష్ట్రంలో సాధారణంగా ప్రతీ ఏడాది ఉగాది నాడు నంది అవార్డులను ప్రదానం జరుగుతుంది. ఒకవేళ ఓ సంవత్సరం ఇవ్వకపోయినా రెండు- మూడేళ్లకు ఓసారి అయినా ఇచ్చేవాళ్లు.. కానీ ఇంతవరకూ ఏపీ విభజన తర్వాత ఒక్కసారి కూడా నంది అవార్డుల ప్రదానోత్సవం జరగలేదు. కారణాలు ఏవైనా కానీ.. ఏపీలో కార్యక్రమం జరగకపోవడం ఓ లోటే. ఈ గ్యాప్‌ను సరిదిద్దడానికి ప్రయత్నాలు జరగాలి.

### ప్రభుత్వ ఉద్యోగులకు

# పీఆర్సీ ఎప్పుడు?

### - కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మార్చి 23 (ప్రజా కలం) రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ఎప్పుడు అమలు చేస్తారని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం నాడు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పలు అసెంబ్లీలో పలు అంశాలు ప్రస్తావించారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై ప్రశ్నలు సంధించారు. అసెంబ్లీలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ప్రభుత్వాన్ని నిలదీశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న 5 డీఏలు, ఎప్పుడు విడుదల చేస్తారో స్పష్టమైన టైమ్‌లైన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన పెన్షన్ బకాయిలు, ఇతర ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులు, పెన్షనర్ల ఆర్థిక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత ఉందని ఆయన పేర్కొన్నారు. మెట్‌పల్లి, కోరుట్ల ప్రాంతాల్లోని వ్యాపార సముదాయాల్లో (సెల్ పాయింట్స్, కిరాణా దుకాణాలు, బట్టల షాపులు, ఇతర వ్యాపార సంస్థలు పని చేస్తున్న కార్మికుల పరిస్థితి దయనీయంగా ఉందని డాక్టట్ సంజయ్ తెలిపారు. ఈ కార్మికులకు ఎలాంటి ఉద్యోగ భద్రత లేకపోవడం, తక్కువ జీతాలు పొందడం, సామాజిక భద్రతా పథకాలు అందకపోవడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని అన్నారు. వారి సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ప్రభుత్వ పరంగా సహాయం అందించాలని, కనీస వేతనాలు, భద్రతా పథకాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలోని ఉద్యోగులు, పెన్షనర్లు చిన్న వ్యాపారాల్లో పనిచేసే కార్మికుల సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ డిమాండ్ చేశారు.

### రబీ ధాన్యం కొనుగోలుకు

# పక్కా కార్యాచరణ సిద్ధం

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### - సకాలంలో రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారెంటీ సమర్పించాలి

పెద్దపల్లి,మార్చి 23:(ప్రజా కలం జిల్లా ప్రతిని)

రబీ సీజన్ లో 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రబీ సీజన్ ధాన్యం కొనుగోలు పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో రివ్యూ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రబీ సీజన్ లో పెద్దపెల్లి జిల్లా నందు లక్షా 77 వేల ఎకరాలలో వరి పంట సాగు జరుగుతుందని,వీటిలో 12 వేల ఎకరాలలో సన్న రకం ధాన్యం రైతులు సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని,ఏప్రిల్ 15 నుంచి ప్రారంభించి మే నెలాఖరు నాటికి ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం రవాణా నిమిత్తం అవసరమైన మేర వాహనాలు సిద్ధం చేయాలని,తేమ శాతం వచ్చిన తరువాత 24 గంటల వ్యవధిలో ధాన్యం కొనుగోలు పూర్తి చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. గతంలో 20 వేల మెట్రిక్ టన్నుల కంటే అధిక ధాన్యం వచ్చిన కొనుగోలు కేంద్రాల వద్ద అదనపు సెంటర్ ఏర్పాటు అవకాశాలను పరిశీలించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. తేమ శాతం యంత్రాలు,ప్యాడీ క్లీనర్, వెయింగ్ యంత్రాలు కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని, యంత్రాలలో ఉన్న మరమ్మత్తులను వెంటనే సరి చేయాలని అన్నారు. యాసంగి



ధాన్యం కొనుగోలు కోసం 1.1 కోట్ల గన్ని సంచులు అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. మిల్లర్ల నుంచి 30 లక్షల గన్ని సంచులు సేకరణ చేయాలని అన్నారు. రాష్ట్రం నుంచి కొత్త గన్ని సంచుల స్టాక్ సకాలంలో జిల్లాకు చేరుకునేలా సమన్వయం చేసుకోవాలని అన్నారు. గన్ని సంచుల ఇబ్బంది జిల్లాలో రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. మన దగ్గర లక్ష మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం స్టోర్ చేసుకునేందుకు స్పెస్ ఉందని,మరో 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం స్టోర్ చేసుకునేందుకు స్పెస్ గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. నాణ్యమైన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని, ఎటువంటి ఒత్తిడులకు గురి కావద్దని అన్నారు. రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీ లను సకాలంలో సమర్పించాలని కలెక్టర్ సూచించారు. బ్యాంకు గ్యారంటీ అందిస్తే సంబంధిత మిల్లులకు ముందస్తుగా ధాన్యం కేటాయింపు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని,జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్,జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్,జిల్లా సహకార అధికారి శ్రీ మాల,జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన ధరల కోసం సరికొత్త ఈ-నామ్

### ఈ-నామ్ 2.0 అమలుకు రైతులు సహకరించాలి -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి,మార్చి 23:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

ఈ-నావ్ 2.0 అమలుకు రైతులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఈ-నామ్ 2.0 అమలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతులకు పారదర్శకమైన పోటీ ధరలు అందించడానికి ఈ-నామ్ వ్యవస్థ అమలు చేస్తున్నామని,పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ లో కూడా ఈ-నామ్ ప్లాట్ఫారం ద్వారా వివిధ వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు అమ్మకాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రస్తుతం ఈ-నామ్ 1.0 నుంచి 2.0 కి మార్పిడి జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ-నామ్ 2.0 అమలు తప్పనిసరి అని,ఈ కొత్త వ్యవస్థ ద్వారా రైతులకు మరింత పారదర్శకంగా మెరుగైన పోటీ ధరలు లభిస్తాయని అన్నారు. రైతులు తమ పంటను మార్కెట్ యార్డుకు తీసుకురావడానికి ముందు తమ పూర్తి వివరాలు నమోదు చేసుకోవడం ద్వారా ఎల్.ఓ.టి ఐడి పొందాలని సూచించారు. అలాగే కమిషన్ ఏజెంట్,ట్రేడర్లు కూడా ఈ-నామ్ 2.0 మార్పిడి సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి,మార్కెట్ కమిటీ సిబ్బంది,ట్రేడర్లు,కమిషన్ ఏజెంట్లు సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.


## పేకాట స్థావరం పై పోలీసుల దాడి.. నగదు, నాలుగు సెల్ ఫోన్ల స్వాధీనం..

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మార్చి 23 (ప్రజా కలం) పేకాట స్థావరాలపై జగిత్యాల సీసీఎస్, కోరుట్ల పోలీసులు దాడుల నిర్వహించి నగదు, సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం. కోరుట్ల మండలంలోని మాదాపూర్ శివారు ప్రాంతంలో పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు ప్రత్యేక బృందాలతో దాడులు నిర్వహించి. పేకాట ఆడుతున్న కోరుట్ల కు చెందిన పేరాల శరత్ బాబు, అబ్దుల్ రెహమాన్, సిరికొండకు చెందిన నాంపల్లి శ్రీధర్, కోరుట్ల కు చెందిన గాంధారి శ్రీనివాస్ నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని 98 వేల రెండు వందల రూపాయలు నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.



## అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం





గొల్లపల్లి మార్చి 23 ప్రజా కలం ప్రతినిధి గొల్లపల్లి మండలంలోని వేణుగుమట్ల బొంకూర్ ఇరు గ్రామాల శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలలో భాగంగా సోమవారం స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయ అర్చకులు జగన్నాథం రవీందర్ ఆధ్వర్యంలో ఉదయం శ్రీ వెంకటేశ్వర స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి వేద మంత్రోచ్ఛారణ మధ్య ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తుల విగ్రహాలకు మేళా తాళాల మధ్య ఆలయ అర్చకులు కళ్యాణం జరిపించారు. స్వామి వారి కళ్యాణాన్ని తిలకించడానికి స్థానికి గ్రామ ప్రజలు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనగా చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు పాల్గొని స్వామి వారినీ దర్శించుకుని కొబ్బరి కాయలు కొట్టి తమ మొక్కులు చెల్లించుకొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాంగోపాల్ రెడ్డి,ఎల్లాల రాజేశ్వర్ రెడ్డి, సర్పంచులు నక్క స్రవంతి జమలాకర్, ముల్కాల శిరీష శ్రీనివాస్ ఉప సర్పంచ్ లు అవునూరి శ్రీధర్ గొల్లపెల్లి స్వామి గౌడ్, నేరెళ్ళ దేవేందర్ గౌడ్, మాదాసు గంగారం, మనోహర్ రావు ,బొడ్డు రాజేశ్వర్ రావు లింగారెడ్డి, సంతోష్ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

### బాలుడు ఆడుకుంటూ మెట్ల కింది ఎర్త్ వైర్ కు తగిలి

## ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో మృతి

### - తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ ఎం ప్రవీణ్ కుమార్

ఎండపల్లి, ధర్మారం మార్చి 23 : ( ప్రజా కలం ప్రతినిధి )

ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండలం కటికెనపల్లి గ్రామానికి చెందిన బొజ్జ సంపత్ యొక్క కొడుకు అయినా బొజ్జ అభిరాం వయస్సు 6 సంవత్సరాల అను బాలుడు ఒకటవ తరగతి చదువు చున్నాడు తన అమ్మమ్మ ఇంటికి వెళ్లి అన్నం తిని ఆ పక్క ఇల్లు అయినా బల్ల కుమార్ ఇంటి వద్ద ఆడుకుంటూ ఉండగా అతని బిల్డింగ్ మెట్ల కింద గల ఎర్త్ వైర్ కు ప్రమాదవశాత్తు అతని కుడి చేయి తగలగా కరెంట్ షాక్ తగిలి చనిపోయినాడు. అని అతని తండ్రి అయినా సంపత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ధర్మారం ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ తెలిపారు.



## బస్సు పునరుద్ధరించాలి



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మార్చి 23 (ప్రజా కలం) మెట్ పల్లి నుండి చింతకుంట వరకు ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని సోమవారం పలు గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు మెట్ పల్లి డిపో మేనేజర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. గతంలో ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉండేదని, రోడ్డు బాగు లేనందున రద్దు చేశారని తెలిపారు. ప్రస్తుతానికి రోడ్డు మరమ్మతులు చేపట్టామని,యధావిధిగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోనరావుపేట గ్రామ సర్పంచ్ మారు గంగారెడ్డి, రామారావు పల్లె సర్పంచ్, రంభక్క రాజు కూమార్, ఏనుగు సతీశ్, రాజారాం, ఎడ్ల గంగాధర్ తదితరులు ఉన్నారు.

### పైడిమడుగు పి ఏ సి ఎస్ సంఘానికి

## జిల్లా కలెక్టర్ అభినందనలు

జగిత్యాల ప్రతినిధి మార్చి 23 (ప్రజాకలం) జగిత్యాల: జాతీయ స్థాయిలో మూడో స్థానంలో ఉత్తమ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంగా అవార్డు పొందిన జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం పైడిమడుగు సహకార సంఘాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పైడిమడుగు పాక్స్ సంఘం ఆధ్వర్యంలో రైతులకు మరిన్ని సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్, పైడి మడుగు సంఘం పర్సన్ ఇన్ ఛార్జ్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ అసద్, కార్యదర్శి రాజేందర్, శ్యామ్ సుందర్, అనిల్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



# కదిలిన గొంగడి...గర్జించిన కాపరి

## - మార్కెట్ స్థలాల రక్షణకై గొర్రెల కాపరుల వినూత్న నిరసన
## - సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు విన్నపం





పెద్దపల్లి,మార్చి 23:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

జిల్లాలోని గొర్రెల కాపరుల హక్కులు,ఆత్మగౌరవం మరియు మార్కెట్ స్థలాల రక్షణను కాంక్షిస్తూ సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట గొర్రెల కాపరులు భారీ ధర్నా నిర్వహించారు.గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ వినూత్న నిరసనలో జిల్లాలోని వివిధ మండలాల నుండి తరలివచ్చిన కాపరులు తమ సంప్రదాయ గొంగడి ధరించి నిరసన తెలిపారు.అనంతరం తమ న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు.ఈ సందర్భంగా గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలారపు పర్వతాలు యాదవ్,జిల్లా అధ్యక్షులు సలేంద్ర రాములు యాదవ్,ప్రధాన కార్యదర్శి మేకల నరసయ్య యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో గొర్రెల మార్కెట్ల రక్షణ కోసం ప్రభుత్వం తక్షణమే హద్దులు నిర్ణయించి,అవసరమైన నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.జిల్లాలోని ముత్తారం,కాల్వ శ్రీరాంపూర్,సుల్తానాబాద్,ఎలిగేడు,ధర్మారం మండలాలకు సంబంధించిన గొర్రెలు,మేకల మార్కెట్ యార్డ్ స్థలాల కేటాయింపులపై ప్రభుత్వ ఉత్తర్వుల ప్రతులను అందించాలని కోరారు.ముఖ్యంగా అంతర్గాం మండలం కుందనపల్లి మార్కెట్ అభివృద్ధి కోసం కలెక్టర్ ఖాతాలో ఉన్న సుమారు రూ.4.5 లక్షల నిధులను వెంటనే విడుదల చేసి,అక్కడ విద్యుత్,సాగునీరు మరియు రాంప్ వంటి కనీస వసతులు కల్పించాలని కోరారు. మేకల మార్కెట్ యార్డ్ స్థలంలో ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించి ఫెన్సింగ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.గొర్రెల యూనిట్ల పంపిణీలో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులపై వారు మండిపడుతూ డీటీసీపీ అనుమతి నిబంధన కారణంగా లబ్ధిదారులు ఆరు నెలల పాటు వేచి చూడాల్సి వస్తోందని,ఆ నిబంధనను వెంటనే రద్దు చేయాలని విన్నవించారు.గొర్రెల కాపరులకు సంబంధించిన ఎన్ఎల్ఎం పథకం సబ్సిడీలను వెంటనే విడుదల చేయాలని కోరారు.అదేవిధంగా జిల్లాలో పశువైద్యుల మరియు సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, తక్షణమే కొత్త సబ్ సెంటర్లను ఏర్పాటు చేసి గొర్రెలకు,మేకలకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.తమ విజ్ఞప్తులను సానుకూలంగా పరిశీలించి గొర్రెల కాపరుల జీవనోపాధిని కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాత రాజు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల్ నరసయ్య యాదవ్,పెద్దపల్లి మండల అధ్యక్షులు దాడి చంద్రమౌళి యాదవ్,జూలపల్లి మండల అధ్యక్షుడు వేల్పుల రామ్మూర్తి యాదవ్,యాదవ సంఘం సుల్తానాబాద్ మండల అధ్యక్షులు తాత సదానందం,అంతర్గాం మండల అధ్యక్షులు తమ్మిన వేణి కొమరయ్య,అట్ల లక్ష్మయ్య,కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ ప్రతినిధి నూనేటి సంపత్ యాదవ్,ఆవుల లత,రామగిరి మండల అధ్యక్షుడు రాములు యాదవ్,ఎలుక కొమురయ్య యాదవ్,బత్తిని లక్ష్మణ్ యాదవ్,ఆసరి రాయమల్లు యాదవ్,సింగారపు రవికుమార్ యాదవ్,సనేంద్ర కొమురయ్య యాదవ్,పర్స సమయ్య యాదవ్,అట్లా సాగర్,ఆవుల సంతు,కొమ్మ ఐలయ్య, మల్లెత్తుల కనకయ్య,గోపు చంద్రయ్య,నాగరాజు,మంద స్వామి,పోల్రాజ్,సలేంద్ర కొమురయ్య,నక్క కొమురయ్య,ఒగ్గు కళాకారుడు నర్ర సతీష్ తన బృందం తోపాటు అధిక సంఖ్యలో గొల్ల కురుమలు గొర్రెల కాపర్లు పాల్గొన్నారు.

# పీపుల్స్ యువసేన ఆధ్వర్యంలో షహీద్ దివాస్ సందర్భంగా అమరవీరులకు నివాళులు

## - ధర్మారం మండల కేంద్రం లో భగత్ సింగ్, శివరాం రాజ్ గురు సుఖ్ దేవ్ థాపర్ ల వర్ధంతి



ఎండపల్లి, ధర్మారం 23 : ( ప్రజా కలం ప్రతినిధి )

ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండల కేంద్రం లో పీపుల్స్ యువసేన 892/2025 సర్వ్ టు సొసైటీ ఆధ్వర్యం లో స్థానిక ధర్మారం మండల కేంద్రం లో గల అంబేద్కర్ కూడలి వద్ద దేశ స్వతంత్రం కోసం నిస్వార్థ త్యాగ ధనుల భగత్ సింగ్, రాజ్ గురు, సుక్ దేవ్ ల షహీద్ దివాస్ అమర వీరుల దినోత్సవం సందర్భంగా అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించటం జరిగింది. పీపుల్స్ యువసేన అధ్యక్షులు భగత్ సింగ్ సంజీవ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర చరిత్ర లో ప్రజలను యువత అందరిని ఏకం చేసి అభ్యర్థనల తో కాదు దేశం మొత్తం బ్రిటిష్ సామ్రాజ్యానికి ఎదురు తిరిగి విప్లవ తిరుగు బాటు ద్వారానే స్వాతంత్రం వస్తుంది అని చెప్పి స్వతంత్ర సాధన లో తమకంటూ ప్రత్యేక స్థానాన్ని సాధించుకున్న గొప్ప వీరులు భగత్ సింగ్, శివ రాం హరి రాజ్ గురు సుఖదేవ్ థాపర్ పుట్టిన నెల కోసం, పెరిగిన దేశం కోసం, నమ్ముకున్న ప్రజల స్వతంత్ర ఆకాంక్ష కోసం తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యాగం చేసిన మన వీరులని స్మరించు కుంటూ ఈ నాటి యువత అందరూ వారి త్యాగాల ను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశ యాలకు అడుగులు వేయలిసిన అవసరం ఉంది అని ప్రజా సామాజిక శ్రేయస్సు కొరకు యువత పాటుపడాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా కొవ్వొత్తుల తో నివాళులు నివాళులు, దేశ భక్తి నినాదాలు ప్రజలందరినీ ఐకమత్య చేసే ఉద్వేగభరితానికి, దేశ భక్తి కి చిహ్నంగా నిలిచాయి.ఈ కార్య క్రమం లో పీపుల్స్ యువసేన అధ్యక్షులు మేకల సంజీవ రావు, ఉపాధ్యక్షులు తిరుపతి, జాయింట్ సెక్రటరీ లక్ష్మణ్, ధర్మారం మండల ప్రజా శ్రేయస్సు కోరే సామాజిక బాధ్యత పౌరులు, వర్తక వాణిజ్య ప్రముకులు, విద్యా శాఖ, పోలీసు శాఖ ప్రముకులు, దేశ భక్తులు, పీపుల్స్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్బా..? ప్రయివేటు క్లబ్బా..?

## అక్రమ వసూళ్లు.. లెక్కలపై అనుమానాలు - తాళాలు కొద్దిమందికే.. ఇతర జర్నలిస్టులకు ప్రవేశం నిరాకరణ
## - కలెక్టర్ తక్షణ విచారణ చేయాలి - టిడబ్ల్యూజెఎఫ్ (హెచ్-2843) డిమాండ్



ఖమ్మం, మార్చి 23: (ప్రజా కలం న్యూస్)

ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో జరుగుతున్న వ్యవహారాలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. జర్నలిస్టుల ఉమ్మడి వేదికగా ఉండాల్సిన ప్రెస్ క్లబ్‌ను కొందరు వ్యక్తులు తమ ఆధీనంలోకి తీసుకుని 'ప్రైవేట్ క్లబ్'లా నడుపుతున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్-2843) జిల్లా కమిటీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు టి. సంతోష్ చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణలు లోకల్ బాడీస్ కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. సభ్యత్వాల పేరుతో రూ. 1000 నుంచి రూ.3000 వరకు ఎటు వంటి నిబంధనలు, రశీదులు లేకుండా అక్రమంగా వసూళ్లు చేస్తున్నారని నేతలు ఆరోపించారు. ఈ నిధులపై ఎటువంటి లెక్కలు, ఖాతాలు వెల్లడించకపోవడం అనుమానాస్పదమని పేర్కొన్నారు. ఇప్పటి వరకు క్లబ్ నిధులపై ఆడిట్ నిర్వహించలేదని, లెక్కలు అడిగితే బెదిరింపులకు దిగుతున్నారని విమర్శిం చారు. ప్రెస్ క్లబ్ తాళాలు కూడా కొద్దిమంది వ్యక్తుల వద్దే ఉండటం, ఇతర జర్నలిస్టులకు ప్రవేశం నిరాకరించడం, వాట్సాప్ గ్రూపుల్లో ఇతర యూనియన్ ప్రతినిధులకు అడ్మిన్ హక్కులు ఇవ్వ కుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని టిడబ్ల్యూజెఎఫ్ నేతలు తెలిపారు. ఇటీవలి కాలంలో జర్నలిస్టు లను అడ్డుకోవడం, బెదిరించడం వంటి ఘటనలు చోటుచేసుకోవడం ప్రెస్ స్వేచ్ఛపై నేరుగా దాడి అని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ తక్షణం జోక్యం చేసుకుని ప్రెస్ క్లబ్‌లో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపిం చాలని, అక్రమ వసూళ్లపై ఆడిట్ నిర్వ హించి లెక్కలు బహిర్గతం చేయాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ సమాన హక్కులు కల్పించాలని టిడబ్ల్యూజెఫ్ (హెచ్-2843) నేతలు డిమాండ్ చేశారు. లేకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశా ధికారి అర్వపల్లి నగేష్, నగర అధ్యక్షులు గెంటేల కుమార్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, నాగకృష్ణ, శ్రీధర్, వెలిగొండ వెంకట్, రవి, మొగిలి నాగేశ్వర రావు, ఎం.ఎస్. చిన్ని, మామిడాల వీరబాబు, తానంగి భిక్షం, పాగ యోనా, తిరుపతి కొండలరావు, పి.శ్రీను, , నీరుడు రాంబాబు, చవల భాగ్యరాజు, తదితరులు పాల్గొన్నారు.

### మహనీయుల విగ్రహ ఆవిష్కరణ సభను

# జయప్రదం చేయండి

## - ఈనెల 29 న అంబేద్కర్ పూలె విగ్రహావిష్కరణ - ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ



నందిగామ మార్చ్ 23(ప్రజా కలం):ప్రతినిధి

నందిగామ మండలకేంద్రంలో MRPS నందిగామ మండల అధ్యక్షులు చెన్నగళ్ళ అశోక్ ఆధ్వర్యంలో ఎం ర్ పి ఎస్ ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రంగా రెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నర్సింహా మాదిగ హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 29 న పార్వతపూర్ లో జరిగే మహనీయుల విగ్రహా ఆవిష్కరణ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమనికి ప్రజా శ్రామిక వాదులు మేధావులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలి అని ఆయన పిలుపునిచ్చారు. అదేవిదంగా ఈ నెల 29 న పార్వతపూర్ గ్రామంలో జరిగే మహనీయుల విగ్రహాల ఆవిష్కరణను నందిగామ మండలం లో ని మహాత్మ జ్యోతి రావు పూలె మరియు అంబేద్కర్ వాదులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చెయ్యాలి అని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా గౌరవ శ్రీ పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ గారు హాజరవుతున్నారు విశిష్ట అతిథిగా గౌరవ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు హాజరవుతున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్పీఎస్ నందిగామ మండల నాయకులు శ్రవణ్ కుమార్ సంగిగూడ విలేజ్ నాయకులు బుగ్గ రాములు రంగాపూర్ విలేజ్ నాయకులు కార్మూర్ సాయి జంగారి రమేష్ వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు..

### బాసర ట్రిపుల్ ఐటీలో తాజా పరిస్థితిపై

# మంత్రి జూపల్లి సమీక్ష



నిర్మల్ మార్చి 23 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) బాసర ట్రిపుల్ ఐటీ (ఆర్జీయూకేటీ)లో నెలకొన్న పరిస్థితులు, విద్యార్థుల నిరసనలు, తదనంతరం సెలవులు ప్రకటించడం, తదితర అంశాలపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం హైదరాబాద్‌లో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. క్యాంపస్‌లో ప్రస్తుత స్థితిగతులను, విద్యార్థుల ఆందోళనల వెనుక ఉన్న కారణాలను బాసర ట్రిపుల్ ఐటీ వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్, ఓఎస్డీ మురళీ దర్శన్ మంత్రికి వివరించారు. క్యాంపస్‌లో విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో శాంతిభద్రతల దృష్ట్యా, ముందస్తు జాగ్రత్తగా సెలవులు ప్రకటించాల్సి వచ్చిందని వీసీ గోవర్ధన్ మంత్రికి తెలిపారు. విద్యార్థుల ప్రధాన డిమాండ్లు, సెలవుల ప్రకటనకు దారితీసిన పరిణామాలను ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. విద్యార్థులు ఎంతో ప్రతిభావంతులని, కేవలం ఆవేశంతో ఆందోళనలు చేస్తూ తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని హితవు పలికారు. సమస్యలు ఏవైనా ఉంటే చర్చల ద్వారా పరిష్కరించు కోవాలని, విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. క్యాంపస్‌లో మౌలిక వసతులు, విద్యా ప్రమాణాల మెరుగుదల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన అధికారులకు తేల్చి చెప్పారు. త్వరలోనే క్యాంపస్‌లో సాధారణ పరిస్థితులు నెలకొనేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని వీసీని మంత్రి ఆదేశించారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత ట్రిపుల్ ఐటిని సందర్శించి, విద్యార్థులతో చర్చిస్తానని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

# గాంధీ భవన్‌లో అభిమానుల సందడి

## - తెలంగాణ రాష్ట్ర ఓబీసీ సేల్ చైర్మన్ కార్పొరేషన్ చైర్మన్ బాధ్యతలు చేపట్టిన ఎమ్మెల్యే వీర్లపల్లి శెంకర్
## - ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ
## - ప్రమాణస్వీకార అనంతరం ఘనంగా సన్మానించిన సర్పంచ్ కృష్ణ

నందిగామ మార్చ్ 23 (ప్రజా కలం):ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర రాజధానిలోని గాంధీ భవన్‌లో సోమవారం కోలాహలం నెలకొంది. షాద్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు వీర్లపల్లి శెంకర్ రాష్ట్ర ఓబీసీ సెల్ చైర్మన్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన శుభాసందర్భంగా నియోజకవర్గ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఇందులో భాగంగా నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ ఎమ్మెల్యేను కలిసి అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ కొమ్ము కృష్ణ ఎమ్మెల్యే శంకర్ గారినిశాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీసీ వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే వీర్లపల్లి శంకర్ గారికి ఈ పదవి దక్కడం హర్షణీయమన్నారు. "శంకరన్న నాయకత్వంలో షాద్‌నగర్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోంది. ఇప్పుడు రాష్ట్రస్థాయిలో బీసీల సంక్షేమం కోసం ఆయన మరిన్ని సేవలు అందిస్తారని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు.అభినందనలు తెలిపిన సర్పంచ్ కొమ్ము కృష్ణ గారికి మరియు ఇతర నాయకులకు ఎమ్మెల్యే శంకర్ కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో షాద్‌నగర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి నిరుపేదకు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# జాబ్ క్యాలెండర్ కాదు - మాయ క్యాలెండర్

## - ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దులపల్లి ప్రభాకర్

కడప : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినది జాబ్ క్యాలెండర్ కాదని యువతను మోసగించే మాయ క్యాలెండర్ అని ఏఐవైఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు పెద్దుల్లపల్లి ప్రభాకర్ విమర్శించారు. ఆయన మాట్లాడుతూ......... యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ప్రతి జనవరి కి జాబ్ క్యాలెండర్ ప్రకటించి లక్షల ఉద్యోగాలు యువతకు ఇస్తామని నమ్మబలికి రెండు సంవత్సరాలుగా మోసం చేశారని అన్నారు. రాష్ట్ర యువతను ఊరించి ఊరించి ఉగాది పండుగకు పదివేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేస్తామని అది కూడా సంవత్సర కాలం అంతా చేయడం అంటే హాస్యాస్పదంగా ఉందని అన్నారు. నిరుద్యోగ భృతి వంటి కీలక అంశాలను విస్మరించడం వల్ల యువతలో ప్రభుత్వంపై నమ్మకం సడలిందని ఆరోపించారు. ఎన్నికలకు ముందు నిరుద్యోగ భృతి అమలు చేస్తామని, ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఈ అంశంపై స్పష్టమైన వైఖరీ అవలించకపోవడం, తీరా 10,000 ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేస్తామని ఒక మాయ క్యాలెండర్ ప్రభుత్వం విడుదల చేయడంతో యువతలో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. లక్షలాది మంది నిరుద్యోగులు మెగా జాబ్ క్యాలెండర్ కోసం ఎదురు చూస్తుంటే వారి ఆశలను నీరుగారిచే విధంగా ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ఉన్నదని అన్నారు. రాష్ట్ర యువతకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఎన్నో ఆకాంక్షల తో ఎదురుచూస్తున్న యువతకు నిరాశే మిగిలిందన్నారు. ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు యువత సిద్ధమని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పిందని, ఇక రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెప్పేందు నిరుద్యోగ యువత సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇది ముమ్మాటికి భావితరాలను వెనెక్కి నెట్టుతున్న ప్రభుత్వమని స్పష్టం చేశారు. నిరుద్యోగ సంఖ్య రోజురోజుకు పెరిగి బారమైతున్న సంగతి రాష్ట్ర ప్రభుత్వానికి ఎందుకు అర్థం కావడం లేదని ప్రశ్నించారు. సరైన సమయంలో ఉద్యోగాలు ఇవ్వని కారణంగానే రాష్ట్రంలో నిరుద్యోగుల సంఖ్య అధిక సంఖ్యలో పెరుగుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం విద్యా రంగం పైన చిన్న చూపు చూస్తోందన్నారు. విద్యాలయాలలో కనీస సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం కాకుండా నిజాలు చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల ఆదాయల క్షీణత వంటి తీవ్రమైన సమస్యలను పరిష్కరించకుండా కార్పొరేట్ వ్యవస్థకు అనుకూలంగా ఇంతకు ముందు ప్రకటించిన రాష్ట్ర బడ్జెట్ కూడా ఉన్నదని విమర్శించారు. యువతను నిర్లక్ష్యం చేస్తూ దేశ భవిష్యత్తును నిర్మించలేరన్నారు. ప్రజా వ్యతిరేక బడ్జెట్ కు యువత నిరుద్యోగభృతి, విద్య హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని , రానున్న రోజుల్లో యువత హక్కుల కోసం ఏఐవైఎఫ్ పోరాటానికి సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు రామకృష్ణ, మునిరత్నం పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాల ప్రచార రథాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ మార్చి23 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలకు సంబంధించి జిల్లాలోని రైతులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటుచేసిన ప్రచార వాహనాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో జెండా ఊపడం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులందరూ తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించేలా ఈ ప్రచార రథం ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని వివరించారు. జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా, రైతులు విధిగా తమ పశు వులకు టీకాలను వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, పశువైద్య అధికారి బాలిగ్ అహ్మద్, వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అనాధ శవానికి అంతిమ సమస్కారాలు

**- పదకొండవ వార్డ్ సభ్యుడు కొనుముల కిట్టు**
**- సమాజ సేవలో ముందుటున్న నందిగామ వార్డు మెంబర్ కిట్టు**

నందిగామ మార్చ్ 23 (ప్రజా కలం):ప్రతినిధి



నందిగామ మండలకేంద్రంలోని అయ్యప్ప స్వామి టెంపుల్ పరిధిలో గుర్తుతెలియని అనాధ శవాన్ని చూసి మనసు చెలించిన పదకొండవ వార్డు సభ్యుడు కొనుముల కిట్టు ఆ పార్థివాదేహానికి తన సొంత ఖర్చుతో దహనసంస్కారాలు చేసి మనిషన్న వాడు మాయమోపోతున్నాడు అనేది తప్పు మానవత్వం ఇంకా మిగేలే ఉంది అని నిరూపించాడు. వార్డు సభ్యుడు కిట్టు చేసినపనికి నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ మరియు అయ్యప్ప టెంపుల్ కాలానివాసులు హర్షం వ్యతం చేశారు.

## కొరకొప్పుల యశోద దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న నివాళులు అర్పించిన డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్



మధిర మర్చి 23(ప్రజా కలం న్యూస్ )

పంద్రేగుపల్లి గ్రామం లో కుమారులు కొరకప్పుల రాంబాబు శిరీష అల్లుడు కూతురు బొడ్డు గురవయ్య నాగేంద్ర కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ దళితరత్న తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టీఎంహెచ్డీ రాష్ట్ర అధ్యక్షులు, ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం పంద్రేగుపల్లి గ్రామంలో ఈమధ్య అనారోగ్యంతో మృతి చెందిన కొరకొప్పుల యశోద దశదిన కర్మలకు హాజ అయి వారి చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించిన డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో టీఎంహెచ్డీ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు గురవయ్య పడిశాల వెంకన్న కనకారావు చంద్రయ్య రవి వీరస్వామి జానీ మియా, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రాకేష్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

**- మృతిని తల్లికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి**

మార్చి 23 ప్రజాకలం ప్రతినిది: (కాజిపేట్)

ఫాతిమా ఐటిఐ ప్రైవేట్ లెక్చలేర్ అండ్ టెక్నీషియన్ పర్రె పాటి రాకేష్ అంతిమయాత్ర ఘనంగా సోమవారం సిద్ధార్థ నగర్ లో జరిగింది, కాజీపేట మండలం



సిద్ధార్థ నగర్ కు చెందిన పర్రెపాటి రాకేష్ ఆదివారం తెల్లవారుజామున ఆత్మకూరు మండలం కటాక్షపురం చెరువు వద్ద రోడ్డుప్రమాదంలో మరణించిన రాకేష్ ఫాతిమా ఐటిఐ కాలేజీ లో గత 8 సంవత్సరాల నుండి పనిచేస్తున్నాడు విద్యార్థుల పట్ల రాకేష్ సోదర భావంగా ఆప్యాయతగా మిలిగేవాడు రాకేష్ మరణ వార్త విన్న ఐటిఐ సిబ్బంది క్యాథలిక్ సిస్టర్స్ ఐటిఐ విద్యార్థులు అంతిమ చివరి యాత్ర వరకు పాల్గొని కన్నీటి పర్యంతమయ్యారు..రాకేష్ తండ్రి ఇటివలే మరణించాడు తండ్రి మరణాంతరం తర్వాత ఇంటికి ఒక్కగాను ఒక్క కొడుకు లేకపోవడంతో తల్లి పరపాటి వినోద శోకసముద్రంలో మునిగిపోయింది, ఆమె యొక్క కన్నీటి పర్యంతం పలువురిని దుఃఖ సముద్రంలో ముంచేసింది. కొడుకు మరణ వార్త వినిన వెంటనే సృహలోకి కోల్పోయింది,దిక్కులేని స్థితిలో నన్ను ఒంటరిగా చేసి పోయావా కొడకా..అని ఆమె ఆమె కన్నీటితో వీడ్కోలు పరికింది. ఆయన శివయాత్రలో విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది గ్రామ ప్రజలు, స్నేహితులు బంధుమిత్రులు అంతిమ,చివరి యాత్ర వరకు కన్నీటి పర్యంతమయ్యారు.

రాకేష్ తల్లికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి

వినోద కు ఇందిరమ్మ ఇల్లు మరియు ఆర్థిక సహాయం అందించాలని ఐటిఐ ప్రిన్సిపాల్ ఫాదర్ ప్రేంసాగర్ కు,స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి,సిద్ధార్థ నగర్ బాబు కేంపు, సామాజిక సేవ నాయకులు,కుమ్మరిగూడెం మాజీ సర్పంచ్ మల్లమారి రమేష్,కుమ్మరి, సంపత్,మల్లమారి లింగమూర్తి,కుమ్మరి సాంబయ్య,వివిధ సంఘాల పెద్దలు కోరుతున్నాను.

# అక్షరం కదిలించింది.. పొంగులేటి స్పందించారు!

**- పత్రికా కథనానికి మంత్రి మెరుపు స్పందన..**
**- దివ్యాంగ బాలుడి కుటుంబానికి 'డబుల్ బెడ్ రూమ్' ఇల్లు మంజూరు**
**- గంటల వ్యవధిలోనే పట్టా అందజేత..**

ఖమ్మం మర్చి 23(ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం సోమవారం నిజమైన ప్రజా నాయకుడు అంటే ప్రజల కష్టాలను చూసి కరగడమే కాదు.. ఆ కష్టాన్ని తీర్చడంలో మెరుపు వేగం ప్రదర్శించాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరోసారి నిరూపించారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలానికి చెందిన ఓ నిరుపేద దివ్యాంగ బాలుడి కుటుంబం అద్దె ఇల్లు దొరకక పడుతున్న నరకయాతనపై ఓ పత్రికలో ప్రచురితమైన కథనం మంత్రిని తీవ్రంగా కలచివేసింది. వార్త చూసిన నిమిషాల వ్యవధిలోనే ఆయన యంత్రాంగాన్ని పరుగులు తీయించి, ఆ కుటుంబానికి 'అభయహస్తం' అందించారు.

**అజయ్ దీనస్థితిపై చలించిన 'ప్రజాపక్షపాతి'..**

మెదడు ఎదుగుదల లేక 18 ఏళ్లుగా మంచానికే పరిమితమైన కుమారుడు అజయ్‌ను సాకుతున్న రాయల రమేష్, సులోచన దంపతుల దీనస్థితిని వార్త కథనం ద్వారా తెలుసుకున్న మంత్రి పొంగులేటి... నిబంధనల సాకులు చెప్పి ఆ తల్లిదండ్రుల కన్నీటిని నిర్లక్ష్యం చేయొద్దు.. మానవత్వంతో ఆలోచించి వారికి వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయండని జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

**మెరుపు వేగంతో 'పట్టా' మంజూరు..**

సాధారణంగా ప్రభుత్వ ఫైళ్లు కదిలేందుకు పట్టే కాలాన్ని పక్కనపెట్టి, మంత్రి పొంగులేటి తనదైన శైలిలో 'మెరుపు వేగంతో' నిర్ణయం తీసుకున్నారు. మంత్రి స్వయంగా పర్యవేక్షించడంతో రెవెన్యూ అధికారులు యుద్ధప్రాతిపదికన



కదిలారు. మంత్రి ఆదేశించిన కొద్ది గంటల్లోనే అన్ని రకాల విచారణలు పూర్తి చేసి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేస్తూ పట్టాను సిద్ధం చేశారు. స్థానిక అధికారులు స్వయంగా అజయ్ దంపతుల చేతికి మంజూరు పత్రాన్ని (పట్టా) అందజేశారు.

**ఏళ్ల వ్యధకు ముగింపు..**

"లోకం మమ్మల్ని చూసి తలుపులు మూసుకున్నా, మా పొంగులేటి అన్న మా కోసం ఇంటి తలుపులు తెరిచారు'' అని అజయ్ తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమవుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఏళ్ల తరబడి అందని గూడు, మంత్రి పొంగులేటి చేసిన ఒక్క ఫోన్ కాల్‌తో గంటల వ్యవధిలోనే సాకారం కావడం గమనార్హం. సమస్య ఏదైనా, అది తన దృష్టికి వస్తే పరిష్కారం అయ్యే వరకు నిద్రపోని మంత్రి పొంగులేటి 'ప్రజాపక్షపాత' వైఖరిపై జిల్లా వ్యాప్తంగా సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# తెలంగాణలో నవోదయ విద్యాలయాల విస్తరణ పరిస్థితి ఏంటి?

**- పెద్దపల్లి, మంచిర్యాలపై కేంద్రాన్ని ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి.**

ఖమ్మం మర్చి 23(ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం దేశంలోని ప్రతి జిల్లాకు జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయాలనే లక్ష్యాన్ని కేంద్రం ప్రకటించినప్పటికీ, తెలంగాణలో ఆ లక్ష్యం ఇంకా పూర్తిగా అమలు కాలేదని, కొత్త జిల్లాల్లో నవోదయాల ఏర్పాటు ఎందుకు జరగడం లేదని, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో ప్రతిపాదనలు ఉన్నాయా? ఉంటే అవి ఏ దశలో ఉన్నాయో వివరించాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో సోమవారం ప్రశ్నించారు. దీనికి కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌధరి సమాధానం ఇస్తూ దేశవ్యాప్తంగా నవోదయాల ప్రస్తుత పరిస్థితిని వివరించారు.

**తెలంగాణలో పరిమిత విస్తరణ**

దేశంలో 689 జవహర్ విద్యాలయాలు ఉండగా..తెలంగాణలో మాత్రం ఈ పథకం విస్తరణ పూర్తి కాలేదు. రాష్ట్రంలో 16 నవోదయ విద్యాలయాలు మాత్రమే మంజూరై, వాటిలో 15 ప్రస్తుతం పనిచేస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం, నాగర్‌కర్నూల్, ఖమ్మం, కరీంనగర్, కామారెడ్డి, నిజామాబాద్, వరంగల్, మహబూబ్‌నగర్, సిద్దిపేట తదితర జిల్లాల్లో ఇవి కొనసాగుతున్నాయి. అయినప్పటికీ మరికొన్ని జిల్లాలు ఇంకా ఈ అవకాశానికి దూరంగా ఉన్నాయి.



కొత్త నవోదయాల మంజూరుపై కేంద్ర మంత్రి స్పష్టత ఇస్తూ.. రాష్ట్ర ప్రభుత్వాలు భూమి ఉచితంగా కేటాయించడం, తాత్కాలిక భవనాలు ఏర్పాటు చేయడం, మౌలిక వసతులు కల్పించడం వంటి షరతులు నెరవేరితేనే కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రతిపాదనలు కూడా ఈ ప్రమాణాలపైనే ఆధారపడి ఉన్నాయని వివరించారు.

# సిపిఎం పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన హలవత్ బిక్షం

**- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు**





పాలేరు మర్చి 23(ప్రజా కలం న్యూస్ )

పేద ప్రజల కష్టసుఖాలలో పాలు పంచుకోవడంతో పాటు ఈ ప్రాంతంలో సిపిఎం పార్టీ ఎదుగుదల కోసం ఎంతో కృషి చేసిన హలవత్ బిక్షం నాయక్ మృతి చెందటం సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం జిల్లా పార్టీ కార్యదర్శి నున్న నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మండలంలోని కోక్ర తండా గ్రామంలో కళావత్ బిక్షం నాయక్ సంస్కరణ సభ జరిగింది .ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ.. హళవత్ బిక్షం నాయక్ ఈ ప్రాంతంలో సిపిఎం పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని ఈ ప్రాంతంలో దొరల వ్యతిరేకంగా పోరాడి పార్టీని నిలబెట్టిన గొప్ప వ్యక్తిని గుర్తు చేశారు. ఈయనతో పాటు కుటుంబ సభ్యులు ఇద్దరు కుమారులు హలవత్ చాంప్లా నాయక్,హళవత్ నాగేశ్వరరావు, ఇప్పటికి సిపిఎం పార్టీలోనే కొనసాగుతున్నారని గుర్తు చేశారు. కమ్యూనిస్టు పార్టీ ప్రజల కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి బిక్షం నాయక్ అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మతరావు, సిపిఎం మండల కార్యదర్శి తోటకురి రాజశేఖర్, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు శీలం గురుమూర్తి,గన్య నయక్, మండల కమిటీ సభ్యులు హళవత్ నరసింహా, జువాజీ శ్రీను, గురువాయి గూడెం సర్పంచ్ భిక్షం నాయక్ కోకతండ సర్పంచ్ మన్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుకు గురైన బిక్షం నాయక్ కు పరామర్శించిన సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు.

మండలంలోని కోక్యతండ గ్రామంలో ఇటీవల పొలం లో పనిచేస్తుండగా పాముకాటుకు గురై చికిత్స పొంది ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న హలవత్ బిక్షం నాయక్ ను సోమవారం సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మతరావు, సిపిఎం మండల కార్యదర్శి తోటకురి రాజశేఖర్, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు శీలం గురుమూర్తి,గన్య నయక్, మండల కమిటీ సభ్యులు హళవత్ నరసింహా, జువాజీ శ్రీను, గురువాయి గూడెం సర్పంచ్ భిక్షం నాయక్, కోక్య తండ సర్పంచ్ మన్య నాయక్, నందిగామ కృష్ణ, కే కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# పార్టీలో అవమానాలు భరించలేకపోతున్నా..

**- 30వ డివిజన్ కాంగ్రెస్ కార్యకర్త చట్టు మంగ ఆవేదన**
**- మీడియా సాక్షిగా తన గోడు వెళ్లబోసుకున్న బాధితురాలు**

ఖమ్మం మర్చి 23(ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం సోమవారం పార్టీ కోసం దశాబ్దాలుగా పనిచేస్తున్న తనను ఒక మహిళనని చూడకుండా కించపరుస్తున్నారని , రాజకీయాలెందుకంటూ అవమానకరంగా మాట్లాడుతున్నారని 30వ డివిజన్ మహిళా కాంగ్రెస్ కార్యకర్త చట్టు మంగ ఆవేదన వ్యక్తం చేశారు . సోమవారం ఖమ్మం పంపింగ్ వెల్ రోడ్డులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె తనపై జరుగుతున్న వేధింపులను వివరించారు . ఈ నెల 21వ తేదీన డివిజన్ పరిధిలో బూత్ లెవల్ కమిటీ సమావేశం జరిగింది . ఆ సమయంలో పార్టీకి చెందిన బొమ్మ ఉదయ్ అనే వ్యక్తి తనను ఉద్దేశించి "నీకు రాజకీయాలతో పనేంటి ? ఇంట్లో ఉండి పిల్లల్ని చూసుకోవాలి కదా" అంటూ అసభ్యంగా మాట్లాడారని ఆమె ఆరోపించారు . గతంలోనూ నాలుగైదు సార్లు ఇలాగే కించపరిచారని , ఈ విషయాన్ని పెద్దల



దృష్టికి తీసుకెళ్లినా సదరు వ్యక్తి తీరులో మార్పు రాలేదని పేర్కొన్నారు . "నేను నిన్నగాక మొన్న రాజకీయాల్లోకి రాలేదు . 1997 నుంచి గాంధీనగర్ ప్రాంతంలో పార్టీ బలోపేతం కోసం ఒక కార్యకర్తగా బాధ్యతాయుతంగా పనిచేస్తున్నాను . తుమ్మల నాగేశ్వరరావు , పొంగులేటి శ్రీనివాసరెడ్డికి నా పనితీరు తెలుసు . ఎప్పుడూ పదవుల కోసం ఆరాటపడలేదు . రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుంటే , క్షేత్రస్థాయిలో ఇలాంటి అణచివేత చర్యలు బాధాకరం" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు . మహిళా కార్యకర్తలకు గౌరవం దక్కాలని , తనను దూషించిన వ్యక్తిపై పార్టీ పరంగా చర్యలు తీసుకోవాలని ఆమె ఈ సందర్భంగా డిమాండ్ చేశారు .

## జీవాంజి దీప్తికి గ్రూపు-2 ఉద్యోగం అసెంబ్లీలో ఆమోదం



( వరంగల్/పర్వతగిరి) మార్చి 23, ప్రజాకలం ప్రతినిధి.

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన ఇంటర్నేషనల్ పారా ఒలంపిక్ విజేత జీవాంజి దీప్తి కీ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు గ్రూప్ 2 ఉద్యోగం ఎట్టకేలకు అసెంబ్లీలో ఆమోదం తెలపడంతో పర్వతగిరి మండల వ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో గ్రూప్ 2 ఉద్యోగం ఆమోదం తెలపడంతో ప్రస్తుతం నడుస్తున్న అసెంబ్లీ సమావేశాల్లో స్పీకర్ గడ్డం ప్రసాద్ అభ్యంతరాలు ఉంటే తెలుపమని అసెంబ్లీలో అడగడంతో ఎలాంటి అభ్యంతరాలు లేవని జీవంజి దీప్తి నిరుపేద,దినసరి కూలీ పనులు చేసే కుటుంబం నుండి వచ్చిందని పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికే కాకుండా యావత్ తెలంగాణ రాష్ట్రానికి దేశానికి గర్వకారణమని బిల్లును అసెంబ్లీ లో పెట్టడం హర్షనియమని, 2024 లో పారా ఒలంపిక్ క్రీడలలో 400 మీటర్ల టి 20 విభాగంలో 55.06 సెకన్లలో పారా ఒలంపిక్ లో మొదటిసారి దేశానికి కాంస్య పతకం సాధించిందని ఆమె జీవితమే మనకు ఆదర్శం అని, కృషి తో నాస్తి దుర్భిక్షం అనే వేధ సూక్తికి దీప్తి జీవాంజీ నిదర్శనం అని సిర్పూర్ బిజెపి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అన్నారు. తదుపరి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బిల్లుకు ఆమోదం తెలపడంతో అసెంబ్లీ స్పికర్ గడ్డం ప్రసాద్ బిల్లును పాస్ చేశారు. ఈ సందర్భంగా దీప్తి తల్లిదండ్రులు జీవంజీ ధనమ్మ యాదగిరి స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా నగరగారి ప్రీతమ్ జన్మదిన వేడుకలు

**- శాలువాతో సన్మానం చేసి కలం బహుకరించిన ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య**

మార్చి 23 ప్రజాకలం ప్రతినిధి:(వరంగల్ /వర్ధన్నపేట)

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగారగారి ప్రీతమ్ జన్మదిన వేడుకలు హైదరాబాద్‌లోని చెంగిచర్లలో ఉన్న ఆయన స్వగృహంలో సోమవారం



ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ నరుకుడు వెంకటయ్య హాజరై, నగారగారి ప్రీతమ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నరుకుడు వెంకటయ్య, నగారగారి ప్రీతమ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, స్మారకంగా కలం బహుకరించారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నగారగారి ప్రీతమ్‌కు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగగా, పలువురు నాయకులు, అనుచరులు పాల్గొని ప్రీతమ్‌కు అభినందనలు తెలిపారు.

# మంగళగిరి మోడల్ సాధ్యమేనా?



గుంటూరు : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో యువనేత, మంత్రి నారా లోకేష్ తన పనితీరుతో ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తున్నారు. గత ఎన్నికల్లో మంగళగిరి నుంచి రికార్డు మెజారిటీతో విజయం సాధించిన తర్వాత, నియోజకవర్గ అభివృద్ధి , ప్రజా సంక్షేమం విషయంలో ఆయన అనుసరిస్తున్న వ్యూహాలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. అయితే, లోకేష్ సృష్టిస్తున్న ఈ స్టాండర్డ్ ను అందుకోవడంలో సొంత పార్టీ ఎమ్మెల్యేలు మాత్రం వెనుకబడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నారా లోకేష్ మంగళగిరిలో కేవలం ఒక ఎమ్మెల్యేగా కాకుండా, ఒక వ్యవస్థగా ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. మంత్రిగా రాష్ట్రస్థాయి బాధ్యతల్లో అత్యంత బిజీగా ఉన్నప్పటికీ, తన నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అటు ఐటీ, విద్యాశాఖల మంత్రిగా సచివాలయంలో ఫైళ్లను క్లియర్ చేస్తూనే, ఇటు మంగళగిరిలోని పాఠశాలలకు ఆకస్మిక తనిఖీలకు వెళ్లడం, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయడం వంటి చర్యల ద్వారా గ్రౌండ్ లెవల్లో బలమైన ముద్ర వేస్తున్నారు. పర్యటనల్లో ప్రోటోకాల్ ఆడంబరాలు లేకుండా సామాన్యుడిలా ప్రజల మధ్యకు వెళ్లడం ఆయన పనితీరులోని ప్రత్యేకత.లోకేష్ తనను తాను ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుకుంటున్న తరుణంలో, టీడీపీలోని చాలామంది ఎమ్మెల్యేలు మాత్రం పాత ధోరణిలోనే సాగుతున్నారు. నియోజకవర్గాల అభివృద్ధి కంటే వ్యక్తిగత ఆధిపత్యం, స్థానిక వివాదాలు మరియు కాంట్రాక్టుల చుట్టూ కొందరు నేతలు తిరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. లోకేష్ తరహాలో టెక్నాలజీని వాడుకోవడం లేదా సోషల్ మీడియా ద్వారా ప్రజలతో నిరంతరం టచ్‌లో ఉండటం వంటి అంశాలను వీరు లైట్ తీసుకుంటున్నారు. ఫలితంగా, కొన్ని నియోజకవర్గాల్లో పార్టీ ప్రతిష్ట దెబ్బతినడమే కాకుండా, ఎమ్మెల్యేలు వివాదాల్లో చిక్కుకుంటున్నారు.లోకేష్ పనితీరును అందరూ అనుసరించాలని టీడీపీ హైకమాండ్ బహిరంగంగా ఆదేశాలు ఇస్తున్నట్లు కనిపిస్తున్నా, క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యేలను మోటివేట్ చేయడంలో మాత్రం పెద్దగా ఆసక్తి చూపడం లేదనే విశ్లేషణలు వస్తున్నాయి. బహుశా సీనియర్ ఎమ్మెల్యేల పనితీరును ఒక్కసారిగా మార్చడం సాధ్యం కాదన్న ఉద్దేశంతో అధిష్టానం ఉందేమో కానీ, లోకేష్ సాధిస్తున్న ఫలితాలను చూసైనా నేతలు మారాలన్న ఒత్తిడి క్యాడర్ నుంచి పెరుగుతోంది. లోకేష్ తన శాఖల్లో చూపిస్తున్న వేగాన్ని పార్టీ యంత్రాంగం మొత్తం అందిపుచ్చుకోలేకపోవడం ఒక లోపంగా కనిపిస్తోంది.రాజకీయాల్లో ఇప్పుడు వ్యక్తిగత ఇమేజ్ కంటే ప్రజాబలం ముఖ్యం. లోకేష్ తన ఇమేజ్‌ను మంగళగిరిలో చేసిన సేవా కార్యక్రమాల ద్వారా పెంచుకున్నారు. కానీ, చాలామంది ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో కేవలం ఎన్నికల సమయంలోనే కనిపిస్తారన్న ముద్రను చెరిపేసుకోలేకపోతున్నారు. లోకేష్ సెట్ చేసిన స్టాండర్డ్స్ ఒక రకంగా టీడీపీ నేతలకు సవాల్‌గా మారాయి. ఆయన వేగాన్ని తట్టుకుని నిలబడాలంటే, ఎమ్మెల్యేలు తమ పనితీరును సమూలంగా మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నారా లోకేష్ ఇప్పుడు 'నెక్స్ట్ జనరేషన్' లీడర్‌గా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటున్నారు. కేవలం లోకేష్ ఒక్కరు కష్టపడితే సరిపోదని, పార్టీలోని ఎమ్మెల్యేలందరూ అదే స్థాయిలో కష్టపడితేనే 2029 ఎన్నికల నాటికి టీడీపీ మళ్ళీ తిరుగులేని శక్తిగా మారుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరి లోకేష్‌ను చూసి ఈ ఎమ్మెల్యేలు ఎప్పుడు చక్కబడతారో వేచి చూడాలి.

# జనసేనతో బాలినేని... కొలిక్కి వచ్చినట్టేనా?

ఒంగోలు : ప్రకాశం జిల్లా రాజకీయాల్లో సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి చుట్టూ గత కొద్దిరోజులుగా నడుస్తున్న రాజకీయ ఉత్కంఠకు తెరపడింది. ఆయన జనసేనను వీడి తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) గూటికి చేరుతారనే ప్రచారానికి పవన్ కల్యాణ్‌తో జరిగిన భేటీతో చెక్ పడింది.ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో 'ఒంగోలు గిత్త'గా పేరుగాంచిన బాలినేని శ్రీనివాస రెడ్డి, ఎన్నికల అనంతరం వైసీపీని వీడి జనసేనలో చేరడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అయితే, గత వారం రోజులుగా ఆయన పార్టీ మారుతున్నారనే వార్తలు సోషల్ మీడియాలో, ముఖ్యంగా వైసీపీ అనుకూల మీడియా వర్గాల్లో జోరుగా ప్రచారమయ్యాయి.వార్తా సేవబాలినేని వైసీపీని వీడి జనసేనలో చేరినప్పటికీ, పాత పార్టీ నేతలతో ఆయనకు ఉన్న సంబంధాలు, ప్రకాశం జిల్లాలో మారిన రాజకీయ సమీకరణల నేపథ్యంలో ఆయన అసంతృప్తిగా ఉన్నారనే వార్తలు పుట్టుకొచ్చాయి. "బాలినేని మళ్ళీ సొంత గూటికి" అనే శీర్షికలతో వైసీపీ సోషల్ మీడియా విభాగం పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించింది. జగన్ మోహన్ రెడ్డి పట్ల ఆయనకు ఉన్న సానుకూలతను అస్త్రంగా చేసుకుని, ఆయన జనసేనలో ఇమడలేకపోతున్నారనే సంకేతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం జరిగింది.అయితే అలాంటి ఊహాగానాలకు ముగింపు పలుకుతూ బుధవారం బాలినేని శ్రీనివాస రెడ్డి మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఆయన కుమారుడు ప్రణీత్ రెడ్డి కూడా పాల్గొనడం విశేషం. కేవలం మర్యాదపూర్వక భేటీ మాత్రమే కాకుండా, జిల్లా రాజకీయాలు, భవిష్యత్తు కార్యాచరణపై పవన్‌తో ఆయన సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది. ఇవాళ ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన విడుదల చేసిన పోస్టర్లలో పవన్ కల్యాణ్ ఫోటోను ప్రముఖంగా ఉంచడం ద్వారా, తాను జనసేనలోనే కొనసాగుతున్నాననే స్పష్టమైన సందేశాన్ని కేడర్‌కు, ప్రత్యర్థి పార్టీలకు పంపారు.బాలినేని పార్టీ మారుతున్నారనేది వైసీపీ ఆడుతున్న 'మైండ్ గేమ్' అని ఆయన వర్గీయులు చెప్తున్నారు. జిల్లాలో జనసేన బలపడకుండా చూసేందుకు, కార్యకర్తల్లో గందరగోళం సృష్టించేందుకే ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారని వారు మండిపడుతున్నారు. ఒక సీనియర్ నేత పార్టీ మారి, మళ్ళీ వెనక్కి వస్తున్నారనే ప్రచారం ద్వారా జనసేన ప్రతిష్టను తగ్గించాలనుకుంటున్నారని చెప్తున్నారు. బాలినేని వెంట వచ్చిన అనుచరుల్లో అభద్రతా భావాన్ని నింపాలనుకుంటున్నారనేది వారి ఆరోపణ.వార్తా సేవప్రకాశం జిల్లాలో బాలినేనికి బలమైన కేడర్ ఉంది. ఆయన జనసేనలో ఉండటం కూటమికి పెద్ద ప్లస్ పాయింట్. ఒకవేళ ఆయన నిజంగానే వెనుదిరిగితే జిల్లాలో జనసేన డీలా పడే అవకాశం ఉండేది. కానీ, తాజా భేటీతో జనసైనికుల్లో కొత్త ఉత్సాహం వచ్చింది. పవన్ కల్యాణ్ కూడా బాలినేని అనుభవాన్ని జిల్లా అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి వాడుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం.రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజం. కానీ, ఒక నాయకుడి వ్యక్తిగత నిర్ణయాలపై సాగే తప్పుడు ప్రచారం తాత్కాలికంగా గందరగోళం సృష్టించినా, వాస్తవాలు వెలుగులోకి వచ్చినప్పుడు అది సదరు ప్రచారం చేసిన పార్టీకే నష్టం చేకూరుస్తుంది. బాలినేని శ్రీనివాస రెడ్డి పవన్ కల్యాణ్‌ను కలవడంతో ప్రకాశం జిల్లా రాజకీయాల్లో నెలకొన్న నీలినీడలు తొలగిపోయాయి.

# ఆస్తుల లొల్లికి ఫుల్ స్టాపా... కామానా...



విజయవాడ : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంలో ఆస్తుల చిచ్చు మరోసారి బహిర్గతమైంది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన సోదరి షర్మిల, తల్లి విజయమ్మలపై నేషనల్ కంపెనీ లా ట్రిబ్యూనల్ లో వేసిన పిటిషన్‌కు కౌంటర్‌గా విజయమ్మ శుక్రవారం ఒక కీలక అఫిడవిట్‌ను దాఖలు చేశారు. " వైఎస్సార్ బ్రతికున్నంత వరకు ఆస్తుల పంపకం జరగలేదు.. ఉన్నవన్నీ ఉమ్మడి కుటుంబ ఆస్తులే అని ఆమె ఈ అఫిడవిట్ ద్వారా స్పష్టం చేశారు. విజయమ్మ తన అఫిడవిట్‌లో జగన్ వాదనలను పూర్తిగా తప్పుపట్టారు. 2009లో వైఎస్సార్ మరణించే వరకు ఉన్న ఆస్తులన్నీ కుటుంబ ఆస్తులే . ఆస్తుల పంపకం ఎప్పుడూ అధికారికంగా జరగలేదన్నారు. తన మనవలు, మనవరాళ్లు నలుగురికి ఆస్తులను సమానంగా పంచాలన్నదే వైఎస్సార్ ఉద్దేశ్యం, ఆజ్ఞ అని ఆమె అఫిడవిట్‌లో పేర్కొన్నారు. సరస్వతి సిమెంట్స్ షేర్లతో పాటు, ఎంఓయూ లో లేని బెంగళూరులోని యలహంక ఇల్లు కూడా షర్మిలదేనని, అది వైఎస్సార్ ఆజ్ఞ అని తెలిపారు. జగన్ తన మేనల్లుడు, మేనకోడలికి అంటే షర్మిల పిల్లలకు అన్యాయం చేశాడని, ఇప్పటికైనా వారికి న్యాయం చేస్తాడని తల్లిగా ఆశిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఈ అఫిడవిట్‌ను వైఎస్ విజయమ్మ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యూనల్ లో సమర్పించారు. సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ షేర్ల బదిలీకి సంబంధించి జగన్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఆమె ఈ వివరణ ఇచ్చారు. ఈ పత్రాన్ని నోటరీ చేయించి, అధికారికంగా ట్రిబ్యూనల్‌కు అందజేశారు.షర్మిల ఆస్తుల కోసం పాకులాడుతోందంటూ జరుగుతున్న ప్రచారాన్ని విజయమ్మ తీవ్రంగా ఖండించారు. షర్మిల వద్ద ఉన్న ఆస్తులు జగన్ ఇచ్చినవి కావు, అవి ఆమెకు రావాల్సిన వాటా మాత్రమే అని స్పష్టం చేశారు. అలాగే తనను బినామీగా చిత్రీకరించవద్దని, దేవుడి సాక్షిగా తాను చెబుతున్నవన్నీ వాస్తవాలేనని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అసత్య ప్రచారాలను మానుకోవాలని మీడియాను వేడుకున్నారు.గతంలో వైఎస్ జగన్, షర్మిల మధ్య జరిగిన ఎంఓయూ ప్రకారం కొన్ని ఆస్తులను బహుమతిగా ఇస్తానని జగన్ పేర్కొన్నారు. వైఎస్ ఫ్యామిలీ ఆస్తులపై ఇంటాబయటా పెద్ద రచ్చ జరుగుతోంది. పలువురు వైసీపీ నేతలు ఈ అంశంపై ప్రెస్ మీట్లు పెట్టి షర్మిలపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో విజయమ్మ అఫిడవిట్ ద్వారా ఆస్తులపై వివరణ ఇచ్చేందుకు ప్రయత్నించారు. ఇందులో అనేక కీలక అంశాలను ప్రస్తావించారు. వైఎస్సార్ మరణించే వరకు ఉన్న ఆస్తులన్నీ ఉమ్మడి కుటుంబ ఆస్తులే అని స్పష్టం చేశారు. ఆస్తుల పంపకం ఇప్పటివరకు అసలు జరగలేదని ఆమె కుండబద్దలు కొట్టారు. జగన్ ఎంవోయూరాసింది కూడా షర్మిల హక్కును గుర్తించేనని, అది ఏమాత్రం దానం కాదని ఆమె స్పష్టం చేశారు.వైసీపీ నేతలు మీడియాలో చేస్తున్న ప్రచారాన్ని విజయమ్మ గోబెల్స్ ప్రచారంగా అభివర్ణించారు. షర్మిలకు జగన్ వేల కోట్లు ఇచ్చారని ప్రచారం చేయడంపై ఆమె తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇప్పటి వరకు ఇచ్చిన డబ్బు ఆస్తి పంపకం కాదని, వ్యాపార లాభాల నుంచి ఇచ్చిన డివిడెండ్ మాత్రమేనని ఆమె క్లారిటీ ఇచ్చారు."నిజం ఏమిటో నా దేవుడికి, నా కొడుక్కి తెలుసు" అని అనడం ద్వారా విజయమ్మ ఒక తల్లిగా జగన్ మనస్సాక్షిని తట్టిలేపే ప్రయత్నం చేశారు. తన మేనల్లుడికి, మేనకోడలికి (షర్మిల పిల్లలకు) జగన్ అన్యాయం చేస్తున్నాడని ఆవేదన చెందారు. సరస్వతి సిమెంట్స్‌తో పాటు బెంగళూరులోని యలహంక ప్యాలెస్ కూడా షర్మిలదేనని ఆమె తేల్చి చెప్పారు.రాజకీయ ప్రయోజనాల కోసం తన కుటుంబాన్ని వాడుకోవద్దని ఆమె మీడియాను కోరారు. అసత్యాలు ప్రచారం చేస్తున్న వారెవరైనా సరే, దేవుడి న్యాయమే అంతిమమని ఆమె పేర్కొనడం ద్వారా నైతిక పైచేయి సాధించే ప్రయత్నం చేశారుఈ అఫిడవిట్ ద్వారా విజయమ్మ ఒక ముఖ్యమైన సాక్షిగా మారారు. రేపు కోర్టులో ఆస్తుల వివాదం నడిచినప్పుడు, వైఎస్సార్ బతికున్నప్పుడు ఉన్నవన్నీ కుటుంబ ఆస్తులేనని ఆమె చెప్పిన మాటలు జగన్‌కు ప్రతికూలంగా మారే అవకాశం ఉంది. షర్మిల ఒంటరిగా పోరాడుతుందనే భావన కలగకుండా, కుటుంబ పెద్దగా విజయమ్మ ఆమె పక్షాన నిలిచారు. వైఎస్సార్ ఆశయం ప్రకారం నలుగురు మనవలకు సమాన వాటా దక్కాలనే పాయింట్‌ను ఆమె బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు."దేవుని సాక్షిగా నేను రాసినవన్నీ వాస్తవాలే" అని ముగించడం ద్వారా విజయమ్మ ఈ వివాదానికి అత్యున్నత ప్రాధాన్యతను ఇచ్చారు. అధికార బలంతోనో, అబద్ధపు ప్రచారాలతోనో గెలవాలని చూసేవారికి ఆమె పరోక్షంగా చురకలు అంటించారు. వైఎస్ కుటుంబంలో ఆర్థిక చిచ్చు ఇప్పట్లో తగ్గేలా లేదు. వైయస్ కుటుంబ ఆస్తుల వివాదంలో తల్లి విజయమ్మ తాజాగా వేసిన అఫిడవిట్ ఏపీ రాజకీయాల్లో సంచలనంగా మారుతుంది. తన సొంత కుమారుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి.. తన మనవలైన షర్మిల పిల్లలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాడంటూ ఆమె నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ లో అఫిడవిట్ దాఖలు చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి బతికున్నంతవరకు ఆస్తుల పంపకం జరగలేదని.. ఉన్నవన్నీ ఉమ్మడి కుటుంబ ఆస్తులేనని ఆమె తేల్చి చెప్పారు. తన నలుగురు మనవలు, మనవరాళ్లకు ఆస్తులను సమానంగా పంచాలన్నదే రాజశేఖర్ రెడ్డి ఆఖరి కోరికగా, ఆజ్ఞగా ఆమె గుర్తు చేశారు. కొంతకాలంగా వైఎస్ కుటుంబంలో ఆస్తి వివాదం జరుగుతున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా సరస్వతి సిమెంట్స్ షేర్లతో పాటు ఇతర ఆస్తుల విషయంలో వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో విజయమ్మ తన కుమార్తె షర్మిలకు అండగా నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలోనే జగన్మోహన్ రెడ్డి నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ ను ఆశ్రయించారు. తన తల్లి షేర్ ను చెల్లెలు షర్మిల దక్కించుకోవడంపై పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గత కొద్దిరోజులుగా వాదనలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో విజయమ్మ అఫిడవిట్ దాఖలు చేశారు. జగన్ తన మేనల్లుడు, మేనకోడలికి దక్కాల్సిన వాటాలు ఇవ్వకుండా మోసం చేయడం పై విజయమ్మ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సరస్వతి సిమెంట్స్ షేర్లతో పాటు యలహంక ఇల్లు కూడా షర్మిల దేనని.. ఇది వైయస్సార్ స్వయంగా ఇచ్చిన ఆదేశమని ఆమె స్పష్టం చేశారు. కేవలం రాజకీయ కారణాలతో లేదా ఇతర విభేదాలతో తన చెల్లెలి పిల్లలకు రావాల్సిన ఆస్తులను జగన్ అడ్డుకోవడం ధర్మం కాదని ఆమె ఆ ప్రత్యేక న్యాయస్థానానికి పేర్కొన్నారు. షర్మిల అడుగుతోంది కేవలం తన పిల్లల భవిష్యత్తు కోసం ఆమెకు రావాల్సిన రాజ్యాంగబద్ధమైన వాటాయే తప్ప.. జగన్ ఇచ్చే బహుమతి కాదని కూడా తేల్చి చెప్పారు.జగన్ తన తల్లి మాటలను మన్నించి తన సోదరికి న్యాయం చేస్తారా? లేక ఈ వివాదం రాజకీయ రచ్చగా మారుతుందా?

# వార్నింగ్ లతో సరి..

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో టీడీపీ వ్యవహార శైలి పై ఇటీవల చర్చలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా పార్టీ నేతల ప్రవర్తనపై ఆరోపణలు వస్తున్నప్పటికీ, వాటిపై కఠిన చర్యలు తీసుకోవడంలో పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మృదువైన వైఖరిని అవలంబిస్తున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. నాయకులు దారి తప్పుతున్నారని సమీక్షలు నిర్వహించడం, వారిని హెచ్చరించడం వరకే పరిమితమవుతున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.ఇటీవల ఏలూరు (ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ వ్యవహారం ఈ చర్చకు మరింత బలం చేకూర్చింది. ఇప్పటికే 2024లో డ్రగ్స్ కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న ఆయనపై మరోసారి అదే విధమైన ఆరోపణలు రావడం పార్టీకి ఇబ్బందికర పరిస్థితిని తీసుకొచ్చింది. గతంలో కూడా ఈ విషయంపై సీరియస్‌గా స్పందించినట్టు ప్రకటించినప్పటికీ, వాస్తవానికి కఠిన చర్యలు తీసుకోకపోవడం ఇప్పుడు విమర్శలకు దారితీస్తోంది.చంద్రబాబు పాలనలో విజన్, అభివృద్ధి, పారదర్శకత వంటి అంశాలు ప్రాధాన్యం పొందుతున్నప్పటికీ, పార్టీ అంతర్గత వ్యవహారాల్లో మాత్రం క్రమశిక్షణ లోపిస్తున్నదన్న అభిప్రాయం వినిపిస్తోంది. ముఖ్యంగా ఎమ్మెల్యేలు ఎంపీలు మధ్య విభేదాలు బయటపడటం, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయి. క్షేత్రస్థాయిలో కూడా నాయకుల మధ్య సమన్వయం లేకపోవడం కార్యకర్తల్లో అసంతృప్తిని పెంచుతోంది.ఈ పరిస్థితుల్లో కనీసం ఒక నాయకుడిపై అయినా కఠిన చర్యలు తీసుకుని ఉదాహరణ చూపించాల్సిన అవసరం ఉందని పార్టీ సీనియర్లు భావిస్తున్నారు. కానీ ప్రతి సారి "హెచ్చరించాం" అనే ప్రకటనలతో సరిపెట్టుకోవడం సమస్యను మరింత పెంచుతోందని అంటున్నారు. ఈ విధానం వల్ల నాయకులు తమ ప్రవర్తనను మార్చుకోవాలనే ఒత్తిడి అనుభవించడంలేదని కూడా అభిప్రాయపడుతున్నారు.ఇదే సమయంలో ప్రతిపక్షం వైసీపీ పై దాడి చేయాల్సిన పరిస్థితుల్లో, తమ పార్టీ లోపాలే ముందుకు రావడం టీడీపీకి ఇబ్బందిగా మారుతోంది. ఒకవైపు ప్రభుత్వ పనితీరు గురించి చెప్పుకోవాల్సిన సమయంలో, మరోవైపు నాయకుల వివాదాలు చర్చకు రావడం వల్ల పార్టీ ఇమేజ్‌పై ప్రభావం పడుతోంది.సీనియర్ నాయకులు సూచిస్తున్నది ఏమిటంటే, ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై స్పష్టమైన చర్యలు తీసుకోవడం ద్వారా మాత్రమే క్రమశిక్షణను పునరుద్ధరించవచ్చని. సంఘటనలు జరిగిన తర్వాత స్పందించడం కాకుండా, ముందుగానే నియంత్రణ చర్యలు తీసుకోవాలని వారు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి చూస్తే, టీడీపీకి ప్రస్తుతం ఉన్న సవాలు కేవలం రాజకీయ ప్రత్యర్థులతో మాత్రమే కాదు, పార్టీ అంతర్గత వ్యవహారాలను సరిచేసుకోవడంలో కూడా ఉంది. ఈ పరిస్థితుల్లో నాయకత్వం తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తులో పార్టీ దిశను నిర్ణయించే అవకాశముంది.

# జగన్ కు మారుతున్న వ్యూహకర్తలు

విజయవాడ : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రస్తుతం తన రాజకీయ ప్రస్థానంలో అత్యంత కీలకమైన వ్యూహకర్తల సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. గత ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత, పార్టీని గాడిలో పెట్టేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నాలు ఒక కొలిక్కి రావడం లేదు. 2019లో అఖండ విజయానికి కారకుడైన ప్రశాంత్ కిషోర్‌ను దూరం చేసుకున్న ఐప్యాక్ పై భారం వేసిన జగన్, ఫలితాల తర్వాత వారిని పూర్తిగా పక్కన పెట్టేశారు. ఎన్నికలకు ముందు ఐప్యాక్ కార్యాలయానికి వెళ్లి మనం సుదీర్ఘ కాలం కలిసి ప్రయాణం చేద్దాం అని చెప్పిన జగన్, ఫలితాల షాక్‌తో నిర్ణయాన్ని మార్చుకున్నరా?.ఐప్యాక్ నిష్క్రమణ తర్వాత వైసీపీ శిబిరంలో పలువురు వ్యూహకర్తల పేర్లు వినిపించాయి. ముఖ్యంగా బీజేపీ కోసం పనిచేసిన అనుభవం ఉన్న శంతను సింగ్ వంటి వారిని లైన్‌లోకి తెచ్చినట్లు ప్రచారం జరిగింది. ఆ తర్వాత మరికొందరు జాతీయ స్థాయి కన్సల్టెంట్లను సంప్రదించినా, జగన్ తీరు , ఆయన ఆలోచనా విధానానికి అనుగుణంగా ఎవరూ ఇమడలేకపోతున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో నడుస్తోంది. తాజాగా ఈషా సింగ్ అనే యువ వ్యూహకర్త పేరు తెరపైకి వచ్చింది. ఈమె గతంలో పలువురు ప్రముఖులకు సోషల్ మీడియా, పొలిటికల్ బ్రాండింగ్ విభాగాల్లో పనిచేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె నేతృత్వంలో వైసీపీకి కొత్త ఇమేజ్ ఇచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం.జగన్ మోహన్ రెడ్డి మనస్తత్వం ప్రకారం ఆయన ఒకసారి నమ్మితే పూర్తి బాధ్యతలు అప్పగిస్తారు, కానీ ఆశించిన ఫలితాలు రాకపోతే అంతే వేగంగా నిర్ణయాలు తీసుకుంటారు. ఆయనకు కేవలం డేటా మాత్రమే కాదు, తన వ్యక్తిత్వాన్ని , క్షేత్రస్థాయి క్యాడర్ భావోద్వేగాలను ప్రతిబింబించే వ్యూహాలు కావాలి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వ్యూహకర్తలు కేవలం సోషల్ మీడియా మేనేజ్‌మెంట్‌కు పరిమితమవుతున్నారే తప్ప, ప్రత్యర్థి కూటమిని ఢీకొట్టే బలమైన రాజకీయ అజెండాను సృష్టించడంలో విఫలమవుతున్నారనే అభిప్రాయం ఉంది.ప్రస్తుత గందరగోళ పరిస్థితుల్లో, కొత్తవారు ఎవరూ నిలదొక్కుకోలేకపోతుండటంతో.. వైసీపీ చివరకు తన పాత మిత్రుడు ప్రశాంత్ కిషోర్ వైపే మళ్ళీ మొగ్గు చూపే అవకాశం ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అప్పట్లో పీకే ఇచ్చిన క్షేత్రస్థాయి రిపోర్టులు, అభ్యర్థుల ఎంపికలో ఆయన సలహాలు జగన్‌కు బాగా కలిసి వచ్చాయి. ఒకవేళ కొత్త టీమ్‌లు ఆశించిన స్థాయిలో పార్టీని పుంజుకునేలా చేయలేకపోతే, రాబోయే రోజుల్లో మిషన్ 2029 కోసం జగన్ మళ్ళీ పీకే శిబిరాన్ని ఆశ్రయించినా ఆశ్చర్యపోనక్కర్లేదని చెబుతున్నారు. అయితే పీకే ఆసక్తి చూపిస్తారా అన్నది మాత్రం చెప్పడం కష్టమే.

# వడివడిగా రైల్వే జోన్ అడుగులు

విశాఖపట్టణం : ఆంధ్రప్రదేశ్ ప్రజల దశాబ్దాల కల అయిన విశాఖపట్నం రైల్వే జోన్ సౌత్ కోస్ట్ రైల్వే కార్యకలాపాలు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్‌సభలో కీలక ప్రకటన చేశారు. రాష్ట్ర విభజన హామీల్లో ప్రధానమైన ఈ జోన్ ఏర్పాటుకు సంబంధించి ఇప్పటికే అన్ని అడ్డంకులు తొలిగిపోయాయని, విశాఖలోని ముడసర్లోవ వద్ద రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 52.2 ఎకరాల భూమిని రైల్వే శాఖ స్వాధీనం చేసుకుందని ఆయన వెల్లడించారురైల్వే జోన్ ప్రధాన కార్యాలయ భవన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ. 106.89 కోట్లు మంజూరు చేయగా, ఇప్పటికే పునాది పనులు పూర్తయ్యాయి. 2025 జనవరిలోనే ఈ ప్రాజెక్టుకు అధికారికంగా శంకుస్థాపన జరిగింది. అయితే, భవన నిర్మాణం పూర్తయ్యే వరకు వేచి చూడకుండా, తక్షణమే పాలన సాగించేందుకు వీలుగా విశాఖలోనిభవనం ది డెక్ ను సిద్ధం చేశారు. త్వరలోనే ఇక్కడి నుండే జోన్ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి.

దీనికి సంబంధించి జనరల్ మేనేజర్,ఇతర ఉన్నతాధికారుల నియామక ప్రక్రియ కూడా పూర్తయినట్లు మంత్రి స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్‌కు రైల్వే కేటాయింపుల విషయంలో కేంద్రం రికార్డు స్థాయి నిధులు కేటాయిస్తోంది. 2009-14 మధ్య కాలంలో ఏటా సగటున రూ. 886 కోట్లు మాత్రమే ఉండగా, 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఏపీకి ఏకంగా రూ. 9,417 కోట్లు కేటాయించడం విశేషం. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ. 70,232 కోట్ల విలువైన 39 రైల్వే ప్రాజెక్టులు కొత్త లైన్లు , డబ్లింగ్ పనులతో కలిపి వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయి. గతంతో పోలిస్తే ట్రాక్ నిర్మాణ వేగం రెట్టింపైందని, ఏటా సగటున 143 కి.మీల మేర కొత్త ట్రాక్ పనులు జరుగుతున్నాయని మంత్రి వివరించారు. కొత్త ప్రాజెక్టుల విషయానికి వస్తే, అమరావతి రాజధాని ప్రాంతాన్ని అనుసంధానిస్తూ ఎర్రుపాలెం-అమరావతి-నంబూరు మధ్య 57 కి.మీల కొత్త రైల్వే లైన్ కోసం రూ. 2047 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. దీనికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. అలాగే విజయవాడ-గూడూరు మూడవ లైన్, గుంతకల్-గుంటూరు డబ్లింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఇవి పూర్తయితే ఏపీలో రైలు ప్రయాణం మరింత వేగవంతం కావడమే కాకుండా రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందని పేర్కొన్నారు. మొత్తానికి, విశాఖ రైల్వే జోన్ కార్యరూపం దాల్చడం మరియు భారీ స్థాయిలో నిధుల కేటాయింపులు జరగడం ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేయనుంది. ఉత్తరాంధ్ర ప్రజల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ రైల్వే శాఖ చేపట్టిన ఈ చర్యలు రాష్ట్ర రవాణా ముఖచిత్రాన్ని మార్చనున్నాయి. త్వరలోనే విశాఖ నుంచి జోన్ పాలన ప్రారంభం కానుండటం గమనార్హం.

# పాలిటిక్స్ లోకి నారా రోహిత్

తిరుపతి : తెలుగుదేశం పార్టీ అంటే ముందుగా గుర్తొచ్చే పేర్లు నందమూరి, నారా కుటుంబాల వారివి. తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల కాలంలోనే అధికారంలోకి తీసుకు రాగలిగారు నందమూరి తారక రామారావు. అయితే చంద్రబాబు ఆ పార్టీకి సుదీర్ఘకాలం అధ్యక్షుడిగాను వ్యవహరించారు. నాలుగు దశాబ్దాల పాటు ఆ పార్టీని ముందుకు తీసుకెళ్లడంలో చంద్రబాబు పాత్ర మరువరానిది. అయితే ఇప్పుడు ఆ పార్టీకి భవిష్యత్తు నాయకుడు లోకేష్ అనడంలో సందేహం లేదు. తనను తాను ప్రూవ్ చేసుకొని ముందుకు సాగుతున్నారు లోకేష్. తెలుగుదేశం పార్టీని అనధికారిక అధ్యక్షుడిగా కొనసాగుతూ.. పార్టీని సమన్వయం చేసుకోవడమే కాదు బలోపేతం చేయడంలో లోకేష్ ముందుంటున్నారు. అదే సమయంలో నందమూరి కుటుంబం నుంచి బాలకృష్ణ తెలుగుదేశం పార్టీలో యాక్టివ్ గా ఉన్నారు. అయితే ఇప్పుడు నారా కుటుంబం నుంచి మరో యువ నేత రంగంలోకి వస్తారని ప్రచారం నడుస్తోంది. సినీ నటుడు నారా రోహిత్ పొలిటికల్ ఎంట్రీ ఉంటుందని ప్రచారం జోరుగా సాగుతోంది. అందుకు బలం చేకూరుస్తూ ఆయన సైతం ఫుల్ క్లారిటీ ఇచ్చారు.చంద్రబాబు నాయుడుసోదరుడిగా రామ్మూర్తి నాయుడు ఉండేవారు. ఆయన ఒకసారి చంద్రగిరి నుంచి ఎమ్మెల్యేగా కూడా గెలిచారు. చాలా రోజులపాటు అనారోగ్యంతో బాధపడుతూ గత ఏడాది చనిపోయారు రామ్మూర్తి నాయుడు. ఆయన కుమారుడే నారా రోహిత్. తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రత్యేక గుర్తింపు సాధించుకున్నారు. అయితే ఇంతవరకు ఆయనకు సినిమా రంగంలో సరైన బ్రేక్ తగలలేదు. మొన్ననే వివాహం చేసుకొని ఒక ఇంటి వాడు అయ్యాడు. అయితే తనకు రాజకీయ ఆసక్తి ఉందని తాజాగా వెల్లడించాడు. నారా రామ్మూర్తి నాయుడు జయంతి వేడుకలు ఆయన సొంత గ్రామం నారావారి పల్లెలో జరిగాయి. తండ్రికి నివాళులు అర్పించేందుకు నారా రోహిత్ వెళ్లారు. పొలిటికల్ ఎంట్రీ ఎప్పుడు ఉంటుందా అని మీడియా ప్రతినిధులు అడిగితే.. కచ్చితంగా ఉంటుందని ఆయన చెప్పారు. తనకు రాజకీయాలు అంటే ఇష్టంగా పేర్కొన్నారు. సరైన సమయంలో పొలిటికల్ ఎంట్రీ ఇస్తానని కూడా చెప్పుకొచ్చారు. నారా రామ్మూర్తి నాయుడు అనారోగ్యానికి గురికావడంతో నారా రోహిత్ బాధ్యతలను ఎక్కువగా చంద్రబాబు చూసుకున్నారు. ఆయన పొలిటికల్ గా బిజీగా ఉండడంతో పెద్దమ్మ భువనేశ్వరి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. మొన్న రోహిత్ వివాహంలో కూడా భువనేశ్వరి అన్ని తానై వ్యవహరించారు. పెదనాన్న చంద్రబాబు, సోదరుడు లోకేష్ తో రోహిత్ కు మంచి సంబంధాలు ఉన్నాయి. 2024 ఎన్నికల్లో టిడిపి కూటమికి మద్దతుగా రోహిత్ ప్రచారం కూడా చేశారు.


# అజార్ త్యాగయ్యేనా?

హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం మాజీ క్రికెటర్, ప్రస్తుత మంత్రి మహ్మద్ అజారుద్దీన్ ఎమ్మెల్సీ నియామక అంశం హాట్ టాపిక్‌గా మారింది. మంత్రివర్గంలో సభ్యుడిగా ఉండి, ఏ సభలోనూ సభ్యత్వం లేని మహ్మద్ అజారుద్దీన్ రాజకీయ భవిష్యత్తు ఇప్పుడు ఒక క్లిష్ట దశకు చేరుకుంది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆరు నెలలలోపు శాసనసభ శాసనమండలి సభ్యుడిగా ఎన్నిక కావాల్సి ఉంటుంది. అజారుద్దీన్ గడువు ఏప్రిల్ ఆఖరుతో ముగుస్తుండటంతో, ఆయన పదవిపై సందిగ్ధత నెలకొంది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో జూబ్లీహిల్స్ నుంచి పోటీ చేసి ఓటమి పాలైన అజారుద్దీన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా మంత్రివర్గంలోకి తీసుకున్నారు. ఆయనను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నామినేట్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే, ఈ ప్రక్రియ ప్రారంభం నుంచీ అనేక న్యాయపరమైన, రాజకీయపరమైన చిక్కులను ఎదుర్కొంటోంది. మొదట ప్రొఫెసర్ కోదండరాం, అమేర్ అలీఖాన్‌ల పేర్లను గవర్నర్ కోటా కింద సిఫార్సు చేయగా, గత ప్రభుత్వం నియమించిన అభ్యర్థుల తిరస్కరణపై సుప్రీంకోర్టులో కేసు దాఖలైంది. దీంతో ప్రభుత్వం తన ప్రతిపాదనలను మార్చాల్సి వచ్చింది. రెండోసారి కోదండరాంతో పాటు అజారుద్దీన్ పేరును ప్రభుత్వం సిఫార్సు చేసింది. సుప్రీంకోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉన్నందున గత గవర్నర్ ఈ ఫైల్‌పై నిర్ణయం తీసుకోలేదు. అయితే, ఫిబ్రవరి 3న సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేస్తూ, గవర్నర్ నిర్ణయం తీసుకోవచ్చని, కోర్టు విచారణ దానికి అడ్డంకి కాదని స్పష్టం చేసింది. దీంతో అజారుద్దీన్ ఎమ్మెల్సీ నియామకం సుగమం అవుతుందని ప్రభుత్వం భావించినా, అప్పటి గవర్నర్ బదిలీ కావడంతో ఫైల్ మళ్లీ పెండింగ్‌లోకి వెళ్లింది. ప్రస్తుతం కొత్త గవర్నర్ ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. ఏప్రిల్ నెలాఖరు లోపు అజారుద్దీన్ ఎమ్మెల్సీగా ప్రమాణం చేయకపోతే, ఆయన మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. ఇది ప్రభుత్వానికి నైతికంగా ఇబ్బందికరంగా మారుతుంది. ఒకవైపు అజారుద్దీన్ నియామకం పెండింగ్‌లో ఉండగానే, రాష్ట్ర మంత్రివర్గంలో మార్పులు, చేర్పులు ఉంటాయనే ప్రచారం జోరందుకుంది. ముఖ్యంగా లంబాడా వర్గం నుంచి ఒకరికి మంత్రి పదవి ఇచ్చే అవకాశం ఉందని సమాచారం. సుప్రీంకోర్టు స్పష్టత ఇచ్చినప్పటికీ అమలు కాకపోవడంతో, బాధితులు హైకోర్టును ఆశ్రయించవచ్చని న్యాయస్థానమే సూచించింది. దీంతో ఈ వ్యవహారం మళ్లీ న్యాయపోరాటంగా మారే అవకాశం ఉంది. ఒకవేళ గడువులోగా గవర్నర్ ఆమోద ముద్ర వేయకపోతే, అజారుద్దీన్ తన మంత్రి పదవిని కోల్పోవడమే కాకుండా, రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీసే అవకాశం ఉంది.



# నగరవాసులకు సోమనాథ జ్యోతిర్లింగా పవిత్ర శకలాల దర్శనం

## కార్యక్రమం పాల్గొన్న హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ




మల్కాజిగిరి,మార్చి23,(ప్రజా కలం ప్రతినిధి)

నగరంలో మల్కాజిగిరి కొంపల్లి,నారాయణగూడ లతోపాటు 8 ప్రాంతాలలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 1000 సంవత్సరాల నాటి మొట్టమొదటి సోమనాథ జ్యోతిర్లింగ దర్శనం ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అత్యంత అరుదైన చరిత్ర ప్రాముఖ్యత కలిగిన మూల సోమనాథ జ్యోతిర్లింగపు పవిత్ర శకలాలను భక్తులకు దర్శనం చేపించారు. ఫౌండేషన్ వారు మల్కాజిగిరి సాయి లక్ష్మీ గార్డెన్స్ వేదికగా వేలాది భక్తుల సమక్షంలో సోమనాథ్ సంపూర్ణ పూజ అనంతరం దర్శనం ధ్యానం దివ్య సత్సంగం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ దాదాపు 1000 సంవత్సరాల క్రితం గజిని దాడిలో సోమనాథ దేవాలయం ధ్వంసమైన కాలంలో దక్షిణ భారతానికి చెందిన అగ్నిహోత్ర బ్రాహ్మణులు ఆ లింగ శకలాలను రహస్యంగా తీసుకువచ్చి వంశపార్యపరంగా పూజిస్తూ కాపాడుతూ వచ్చారని ఇటీవలే వాటిని గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ సన్నిధికి సమర్పించారని వాటికి పునర్వైభవం తేవాల్సిందిగా గురువును కోరినట్లు చెప్పారు. 12 జ్యోతిర్లింగాలలో మొదటగా పేర్కొన్న సోమనాథ జ్యోతిర్లింగం అనేక విధ్వంశాలను తట్టుకొని భారతీయ సంస్కృతి విశ్వాసాలకు ప్రత్యేకత నిలిచిందని 2007 ఏడులో జరిపిన వైజ్ఞానిక పరిశోధనలో ఈ శకలాల మధ్య భాగంలో బలమైన అయస్కాంత క్షేత్రం ఉన్నదని తేలినప్పటికీ వాటిలో ఇనుము అతి తక్కువగా ఉండటం గమనార్హమన్నారు.

సోమనాథ లింగపు మూల పదార్థం భూమికి సంబంధించినది కాకపోవచ్చు అని కూడా కొన్ని పరిశోధనలు సూచించినట్లు వారు చెప్పారు. ఈ శివలింగ దర్శనం కార్యక్రమంలో స్థానికంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను తీసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా అదృష్టమని ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్స్ గోపి, ప్రణయ్,హరీష్,ప్రసాద్ లు తెలిపారు. నారాయణగూడ లో జరిగిన ఈ కార్యక్రమంలో హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొని జ్యోతిర్లింగాల దర్శనం చేసుకున్నారు. డి.డి.సి. మరియు ఎ.బి.సి. సభ్యులు దాదుపై రాధాకృష్ణ, శిల్ప,మల్లికార్జున రెడ్డి, మంజు,ఆర్ట్ ఆఫ్ లివింగ్ కమిటీ సభ్యులు కార్యక్రమంలో ఉన్నారు.

# గుడిమల్లం ఆలయ కుంభాభిషేకానికి ముమ్మర ఏర్పాట్లు..?

రేణిగుంట : భారతదేశంలోనే అత్యంత పురాతనమైన శివాలయంగా ప్రసిద్ధి గాంచిన తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం గుడిమల్లం గ్రామంలోని ఆనందవల్లీ సమేత శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానం పునఃవైభవానికి సిద్ధమవుతోంది. ఆలయంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న కుంభాభిషేకం కోసం గర్భాలయం మరియు రాజగోపురానికి మరమ్మతు పనులు ముమ్మరంగా సాగుతున్నాయని ఆలయ కార్యనిర్వహణాధికారి రామచంద్రారెడ్డి వెల్లడించారు. చాలా ఏళ్ల తర్వాత నిర్వహించే ఈ కుంభాభిషేకం కోసం దేవాలయ రాజగోపురం పైభాగం మరియు ఇతర నిర్మాణాలు దెబ్బతినడంతో కేంద్ర పురావస్తు శాఖ మరియు రాష్ట్ర దేవాదాయ శాఖ సంయుక్తంగా ఈ పునరుద్ధరణ పనులను చేపట్టాయి. గత మూడు నెలలుగా పక్కా ప్రణాళికతో ఈ పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ?కేంద్ర పురావస్తు శాఖ వారు నిర్దేశించిన గడువులోపు గర్భాలయ గోపురం పనులను పూర్తి చేస్తారు. గర్భాలయంపై పనులు ప్రారంభించే సమయంలో ఆగమ శాస్త్ర నిబంధనల ప్రకారం బాలాలయం ఏర్పాటు చేసి స్వామివారిని ఆవాహన చేయడం జరుగుతుంది. ఈ పనుల నాణ్యతను పరిశీలించేందుకు ఢిల్లీ నుంచి పురావస్తు శాఖ ఉన్నతాధికారులు ఇప్పటికే పలుమార్లు ఆలయాన్ని సందర్శించి క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించారు. వచ్చే ఏప్రిల్ 15, 16 తేదీల నాటికి రాజగోపురం పనులన్నీ పూర్తి చేసి అప్పగిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ నెల 19వ తేదీ లోపు రాజగోపురానికి సంబంధించిన ప్రధాన మరమ్మతులు పూర్తయితే కుంభాభిషేకం నిర్వహించుకోవడానికి మార్గం సుగమం అవుతుందని రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ప్రధాన పనులు పూర్తయిన తర్వాత మిగిలిన చిన్నపాటి పనులను తదుపరి నలభై రోజుల్లో పూర్తి చేస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మరియు పురావస్తు శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మంటల్లో బస్సు దగ్ధం ..ప్రయాణికులు సురక్షితం

విజయనగరం : విజయనగరం జిల్లాలో పెను ప్రమాదం తప్పింది. బస్సు వెనుక టైర్ పేలడంతో మంటలు చెలరేగాయి. భువనేశ్వర్ నుంచి మల్కన్ గిరికి వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. టైర్ పేలగానే అప్రమత్తమైన డ్రైవర్, ప్రయాణికులను దించేశారు. మంటల ధాటికి బస్సు పూర్తిగా దగ్ధమైంది. ప్రమాద సమయంలో బస్సులో 37 మంది ప్రయాణికులు ఉన్నారు.



## కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన మైనంపల్లి

మల్కాజిగిరి,మార్చి23,(ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి నియోజకవర్గం కాకతీయ నగర్ డివిజన్ అంబేద్కర్ నగర్ కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పిడుగు



వెంకటేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సోమవారం వారి నివాసానికి వెళ్లి వెంకటేష్ కుటుంబ సభ్యులకు 2 లక్షల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిబ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,లక్ష్మీకాంతరెడ్డి,బి కే శ్రీనివాస్,గుండా నిరంజన్,పిట్టల శ్రీనివాస్, ఎస్ ఆర్ ప్రసాద్,పిట్టల నాగరాజు,సయ్యద్ యూసుఫ్ బాయ్,సంపత్ గౌడ్,వినోద్ యాదవ్, బాలరాజు యాదవ్, ఆగమయ్య,కపిల్, ఆశా,ఇందిర ప్రియదర్శిని,ధరణ్ కుమార్,పాండు రంగ చారి,మహేష్,యాది, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## ఈస్ట్ ఆనంద్ బాగ్ సాయిబాబా ఆలయంలో మైనంపల్లి ప్రత్యేక పూజలు

మల్కాజిగిరి,మార్చి23, (ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజ్గిరి నియోజక వర్గం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్



పరిధిలోని సాయిబాబా ఆలయంలో సోమవారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మైనంపల్లిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్,నాయకులు వెంకటేష్ యాదవ్, లక్ష్మీకాంతరెడ్డి,బి కే శ్రీనివాస్,గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్,ఎస్ ఆర్ ప్రసాద్,బాబు,పిట్టల నాగరాజు,సయ్యద్ యూసుఫ్,సంపత్ గౌడ్, వినోద్ యాదవ్,బాలరాజు యాదవ్,ఆగమయ్య,కపిల్,పార్థసారధి,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి హుండీ ఆదాయం లెక్కింపు

మల్కాజిగిరి,మార్చ్ 23 (ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో స్వామి వారికి భక్తులు హుండీలోసమర్పించిన కానుకలను సోమవారం ఎండోమెంట్ పర్యవేక్షణ అధికారి మోహన్ రెడ్డి సమక్షం లో లెక్కించగా 2,16,980( రెండు లక్షల పదహారు వేల తొమ్మిదివందల ఎనబై రూపాయలు) 40 రోజుల ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి,అర్చకులు డా తులసి వెంకట రమణా చార్యులు, ఆలయ జూనియర్ అసిస్టెంట్ సంద్ర సుధాకర్ అభివృద్ధి కమిటీ మాజీ సభ్యులు సానాధి శంకర్,హేమంత్ కుమార్,అనిత,భక్తులు రత్నమాల,రత్న కుమారి, గాంధీ,కొండ లలిత,కామేశ్వర రావు,సుబ్బారావు,టి మధుసూదన్ రావు, సూర్యకుమారి,రాజేశ్వరి, వాసంతి,రమేష్,కె వి ఎస్ ప్రసాద్ ,నాగేశ్వర రావు సరళ, పద్మంజలి,కల్యాణి,హర్షితతదితర భక్తులు పాల్గొన్నారు.



# ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు.

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజు.

సిద్దిపేట జిల్లా మార్చి 23. ప్రజాకలం ప్రతినిధి

నేడు సిద్దిపేట జిల్లాలో నిర్వహించనున్న ప్రపంచ క్షయ (టీబీ) దినోత్సవ కార్యక్రమాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న "99



రోజుల ప్రజాపాలన -- పాలన ప్రగతి" కార్యక్రమంలో భాగంగా, "టీబీ ముక్త్ భారత్ అభియాన్" కింద జిల్లాలో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో ప్రత్యేక తెమడ పరీక్షల కేంద్రాలు ఏర్పాటు చేయడం, పోర్టబుల్ ఎక్స్-రే యంత్రాల ద్వారా గ్రామీణ స్థాయిలోనే పరీక్షలు నిర్వహించడం జరుగుతోందన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో నేడు నసర్పురా యూపిహెచ్సీ కేంద్రంలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు.

"క్షయపై సమరంలో... స్ఫూర్తిదాయక విజయం!"

ప్రపంచాన్ని వేధిస్తున్న అంటువ్యాధుల్లో క్షయవ్యాధి ఒకటి. ఈ వ్యాధిపై అవగాహన పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం మార్చి 24న ప్రపంచ క్షయ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. 1882లో డాక్టర్ రాబర్ట్ కోచ్ క్షయానికి కారణమైన బ్యాక్టీరియాను కనుగొనడం వైద్యరంగంలో కీలక మైలురాయిగా నిలిచింది. 2026 సంవత్సరానికి "అవును! మనం క్షయను అంతం చేయగలం!" అనే నినాదంతో కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

'క్షయ రహిత భారతం' దిశగా ప్రగతి భారతదేశం క్షయ నియంత్రణలో గణనీయమైన పురోగతి సాధిస్తోంది. 2015లో ప్రతి లక్ష జనాభాకు 237 కేసులు నమోదవగా, 2024 నాటికి 187కు తగ్గాయి. క్షయ మరణాల రేటు కూడా గణనీయంగా తగ్గింది. చికిత్స పొందుతున్న వారి శాతం 53% నుండి 92%కి పెరగడం విశేషం. తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న కార్యక్రమాలు ఈ విజయానికి తోడ్పడుతున్నాయి.

వినూత్న వ్యూహాలు -- సాంకేతికత వినియోగం.

వ్యాధిని త్వరగా గుర్తించేందుకు ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఎక్స్-రే యంత్రాలు, ర్యాపిడ్ టెస్టింగ్ కేంద్రాలు, ఇంటింటి సర్వేలు వంటి చర్యలతో లక్షణాలు కనిపించని రోగులను కూడా ముందుగానే గుర్తిస్తున్నారు. ప్రజా భాగస్వామ్యం కీలకం

క్షయ రోగులకు మందులతో పాటు పౌష్టికాహారం అవసరం. దీనికోసం 'నిక్షయ్ పోషణ్ యోజన' కింద ఆర్థిక సహాయాన్ని పెంచినట్లు తెలిపారు. ఆరోగ్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు కలిసి పనిచేస్తే జిల్లాను పూర్తిగా టీబీ రహిత జిల్లాగా మార్చవచ్చని డాక్టర్ ధనరాజు ఆశాభావం వ్యక్తం చేశారు.

# గర్భిణీలకు మెరుగైన వైద్య సేవలందించాలి

### జిల్లా కలెక్టర్ కె.హేమావతి

### మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె.హేమావతి






గజ్వేల్ :23 మార్చ్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ పట్టణంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు అందుతున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఆసుపత్రి నిర్వహణపై పలు కీలక సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేద గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు ఆధునిక సదుపాయాలతో ఆసుపత్రులను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. ఆ సదుపాయాలను సద్వినియోగం చేస్తూ డాక్టర్లు,నర్సులు, ల్యాబ్ సిబ్బంది ప్రతి ఒక్కరూ గర్భిణీలకు ఓపికగా,బాధ్యతతో వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఆసుపత్రిలోని అన్ని వార్డులను సందర్శించిన కలెక్టర్, పుట్టిన శిశువులకు సమయానికి టీకాలు అందుతున్నాయా అనే విషయాన్ని పరిశీలించారు. తల్లి-శిశువులకు పరిశుభ్రమైన వాతావరణంలో మెరుగైన వైద్యం అందించాలనీ,వార్డుల్లో అవసరమైన సౌకర్యాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. గర్భిణీ స్త్రీల్లో మనోధైర్యాన్ని పెంపొందించేందుకు సరైన ఆహారపు అలవాట్లు, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించాలని, యోగా వంటి కార్యక్రమాలను ప్రోత్సహించాలని డాక్టర్లకు సూచించారు. ముఖ్యంగా సహజ ప్రసవాల సంఖ్యను పెంచడంపై దృష్టి పెట్టాలని,అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే శస్త్రచికిత్సలు చేయాలని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో కొంతమంది డాక్టర్లు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని కలెక్టర్ తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సేవల నాణ్యతను మెరుగుపరచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ను తనిఖీ చేసిన కలెక్టర్, పై అధికారుల అనుమతి లేకుండా ఎవరూ సెలవులు తీసుకోకూడదని,తప్పనిసరిగా లీవ్ లెటర్ నమోదు చేయాలని ఆదేశించారు. ఆసుపత్రిలో శ్రద్ధగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.



# సామ్రాజ్యవాదానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయడమే భగత్ సింగ్ కు ఇచ్చే నివాళి

### - ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి - సిఐటియు యూటీఎఫ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

గజ్వేల్ :23 మార్చ్ 2026 (ప్రజా కలం ప్రతినిధి )

అమెరికా సామ్రాజ్యవాదం, ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేసే మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటమే భగత్ సింగ్ ఇచ్చే నివాళి అని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య,యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ వలి అన్నారు. స్వతంత్ర పోరాటంలో చిరుప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ రాజ్ గురు సుకుదేవుల వర్ధంతి సందర్భంగా ప్రజ్ఞాపూర్ నుండి గజ్వేల్ ఇందిరాపార్క్ వరకు సిఐటియు యూటీఎఫ్ భగత్ సింగ్ టీషర్టు ధరించి భగత్ సింగ్ చిత్రపటంతో ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ భారతదేశంలో దోపిడీ అణిచివేత లేనటువంటి సమ సమాజం రావాలని కోరుకున్నాడని అందులో భాగంగా 1926లో హిందుస్థాన్ సోషలిస్ట్ ఆర్మీ యువజన సంఘాన్ని ప్రారంభించి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారని అన్నారు. బాలగంగాధర్ ని కొట్టిన జనరల్ సాండర్స్ ని భగత్ సింగ్ రాజు గురుదేవులు కలిసి పథకం ప్రకారం చంపియడం జరిగిందని అన్నారు అనంతరం భారత ప్రజలకు వ్యతిరేకంగా బ్రిటిష్ వారు చట్టాలు చేసినప్పుడు పొగ బాంబులు వేసి కోర్టు హాల్లో లొంగిపోయి చట్టాల ద్వారా ఏ విధంగా నష్టము వివరించడం జరిగిందని అన్నారు. బ్రిటిష్ వారు భగత్ సింగ్ ఉ రి తీస్తారని తెలిసిన ఈ దేశం కోసం ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధమేనని, పలు సందర్భాలు తెలపడం జరిగిందని అన్నారు భగత్ సింగ్ తండ్రి కిషన్ సింగ్ భగత్ సింగ్ తెలవకుండా బ్రిటిష్ వారిని క్షమాపణ కోరిన విషయం తెలిసి తండ్రి పైన భగత్ సింగ్ కోపగించుకున్నాడు సామ్రాజ్యవాదం పట్ల భగత్ సింగ్ నిక్కచ్చిగా వ్యవహరించాడు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అలిన విధానం నుండి పక్కకు పోయి అమెరికాకు జూనియర్ భాగస్వామిగా వ్యవహరిస్తుందని భారత్ను అమెరికాకు బానిసలాగా మారుస్తుందని విమర్శించారు. అమెరికా వాణిజ్య ఒప్పందాల ఫలితంగా దేశంలో రైతులు కార్మికులు వ్యవసాయ కూలీలు ఉపాధి




కోల్పోతున్నారని అన్నారు. నాలుగు లేబర్ కోడులు కార్మికుల పని భారం పెంచడంతోపాటు, హక్కులు కోల్పోవడం జరిగిందని అన్నారు. రైతుల విత్తన చట్టం ద్వారా మార్కెట్లో కనీస మద్దతు ధర, విత్తనాల వల్ల కలిగే నష్టం, ప్రజలపై విద్యుత్ వారాలు పెరుగుతాయని అన్నారు వి బి జి రామ్ జి పథకం ద్వారా లక్షల మంది గ్రామీణ పేదలు ఉపాధి కోల్పోయారని అన్నారు. ఇరాన్ పై అమెరికా చేస్తున్న యుద్ధాన్ని కేంద్ర ప్రభుత్వం కనీసం ఖండించలేదని విమర్శించారు. యుద్ధం ఫలితంగా భారత్ లో గ్యాస్ చమురు కొరత ఏర్పడిందని అన్నారు ధరల భారం పెరిగాయని తెలిపారు చిన్న పరిశ్రమలకు, హోటళ్లకు గ్యాస్ సరఫరా లేక కార్మికుల ఉపాధి కోల్పోవడం జరుగుతుందని అన్నారు మతోన్మాద చర్యల ఫలితంగా ప్రజలు ఆ భద్రతాభావంలోకి నెట్టపడుతున్నారని, ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు, ప్రజలకు నష్టమని అన్నారు భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకొని సామ్రాజ్యవాదానికి మత ఉన్మాదానికి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, పొట్టేల స్వామి నాగరాజ్ రాజు కనకయ్య సాధక్ శేఖర్ రెడ్డి,ప్రవీణ్ యుటిఎఫ్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి వెంకటేష్ మహబూబ్ పాషా కనకరాజు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు



## తిరుమలగిరిలో రెండు మినీ ట్రక్కుల ఢీ

### సమయస్ఫూర్తితో క్షతగాత్రున్ని కాపాడిన ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు

కంటోన్మెంట్:మార్చి 23:

కంటోన్మెంట్ నియోజకవర్గం తిరుమలగిరి చౌరస్తాలో తెల్లవారుజామున భారీ రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రెండు అశోక్ లేలాండ్ మినీ ట్రక్కులు ఒకదానికొకటి బలంగా ఢీకొన్నట్లు ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు తెలిపారు. ఈ ప్రమాద వివరాలు తెలుసుకున్న వెంటనే స్పందించిన ఆయన సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రున్ని వైద్య చికిత్స నిమిత్తం హాస్పిటల్ కు తరలించారు. తెల్లవారు జామున సుమారు 4 గంటల సమయంలో టీజీ 08టీ 5836, టీఎస్ 07డబ్ల్యు 0867 నంబర్లు కలిగిన రెండు మినీ ట్రక్కులు తిరుమలగిరి చౌరస్తా వద్ద ప్రమాదానికి గురైనట్లు వెల్లడించారు. ప్రమాద ధాటికి ఒక వాహనంలో డ్రైవర్ తీవ్రంగా గాయపడి క్యాబిన్లోనే ఇరుక్కుపోయారని ఏసీపీ శంకర్ రాజు స్పష్టం చేశారు. ట్రాఫిక్ సిబ్బంది సహాయంతో చాకచక్యంగా డ్రైవర్ను వాహనం నుంచి బయటకు తీసి ప్రాణాలు పోశారు. అనంతరం రహదారిపై నిలిచిపోయిన వాహనాలను క్రేన్ సహాయంతో తొలగించి, ట్రాఫిక్ పునరుద్ధరించారు. సమయానికి స్పందించి ప్రాణాపాయం తప్పించిన ట్రాఫిక్ పోలీసులను స్థానికులు అభినందించారు.

## ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్ర నగర్, మార్చ్ 23, (ప్రజా కలం)

అవినీతి అరాచక కమిషన్ల పాలన సాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసేందుకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి బయదేరుతున్న క్రమంలో ఆయనను పోలీసుకు బలవంతంగా గృహ నిర్బంధం హౌస్ అరెస్ట్ చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో సమయం లో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక గ్యారెంటీల పేరుతో 420 హామీలు వాగ్దానాలను ఉంచి ప్రజలను వంచించి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేయడం జరిగింది. లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజలకు న్యాయం జరిగే దాకా రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు ఉద్యమాలు ఉ ధృతం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది చేతగాని ప్రభుత్వం అరెస్టులతో భయపడేది లేదు ప్రజల కోసం ఎంత దూరమైన వెళ్తాం కాంగ్రెస్ ని ప్రశ్నిస్తే జవాబు రాదు హౌస్ అరెస్ట్ రెడీ ఇది కాంగ్రెస్ పార్టీ భయం? ప్రజల సమస్యలకు జవాబులు లేక హౌస్ అరెస్టులు ప్రజా సమస్యలు ఇచ్చిన హామీలు తీర్చలేక అసలు ప్రభుత్వం దగ్గర జవాబు లేక అరెస్టులు చేయడం చేతగానితనం దొంగ మాటలు చెప్పి సంవత్సరాలు గడిచిపోయింది ప్రజలన్నీ గమనిస్తున్నారు. బిజెపి పార్టీ తగిన బుద్ధి చెప్తున్నాను తీవ్రంగా ఖండించడం జరిగింది. నాయకు రావుల భాస్కర్, తలారి చిన్న, బబ్లూ, శ్రీకాంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బొల్ల రామకృష్ణ, ఏన్ను శంకర్ రెడ్డి, హరినాథ్, పోప్పట్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## కోహెడ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గా కరివేద చంద్రా రెడ్డి

కోహెడ : కోహెడ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గా ధర్మసాగర్ పల్లి గ్రామ సర్పంచ్ కరివేద చంద్రా రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోహెడ మండలం లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ లో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు సమావేశమై మండల సర్పంచుల ఫోరం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు గా కరివేద చంద్రా రెడ్డి. ధర్మసాగర్ పల్లి గ్రామ సర్పంచ్. ఉపాధ్యక్షుడు గాబానోతు లింగం నాయక్ బస్వాపూర్ గ్రామ సర్పంచ్,బండారి లక్ష్మి బాలరాజు కూరెళ్ళ సర్పంచ్,ప్రధాన కార్యదర్శి పోలు శ్రీనివాస్ శ్రీరాములపల్లి సర్పంచ్,కార్యదర్శి అట్ల శ్రీనివాస్ సముద్రాల సర్పంచ్,గౌరవ అధ్యక్షులు బందేల సుజాత-బాలకిషన్ కోహెడ సర్పంచ్,మండల ఫోరం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సర్పంచులు. నూతనంగా ఎన్నికైన మండల ఫోరం ను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద ధర్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయినీ నిర్మల జయరాజు, వైస్ చైర్మన్ భీమ్ రెడ్డి తిరుపతి రెడ్డి, డైరెక్టర్ లు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ప్రతి గ్రామాభివృద్ధికి సర్పంచులు కృషి చేయాలని కోరారు.

# రిటైర్డ్ ఆర్మీ ఆధ్వర్యంలో సివిల్ పోలీస్ కోచింగ్.

గజ్వేల్ :23 మార్చ్ 2026 (ప్రజా కలం ప్రతినిధి )



యువతకు శుభవార్తగా, రిటైర్డ్ ఆర్మీ సిబ్బంది ఆధ్వర్యంలో గజ్వేల్‌లోని ఆజాద్ డిఫెన్స్ అకాడమీలో సివిల్ పోలీస్ కోచింగ్ నిర్వహిస్తున్నారు.పోలీస్ ఉద్యోగాన్ని లక్ష్యంగా పెట్టుకున్న బాలురు, బాలికలను రాబోయే పోలీస్ నోటిఫికేషన్లకు సర్వసన్నద్ధంగా తీర్చిదిద్దడమే ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ కోచింగ్‌లో క్రమశిక్షణతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందించేలా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు.రాత పరీక్షలకు అవసరమైన సబ్జెక్టులపై నిపుణులైన ట్రైనర్లు మార్గదర్శకత్వం వహిస్తూ, అభ్యర్థులకు నాణ్యమైన బోధన అందిస్తున్నారు.ఆర్మీ లేదా నేవీలో చేరాలనుకునే అభ్యర్థులు ఏప్రిల్ 1వ తేదీ లోపు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనుభవజ్ఞులైన మాజీ సైనికుల పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఈ శిక్షణకు మంచి స్పందన లభిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆలస్యం చేయకుండా 8290694814, 9133461800 నంబర్లకు సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.



# ప్రజా కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

## టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి: సుంచు నరేందర్



గజ్వేల్ :23 మార్చ్ ( ప్రజా కలం ప్రతినిధి )

ప్రజా కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గజ్వేల్ మండలంలోని గిరిపల్లికి చెందిన ప్రజా కళాకారుడు నెంటూరు మల్లేశం ఆర్థిక సమస్యలతో ఆత్మహత్య చేసుకున్న సందర్భంగా ఆయన సంతాప సభకు హాజరై మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణలో ఉన్న ప్రతి కళాకారుడు గోసి,గొంగడి వేసుకొని ప్రత్యేక రాష్ట్రం వచ్చేదాకా తమ వంతు బాధ్యత నిర్వర్తించారని,ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ సాంస్కృతిక వారధిని ఏర్పాటు చేసి కొంత మంది కళాకారులకు ఉపాధి కల్పిస్తున్నప్పటికీ, వాస్తవంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడిన ప్రజా కళాకారులను విస్మరించడం తగదని అన్నారు.

ప్రస్తుతం కళాకారులు అటు కుటుంబాలను పోషించలేక, ఇటు ప్రభుత్వాలు అక్కున చేర్చుకోలేక సతమతమవుతూ ఆత్మహత్యలతో జీవితాలను అర్ధాంతరంగా ముగిస్తున్నారని అన్నారు.ప్రజా కళాకారుల ఆట,పాట, మాటలతో సిద్ధించినటువంటి తెలంగాణ రాష్ట్రంలో ప్రజా కళాకారులను ఆదుకోవడం ప్రజా ప్రభుత్వం బాధ్యతని వెంటనే గిరిపల్లి గ్రామానికి చెందిన ప్రజా కళాకారుడు నెంటూరు మల్లేశం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో టిపిటిఎఫ్ సీనియర్ నాయకులు ఎల్లయ్య, కళాకారులు సిద్దులు, ప్రవీణ్, స్వామి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న సాగర్ నిర్వాసితులపై కపట ప్రేమ చూపుతున్న సీఎం

## ప్రభుత్వ వైఖరి మార్చుకొని నిర్వాసితులను ఆదుకోవడానికి చర్యలు చేపట్టాలి

## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్

గజ్వేల్ :23 మార్చ్ ( ప్రజా కలం ప్రతినిధి )



మల్లన్న సాగర్ నిర్వాసితులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న సీఎం రేవంత్ రెడ్డి సిద్దిపేట జిల్లా పర్యటనలో మల్లన్న సాగర్ గురించి మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ఎలాంటి హామీలు ఇవ్వకుండా కపట ప్రేమ చూపిస్తున్నారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి అన్నారు. ఇప్పటికైనా నిర్వాసితుల పట్ల ప్రభుత్వ వైఖరి మార్చుకొని నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసినారు.స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నారని నిర్వాసిత ప్రజలు గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయంపై మాట్లాడి పెండింగ్ ప్యాకేజీలు పరిహారాలు ఆర్ అండ్ ఆర్ కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు మంజూరు చేసి ఆదుకునే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తారని ఆశగా ఎదురు చూసిన నిర్వాసితుల ప్రజలపై రేవంత్ రెడ్డి పర్యటన నిరాశకు గురి చేసిందని అన్నారు.మల్లన్న సాగర్ బాధితుల సమస్యలు తెలిసిన వారిగా గతంలో నిర్వాసితుల పక్షాన దీక్ష చేసిన వారిగా పెద్దన్న పాత్ర పోషిస్తారని ప్రతి ఒక్కరు ఎదురు చూసినారు సిద్దిపేట జిల్లాలో జరిగిన పర్యటనలో మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మించాలనుకున్నప్పుడు నిర్వాసితులను ఒప్పించి వారికి సరియైన ప్యాకేజీలు ఇచ్చి మా ప్రభుత్వం ప్రాజెక్టులు నిర్మిస్తుందని గొప్పగా మాట్లాడుతూ గతంలో అన్యాయానికి గురైన నిర్వాసితుల గురించి మాత్రం మర్చిపోయినారని అన్నారు స్థానికంగా జిల్లా ఇన్చార్జి మంత్రి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, స్థానిక మెదక్ ఎంపీ నిర్వాసితుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడంలో బహిరంగ సభ వేదికపై ముఖ్యమంత్రి తో ప్రకటన చేపించడం లో విఫలమైనా రని నిర్వాసితులు భావిస్తున్నారు. ఇప్పటికైనా పునరాలోచన చేసి ఆర్ అండ్ ఆర్ కాలనీలోని నిర్వాసితుల పక్షాన వారిని ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని వీలైతే క్షేత్రస్థాయిలో పర్యటించాలని, ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టి దోషులను శిక్షించి న్యాయంగా అర్హులైన నిర్వాసితులకు రావాల్సిన పెండింగ్ పరిహారాలు, ప్యాకేజీలు, ప్లాట్లు,ఇండ్లు వచ్చేలా,కాలనీలో మౌలిక వసతుల ఏర్పాటుకు ఆదేశాలు ఇవ్వాలని నిర్వాసితుల పక్షాన కోరుతున్నామని అన్నారు. నిర్వాసితుల పక్షాన ఇదే వైఖరి కొనసాగితే భవిష్యత్తులో ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు



# మర్పల్లి శివాలయం వద్ద సిసి ఏర్పాటు చేసిన సర్పంచ్

ప్రజా కలం ప్రతినిధి మెదక్ మార్చు 23 రేగోడు మండల పరిధిలోని మర్పల్లి గ్రామ శివారులో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం వద్ద గుడి చుట్టుముట్టు సిమెంటు కంకరతో సీసీ ఏర్పాటుచేసిన పోచారం సర్పంచ్ పనిత శివరాజ్ ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే మర్పల్లి శివుని ఆలయం వద్ద సిసి ఏర్పాటు చేయడం జరిగిందని వారు చెప్పారు ఈ కార్యక్రమంలో మర్పల్లి పోచారం గ్రామస్తులు ఉన్నారు

# పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ

**-పశువుల ఆరోగ్యం కాపాడితేనే రైతుల ఆదాయం పెరుగుతుంది**

**-మున్సిపల్ చైర్ పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్**

**- వైస్ చైర్ పర్సన్ కళ్యాణ్ గారి పద్మ బాయ్ నర్సింగ్ రావు**

గజ్వేల్:23 మార్చి 2026( ప్రజా కలం ప్రతినిధి )

పాడి పశువుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ వెటర్నరీ దవాఖాన సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం నట్టల నివారణ మందు




పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, కళ్యాణ్ కార్ పద్మాబాయి నర్సింగరావు మాట్లాడుతూ పాడి రైతులకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ,పశుసంవర్ధక రంగం బలోపేతం కావడమే కాకుండా రైతుల ఆర్థిక స్థిరత్వం కోసం ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. పాడి పశువుల ఆరోగ్యం బాగున్నప్పుడే రైతులకు ఆదాయం పెరుగుతుందని, పట్టణ సమగ్ర అభివృద్ధితో పాటు పశు సంవర్ధక రంగ పురోగతికి కూడా మున్సిపాలిటీ ఎల్లవేళలా కట్టుబడి ఉంటుందని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పద్మాబాయి నర్సింగ్, కౌన్సిలర్ కాముని మురళి,వెటర్నరీ దవాఖాన సిబ్బంది,బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, స్థానిక రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం చంద్రకళమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, మార్చ్ 23,(ప్రజా కలం)

చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ రంజిత్ రెడ్డి తల్లి గడ్డం



చంద్రకళమ్మ పరమపదించారని తెలిసి, వారి నివాసానికి వెళ్లి ఆమె పార్థివ దేహానికి మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పూలమాల అర్పించారు.ఈ సందర్భంగా దుఃఖిత కుటుంబ సభ్యులకు ఆమె తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి, ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# గ్రామాన్ని అభివృద్ధి చేయడం నా లక్ష్యం

## సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్

మెదక్ మార్చి 23(ప్రజాకలం ప్రతినిధి)మెదక్ జిల్లా కొల్చారం మండలం రాంపూర్ గ్రామంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ సీసీ రోడ్డు నిర్మాణ పనుల కోసం మూడు లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ అన్నారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి సిసి రోడ్ పనులు ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు.మూడు లక్షల నిధులు మంజూరు చేయడంపై సునీత రెడ్డికి అయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీశైలం, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పోచయ్య, వార్డు సభ్యులు బాలమణి మంగమ్మ సాయిలు రాందాస్ నాగేందర్ నాయకులు గురు ప్రసాద్ ప్రశాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా వాణి కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డీసీ ని కలిసిన రాజన్న టీమ్

కూకట్ పల్లి, మార్చి 23, ప్రజా కలం ప్రతినిధి:

మూసాపేట్ మున్సిపల్ ఆఫీస్ లో జరిగిన ప్రజా వాణి కార్యక్రమంలో రాజన్న టీమ్ సభ్యులు బుల్లెట్ రవి ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డీసీ ని కలిసి పలు ప్రధానమైన సమస్యలపై ఫిర్యాదు చేయడం జరిగింది. ఎల్లమ్మ బండలోని కొత్త వాటర్ ట్యాంకు వద్ద రోడ్డు వేసి చాలా రోజులు అయినా కూడా పేరుకుపోయిన మట్టిని తొలగించలేదని వెంటనే తొలగించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. అలాగే ఇట్టి వాటర్ ట్యాంక్ నుండి ఆల్విన్ కాలనీ ఎల్లమ్మ బండ వాటర్ సప్లై అవుతున్న తరుణంలో వాటర్ ట్యాంక్ వద్ద భద్రత కరువైందని. రాత్రుల పూట గంజాయి తాగే బ్యాచ్ లు కూర్చొని గంజాయి సేవించడంతో పాటు స్థానికులకు అభద్రతను కల్పిస్తున్నారని, ఇట్టి వాటర్ ట్యాంక్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి 24 గంటలు వాచ్మెన్ ఉంచడం ద్వారా అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉంటుందని అన్నారు. ఎల్లమ్మ బండలో భారతీయ విద్యాలయ స్కూల్ వద్దగల కమ్యూనిటీ హాల్ నందు కొంతమంది వ్యక్తులు ఇష్టారాజ్యంగా వారి పార్టీ బ్యానర్లు కమ్యూనిటీ హాల్ లోపల పెట్టడం మరియు వారి సొంత వాహనాలు అక్కడ పార్కు చేసుకోవడం మిగతా 18 కాలనీల కు చెందిన వాసులకు అందుబాటులో లేకపోవడం చాలా విచారకరంగా మారిందని ఇట్టి కమ్యూనిటీ హాల్ అన్ని కాలనీలు ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలని, వెంటనే ఫ్లెక్సీలను తొలగించి అన్ని కాలనీలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని డీసీ ని కోరడం జరిగింది. కార్యక్రమంలో ప్రభాకర్, రాకేష్, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.





# పేదల గృహ స్వప్నం సాకారం

**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన టీపీసీసీ మైనార్టీ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ ఇక్బాల్.**

సిద్దిపేట జిల్లా మార్చి 23. ప్రజాకలం ప్రతినిధి

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని ముంగాజిపల్లి ఎస్సీ కాలనీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను టీపీసీసీ మైనారిటీ జనరల్ సెక్రటరీ ఇక్బాల్ సోమవారం పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లను ప్రత్యక్షంగా పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను క్రమంగా అమలు చేస్తూ పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి గృహ వసతి కల్పించడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. ఇండ్ల నిర్మాణ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తుంది. పనులు వేగవంతం చేసి లబ్ధిదారులకు త్వరగా ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లబ్ధిదారులు ఎదుర్కొనే సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు తాము కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ యాదగిరి, రఫీ, పర్శరాములు, శ్రీకాంత్, స్వామి, నాగరాజు, లబ్ధిదారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నీరు పెడుతున్న మంజీరమ్మ

మెదక్ : సంగారెడ్డి జిల్లాలో మంజీరమ్మ కన్నీరు పెడుతోంది .ఒకప్పుడు జీవకళతో ఉట్టిపడిన నది, ఇప్పుడు పారిశ్రామిక వ్యర్థాలతో విషతుల్యంగా మారింది. ముఖ్యంగా నక్కవాగు ద్వారా వస్తున్న రసాయన జలాలు మంజీర నదిని మృత్యుకూపంగా మారుస్తున్నాయి. హత్నూర మండలం పల్పనూరు, ఫసల్వాడి, గౌడిచర్ల పరిసరాల్లో వేల సంఖ్యలో చేపలు మృత్యువాత పడటం కలకలం రేపుతోంది. వేల సంఖ్యలో చేపల మృతితో మత్స్యకారులు లబోదిబోమంటున్నారు.సంగారెడ్డి జిల్లా మత్స్యకారుల బతుకు చిత్రం ఛిన్నాభిన్నమవుతోంది. నక్కవాగు రూపంలో వస్తున్న పారిశ్రామిక వ్యర్థాలు మంజీర నదిని కలుషితం చేస్తున్నాయి. పారిశ్రామిక వాడల నుండి వెలువడే రసాయన జలాలను నేరుగా వాగులోకి వదలడంతో, ఆ విషతుల్యమైన నీరు మంజీరలో కలిసి మత్స్య సంపదను హరించివేస్తోంది. నేడు చేపల వేటకు వెళ్లిన పల్పనూరు, ఫసల్వాడి, గౌడిచర్ల గ్రామస్థులకు నదిలో కుప్పలు తెప్పలుగా పడి ఉన్న మృత చేపలు దర్శనమిచ్చాయి..గతంలోనూ ఇలాంటి ఘటనలు ఎన్నో జరిగాయి. చేపలు చనిపోయిన ప్రతిసారీ అధికారులు వస్తారు, నమూనాలు సేకరిస్తారు.



## దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహానీయుడు భగత్ సింగ్.

**- ఫోరం ఫర్ బెటర్ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ మహేంద్ర.**

సంగారెడ్డి ప్రతినిధి మార్చి 23 (ప్రజాకలం):

భగత్ సింగ్ వర్ధంతి సందర్బంగా నివాళులు అర్పించిన ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి నాయకులు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు షహీద్ భగత్ సింగ్ వర్ధంతి సందర్బంగా సంగారెడ్డి జిల్లా కేంద్రం లోని భగత్ సింగ్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర ఈ సందర్బంగా మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఆంగ్లయుల పై విప్లవ పోరాటం చేసిన మహనీయులు భగత్ సింగ్ జీవితాన్ని నేటి యువత స్ఫూర్తి గా తీసుకోని సమాజం లో జరుతున్న అన్యాయా లు అక్రమాలు,వివక్ష పై పోరాటం చేయలని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఉపాధ్యక్షులు సజ్జద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, సహా కార్యదర్శి గడ్డం పాండు రంగం, సభ్యులు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..




## ఆర్ టి ఏ రంగారెడ్డి పరిధిలోకి వచ్చే వాహనాలకు బహిరంగ వేలం

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ సదానంద**

రంగారెడ్డి కలెక్టరేట్, మార్చ్ 23,(ప్రజా కలం)

రవాణా శాఖ – మోటార్ వాహనాలు వేలం నోటీసు – ఆర్ టి సి డిపోలో ఉన్న వాహనాలు ఆర్ టి ఏ రంగారెడ్డి పరిధి విస్తృత ప్రచారం కోసం వార్తాపత్రికలలో ప్రచురించవలసిందిగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి,డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ సదానంద కోరారు.ఆర్ టి ఏ రంగారెడ్డి పరిధిలోకి వచ్చే వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించాలని మేము భావిస్తున్నాము. దీనికి సంబంధించి, ఈ క్రింద పేర్కొన్న వేలం నోటీసును అన్ని వార్తాపత్రికలలో ప్రచురించడానికి తగిన ఏర్పాటు చేయవలసిందిగా మీ కార్యాలయాన్ని కోరుతున్నాము.ఆర్ టి సి డిపోలో పెద్ద సంఖ్యలో వాహనాలు సుదీర్ఘకాలంగా ఉండటం వల్ల పార్కింగ్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి, కాబట్టి దీనికి విస్తృత ప్రచారం అవసరం "జాబితాలో పేర్కొన్న వాహనాల రిజిస్టర్డ్ యజమానులు స్వాధీనంలో ఉన్న వ్యక్తులు లేదా ఫైనాన్సియర్లు, సంబంధిత అధికారి నుండి 27 లోపు లేదా అంతకంటే ముందుగా వాహన విడుదల ఉత్తర్వులను (రిలీజ్ ఆర్డర్) పొందవలసిందిగా దీని ద్వారా తెలియజేయడమైనది. అలా చేయని పక్షంలో, జతచేయబడిన జాబితాలోని వాహనాలు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా బహిరంగ వేలంలో విక్రయించబడతాయని తెలిపారు.

## డ్రైనేజీ లింక్ ప్రజలు ఇబ్బంది రంగంలోకి సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ మాదిగ

**దగ్గర ఉండి సమస్యను పరిష్కరించిన కల్వకోల్ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ మాదిగ**

మహేశ్వరం, మార్చ్ 23,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని కల్వకోల్ గ్రామంలో నాలుగోవ వార్డులో డ్రైనేజీ



లింక్ అవ్వడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ దృష్టికి ప్రజలు తీసుకెళ్లడం జరిగింది. వెంటనే స్పందించిన సర్పంచ్ స్వయంగా తానే రంగంలోకి దిగి డ్రైనేజ్ లీక్ అవుతున్న దగ్గర స్వయంగా సర్పంచ్ సైతం కార్మికుడిలా పనిచేయడం ఆశ్చర్యానికి గురి చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ వార్డ్ మెంబర్ తో కలిసి డ్రైనేజ్ సమస్యను పరిష్కరించినట్టుగా తెలియజేశారు గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ మాదిగ తెలియజేశారు.

# అభాగ్యులకు కె ఎల్ ఆర్ ట్రస్ట్ ఆపన్న"హస్తం'

- మాతృదేవోభవ అనాథాశ్రమానికి రూ.10లక్షల వితరణ
- జీవితాంతం పేదలకు సహాయం అందిస్తా: కిచ్చెన్న
- ఐరన్, మెటీరియల్ అందటంపై నిర్వాహకులు గిరి కృతజ్ఞతలు
- మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి ట్రస్ట్ అధినేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి





మహేశ్వరం, మార్చ్ 23,(ప్రజా కలం)

పేదలకు, అభాగ్యులకు, పేద విద్యార్థులకు నిరంతరం కె ఎల్ ఆర్ ట్రస్ట్ ద్వారా సేవ చేసే భాగ్యం కలగటం తన అదృష్టమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి, కె ఎల్ ఆర్ ట్రస్ట్ అధినేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. జిహెచ్ఎంసి డివిజన్ నాదర్ గుల్ గ్రామంలోని మాతృదేవో భవ అనాథాశ్రమానికి రూ. 10 లక్షల విలువ చేసే భవన నిర్మాణ ఇనుము సహా మెటీరియల్ అందజేశారు ట్రస్ట్ నిర్వాహకులు.

అభాగ్యులు, నిరుపేదలు, మతిస్థిమితం లేని వారికి ఆశ్రమం కల్పిస్తున్న గట్టు గిరిని కేఎల్ఆర్ అభినందించారు. నూతన ఆశ్రమంలో జరుగుతున్న పనులను లక్ష్మారెడ్డి గతంలో పరిశీలించారు. తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.10లక్షల విలువైన మెటీరియల్ ను పంపటంతో అనాథాశ్రమ నిర్వాహకులు గట్టు గిరి సంతోషం వ్యక్తం చేశారు.

సేవకుడే నాయకుడు కాంగ్రెస్ నేతలు

సేవకుడే నాయకుడు అంటూ పదేపదే మాట చెప్పే కిచ్చెన్న ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని నాదర్ గుల్ కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. పేదల కోసం కె ఎల్ ఆర్ ట్రస్ట్ స్థాపించి ఎందరికో సేవ చేస్తున్నారని కొనియాడారు. ఓట్ల కోసం కాకుండా పేద విద్యార్థుల కోసం సైతం లీడ్ ఇండియా స్థాపించి ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాలను, నైపుణ్య శిక్షణను నేటి తరానికి లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారి అందిస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం హస్తం పార్టీ నేతలు గుర్తు చేశారు.

## మీర్పేట్ చౌరస్తాలో భగత్ సింగ్ 95వ వర్ధంతి

**భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించిన బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి**



మహేశ్వరం, మార్చ్ 23, (ప్రజా కలం)

భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా మీర్పేట్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి పూలమాలతో నివాళులర్పించి భగత్ సింగ్ దేశం కొరకు ఊరుకోయ్యాలను ముద్దాడి భారతదేశం నుంచి బ్రిటిష్ వారి తరిమికొట్టేందుకు వారు చేసిన సహాసాలు ఒకటి రెండు కావు నేటి యువత భగత్ సింగ్ లాగా దేశాన్ని కాపాడాలని ఆయన అతి చిన్న వయసులో దేశం కోసం ప్రాణాలర్పించి దేశం నాకు ఏమిచ్చింది అని కాదు ముఖ్యం నేను దేశానికి ఏమిస్తున్నానని చెప్పి ఊరు కొయ్యలను ముద్దాడిన భగత్ సింగ్ గారి లాంటి గొప్ప వ్యక్తి ఈ దేశంలో పుట్టరు. పుట్టబోరని అలాంటి ఆదర్శమూర్తి దేశ భక్తుడు దేశమంటే మట్టి కాదు దేశమంటే మనుషులని నిరూపించిన భగత్ సింగ్ గారి జీవిత చరిత్రను నేటి యువత చదవాలని వారిని ఆదర్శంగా తీసుకొని మనము ముందుకు పోవాలని బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇందిరానగర్ శాఖ కార్యదర్శి వీరస్వామి,సీనియర్ కామ్రేడ్ మొగులయ్య, రమేష్ రాజు లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.

**- పరీక్ష కేంద్రాల వద్ద సౌకర్యాలు భద్రత ఏర్పాట్ల గురించి ఆరా తీశారు.**

సంగారెడ్డి, ప్రతినిధి మార్చి 23 ( ప్రజా కలం):

సంగారెడ్డి పట్టణంలోని విద్యానగర్ కాలనీ లో గల శ్రీ సాయి కృష్ణ హై స్కూల్లో నిర్వహిస్తున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ విధానం, హాల్




ఏర్పాట్లు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, భద్రతా చర్యలను కలెక్టర్ పరిశీలించారు. పరీక్షలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు.పరీక్ష కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్ లు పరీక్షా నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి అనుమతి లేని వ్యక్తులను, ముఖ్యంగా మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించ రాదని సూచించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చూడాలని కలెక్టర్ సూచించారు...

# ప్రపంచ ఆధిపత్యం కోసమే అమెరికా సామ్రాజ్యవాదం దాడులు

**భగత్ సింగ్ స్ఫూర్తితో సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం**

**బ్రిటిష్ తెల దొరల నుండి భారతదేశ విముక్తి కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప పోరాట వీరుడు భగత్ సింగ్.**

**సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు అతిమేల మానిక్.**




సంగారెడ్డి ప్రతినిధి మార్చి 23 ( ప్రజాకలం):

ప్రపంచ ఆధిపత్యం కోసమే అమెరికా సామ్రాజ్యవాదం దాడులు చేస్తుందని భగత్ సింగ్ స్ఫూర్తితో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం నిర్వహించాలని సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు అతిమేల మానిక్ అన్నారు.. భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా పాశమైలారం పారిశ్రామిక వాడలో సిఐటియు ఆధ్వర్యంలో బిపిఎల్ చౌరస్తా వద్ద భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదాల నుండి భారతదేశ విముక్తి కోసం 23 ఏళ్ల అతి చిన్న వయసులోనే ప్రాణ బలిదానం చేసిన గొప్ప విప్లవ వీరుడు భగత్ సింగ్ అని అన్నారు.. 1931 మార్చి 23న భగత్ సింగ్ రాజు గురు సుకుదేవులను బ్రిటిష్ ప్రభుత్వం ఉరిదేసిందని అన్నారు. వారు దేశం కోసం ప్రాణాలర్పించిన యువకిశోరాలని అన్నారు

## ప్రజావాణిలో 49 దరఖాస్తులు స్వీకరణ.

**- ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్ ప్రావీణ్య.**

సంగారెడ్డి, ప్రతినిధి మార్చి 23 (ప్రజా కలం ): ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి లో అందిన ప్రతి దరఖాస్తును పెండింగ్‌లో ఉంచకుండా వేగవంతంగా పరిష్కరించాల్సిందిగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతి కలిసి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వివిధ శాఖలకు సంబంధించిన 49 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి వినతిని ప్రాధాన్యతతో పరిగణించి సంబంధిత శాఖ అధికారులు నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందించడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారులకు వినిపించే ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన లభించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మాతా శిశు కేంద్రంలో సహజ ప్రసవాల పెంపుపై కలెక్టర్ ఆదేశాలు.

సిద్ధిపేట జిల్లా మార్చి 23 (ప్రజాకలం): మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో సహజ ప్రసవాల సంఖ్యను పెంచుతూ గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి హాస్పిటల్ యాజమాన్యాన్ని ఆదేశించారు. సోమవారం గజ్వేల్ పట్టణంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించి, గర్భిణీలకు అందుతున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆసుపత్రిలోని అన్ని వార్డులను సందర్శించి పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేద గర్భిణీ స్త్రీలకు ఉత్తమ వైద్యం అందించేందుకు ప్రభుత్వం భవనాలు, అవసరమైన సదుపాయాలు కల్పించిందన్నారు. డాక్టర్లు, నర్సులు, ల్యాబ్ సిబ్బంది ప్రతి ఒక్కరు ఓపికగా, శ్రద్ధగా సేవలు అందించాలని సూచించారు. పుట్టిన శిశువులకు సమయానికి టీకాలు ఇవ్వాలని, గర్భిణీలు మరియు శిశువులకు నాణ్యమైన వైద్యం అందించాలని ఆదేశించారు. గర్...



# జలవనరుల పరిరక్షణ అందరి బాధ్యత

## - హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్

హైదరాబాద్, మార్చి 23 (ప్రజా కలం ప్రతినిధి)

జలవనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్తులో నీటి కోసం యుద్ధాలు వచ్చే పరిస్థితి రాకుండా ఇప్పటి నుంచే మేల్కోవాలని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ సూచించారు. జేఎన్‌టీయూలో ఇండియన్ సొసైటీ ఆఫ్ జియోమేటిక్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరల్డ్ వాటర్ డే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2050 నాటికి హైదరాబాద్ జనాభా 3 కోట్లకు చేరుకునే అవకాశం ఉందని, పెరుగుతున్న అవసరాలకు తగ్గట్టుగా నగరాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుచూపుతో గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణ చేపట్టిందని, మొదటి దశలో 6 చెరువులు, రెండో దశలో 18 చెరువులను హైడ్రా ఆధ్వర్యంలో పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు. ఎన్ ఆర్ ఎస్ సీ గణాంకాల ప్రకారం 1975 నుండి నగరంలో 61 శాతం చెరువులు మాయమయ్యాయని, మిగిలిన వాటిలో 60 శాతం కబ్జాలకు గురయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఆక్రమణల తొలగింపు కేవలం కాగితాలకే పరిమితమయ్యేదని, కానీ హైడ్రా క్షేత్రస్థాయిలో కఠిన చర్యలు తీసుకుంటోందని రంగనాథ్ స్పష్టం చేశారు. మాదాపూర్‌లోని





ఎన్ కన్వెన్షన్ తొలగింపు ద్వారా 14 ఎకరాలకు కుంచించుకుపోయిన తమ్మిడికుంట చెరువును తిరిగి 29 ఎకరాలకు విస్తరించామని ఉదాహరణగా చెప్పారు. హైడ్రా చర్యల వల్ల నేడు ప్రజలకు ఎఫ్‌టీఎల్ (FTL), బఫర్ జోన్లపై అవగాహన పెరిగిందని, రియల్టర్లు కూడా ఆ పరిధిలో నిర్మాణాలు చేయడానికి వెనుకాడటం శుభపరిణామమని పేర్కొన్నారు. బడా బాబుల ఆక్రమణల నుండి సుమారు 1350 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడామని, ప్యాట్నీ నాలా వంటి చోట్ల ఆక్రమణలు తొలగించడం వల్ల అనేక కాలనీలకు వరద ముప్పు తప్పిందని వివరించారు. అనంతరం జేఎన్‌టీయూ వైస్ ఛాన్సలర్ ప్రొ. టి. కిషన్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొ. జీవీ నరసింహారెడ్డి, జీపీబీఏఏఎస్ ఆర్ ఐ డైరెక్టర్ డా. కె. మృత్యుంజయ రెడ్డి, సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ విభాగం ప్రొఫెసర్లు టి. విజయలక్ష్మి, వి. హిమబిందు మాట్లాడుతూ తాగునీటి వనరులను కాపాడుకోవాల్సిన అవశ్యకతను వివరించారు. చెరువుల పునరుద్ధరణ, కబ్జాల తొలగింపు విషయంలో హైడ్రా చేస్తున్న కృషిని వారు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్ తరాల మనుగడ కోసం పర్యావరణ హితమైన నగరాన్ని నిర్మించడమే లక్ష్యంగా జేఎన్‌టీయూ, సర్వే ఆఫ్ ఇండియా వంటి సంస్థల సహకారంతో హైడ్రా ముందుకు సాగుతోందని కమిషనర్ పునరుద్ఘాటించారు.

# “మీ సేవ”లో అధిక వసూళ్లు

## నిబంధనలు పాటించని నిర్వాహకులు

వలిగొండ మార్చి 23 ప్రజాకలం:ప్రభుత్వ శాఖలకు సంబంధించిన పలు రకాల సేవలను, ప్రజలకు పారదర్శకంగా,సులభంగా, వేగంగా అందించాలనే,ఉద్దేశంతో ప్రభుత్వం “మీ సేవ” కేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే వీటిపై పర్యవేక్షణ లేకపోవడం తో నిర్వాహకులు ఇష్టారాజ్యం వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మండల కేంద్రంలోని ఉన్న మీసేవ సెంటర్లో దరఖాస్తు చేసిన ప్రతి దానికి అదికంగా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.. మీసేవలో పని కోసం వెళ్లే ప్రతి ఒక్కరూ ఇలాంటి అనుభవాన్నే ఎదుర్కొంటున్నారు.మీ సేవలో ప్రభుత్వం నిర్దేశించిన ఛార్జ్ కి మించి అదనంగా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

**అవినీతి అరికట్టాలనే..**

ప్రభుత్వం అన్ని రకాల సేవలను ఒకేచోట అందించడంతో పాటు అవినీతిని అరికట్టాలని, ప్రజలు,ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఉండాలనే ఉద్దేశంతో మీ సేవ,టీ ఎన్ ఆన్లైన్ కేంద్రాలను అందుబాటులోకి తీసుకొచ్చింది.ఇందులో ప్రధానంగా విద్యార్థులకు సంబంధించిన వివిధ ధ్రువీకరణ పత్రాలతో పాటు భూములు,వ్యవసాయానికి సంబంధించిన పత్రాల కోసం ఎక్కువ సంఖ్యలో దరఖాస్తు చేసుకుంటారు.ప్రతీ ధ్రువీకరణ పత్రం జారీకి ప్రభుత్వం సర్వీస్ చార్జి కింద కొంత మొత్తం ఫీజును నిర్దేశించింది. విద్యార్థులకు ఎక్కువగా నివాసం,కులం,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అవసరమవుతాయి. ప్రభుత్వం వీటికి రూ.45 ఫీజు విధించింది.అయితే విద్యార్థులు, అమాయక రైతుల పరిస్థితిని ఆసరా చేసుకుని అవసరాన్ని బట్టి నిర్వాహకులు ఇష్టారీతిన అదనపు వసూళ్లు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

అయితే ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కన్నా ఎక్కువ మొత్తంలో వసూలు చేస్తున్నట్టు దరఖాస్తుదారులు తెలిపారు.కుల,ఆదాయ ధ్రువకరణ పత్రాల్లో రసీదులు ఇవ్వకుండా,అప్లికేషన్ ఫామ్ పై నెంబర్ వేసి ఒక్కొక్క సర్టిఫికెట్ పై అధికంగా వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా అధికారులు స్పందించి అధిక వసూళ్లు చేస్తున్న సెంటర్లపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# 30 లక్షల భూమిని ఒక్కలక్ష 40 వేలకే రిజిస్ట్రేషన్

**-5 లక్షల ఇన్సూరెన్స్ కోల్పోయిన మృతుని కుటుంబం**

**-రాష్ట్ర స్థాయిలో ఆందోళన చేస్తాం**

**-మాజీ ఎమ్మెల్సి రాములు నాయక్**



మెదక్ మార్చి 23(ప్రజాకలం ప్రతినిధి) మెదక్ జిల్లా పెద్దశంకరంపేట మండలంలో వెలుగులోకి వచ్చిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. వడ్డీ వ్యాపారుల అక్రమ దందా కారణంగా గిరిజన కుటుంబాలు ఎలా నష్టపోతున్నాయెా ఈ సంఘటన స్పష్టంగా కనిపిస్తుంది.పెద్దశంకరంపేట మండలం బూర్గుపల్లి పంచాయతీ పరిధిలోని రాంసింగ్ తాండాకు చెందిన మెగావత్ రమేష్ (38) అకాల మరణం తర్వాత అతని కుటుంబం దారుణ పరిస్థితికి చేరుకుంది. రమేష్ ప్రమాదవశాత్తు కామారెడ్డి చెరుకు ఫ్యాక్టరీ వద్ద ఎడ్ల బండి కింద పడి మృతి చెందాడు. కుటుంబానికి ఆధారమైన వ్యక్తి ఒక్కసారిగా లేకపోవడంతో భార్య పిల్లలు అనాథలయ్యారు. ఈ విషాదానికి మించి కుటుంబాన్ని కుదిపేసింది భూమి వ్యవహారం. రమేష్ అప్పుల బారిన పడి స్థానిక వడ్డీ వ్యాపారి గజవాడ నర్సింలు వద్ద అప్పు తీసుకున్నట్లు తెలుస్తోంది. అప్పు తీర్చలేకపోయిన పరిస్థితిలో, సుమారు 30 లక్షల రూపాయల విలువ చేసే ఒక ఎకరా 12 గుంటల భూమిని నర్సింలు తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని ఆరోపణలు ఉన్నాయి. అందులో 10 గుంటల భూమిని 5 లక్షల రూపాయలకు విక్రయించి, మిగిలిన ఒక ఎకరా రెండు గుంటల భూమిని కేవలం 1 లక్షా 40 వేల రూపాయలకే తన పేరిట చేసుకోవడం తీవ్ర వివాదానికి దారితీసింది. ఒక్క ఎకరా భూమిని అతి తక్కువ ధరకు దక్కించుకున్నట్టే. ఇదే కారణంగా రమేష్ కుటుంబం ప్రభుత్వ పరిహారం పొందలేని పరిస్థితి ఏర్పడింది. భూమి తమ పేరులో లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం అందించే 5 లక్షల ఆర్థిక సహాయం కూడా వారికి అందలేదు. దీంతో కుటుంబం పూర్తిగా రోడ్డున పడింది. స్థానికులు చెబుతున్నదాని ప్రకారం, ఈ వడ్డీ వ్యాపారి ఇదే విధంగా మరికొన్ని గిరిజన కుటుంబాలను అధిక వడ్డీ పేరుతో దోపిడీ చేస్తున్నాడని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనపై గిరిజన నాయకులు తీవ్రంగా స్పందించారు. బాధిత కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలని, అక్రమంగా భూములు దక్కించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. గిరిజన నాయకుడు రాములు నాయక్ మాట్లాడుతూ, ఇలాంటి దందాలను అరికట్టకపోతే జిల్లా నుంచి రాష్ట్ర స్థాయివరకు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయాలనే డిమాండ్ చేశారు.



మృతుడు రమేష్



# ఘనంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం జన్మదిన వేడుకలు...

మేడిపల్లి మార్చ్ 23(ప్రజాకలం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం పుట్టినరోజు సందర్భంగా అంబేద్కర్ ఆశయ సాధన సంఘం ఆద్వర్యంలో బుగ్గ మైసయ్య, నత్తి మైసయ్య,యేసురాజు, అంజయ్య,ఎంఆర్పిఎస్ నాయకులు సోమవారం వారి నివాసంలో కలిసి శాలువాతో సన్మానించి,పూలబోకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమ అభివృద్ధి సాధ్యం

**పేదల సొంతింటి కల నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**ఇందిరమ్మ ఇంటికి ముగ్గు పోసిన**

**గంగారం గ్రామ సర్పంచ్ ఏం దేవేందర్ నాయక్**



మహేశ్వరం, మార్చ్ 23,(ప్రజా కలం)

కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమ అభివృద్ధి సాధ్యం అని గంగారం గ్రామ సర్పంచ్ ఏం దేవేందర్ నాయక్ అన్నారు.మహేశ్వరం మండలం గంగారం గ్రామ పంచాయతీ పరిధిలోని గంగారం తండా ఇంద్రమ్మ ఇల్లు ముగ్గు పోయడం జరిగింది. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో మంచి పనులకు ప్రజలు ఆశీర్వాదం మంచి పనులు చేసుకుంటూ అభివృద్ధి చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజల సంక్షేమ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏం దేవేందర్ నాయక్ ఎం రవి ఎం శ్రీనివాస్ ఎం ధర్మ ఎం భాస్కర్ ఏం నీలియా ఎం మల్లేష్ ఏం రాజేష్ తదితులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలను అమలు చేయమని అడుగుతే అరెస్టు చేస్తారా?

- ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం
- అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న
- తెలంగాణ రాష్ట్ర జర్నల్ సెక్రెటరీ తుళ్ల వీరేందర్ గౌడ్
- తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్

మహేశ్వరం, మార్చ్ 23,(ప్రజా కలం)

6 గ్యారంటీలను అమలు చేయమని అడుగుతే అరెస్టు చేస్తారా...అని తెలంగాణ రాష్ట్ర జర్నల్ సెక్రెటరీ తుళ్ల వీరేందర్ గౌడ్, తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రంలో 6 గ్యారంటీలు 450 హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు అయినప్పటికీ హామీలు నెరవేర్చడంలో విఫలమైంది ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చిన భారతీయ జనతా పార్టీ నాయకులను ఎక్కడ అరెస్టులు చేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు ఆదేశానుసారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జర్నల్ సెక్రెటరీ తుళ్ల వీరేందర్ గౌడ్ నేతృత్వంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్, తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు బోధ యాదగిరి రెడ్డి,వై శివకుమార్ గౌడ్, బిజెపి నాయకులు తూర్పు జయరాజు, జాపాల సుధాకర్, భారతీయ జనతా పార్టీ నాయకులు చేయడం జరిగింది.తెలంగాణ జనరల్ సెక్రెటరీ తుళ్ల వీరేంద్ర గౌడ్ నేతృత్వంలో పాల్గొన్న నాయకులను చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడం జరిగింది.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com